Pubilshed from Kakinada
PRGI NO : APTEL/25/A1470

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




కాకినాడ KAKINADA | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 309 Issue No : 309 | మంగళవారం Tuesday | అక్టోబర్ 13, 2026 13, OCTOBER 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

# వీరిని సమాచార శాఖ అధికారులని అనాలా..!



» వీరికంటే చెత్త సేకరణ చేసే వారే మేలని అనొచ్చా...? » వారి దగ్గరే కచ్చితమైన సమాచారం ఉంటుంది గా..!







» అమ్మవారి ఆలయ పవిత్రత దెబ్బతీసేదెవరు.. » దసరా పండుగ ఏ రోజో తెలియదా.. » జర్నలిస్ట్ అంటే భిక్షగాడు కాదుగా.. » నీతి లేని మీ కంటే జర్నలిస్ట్ అవినీతి పరుడు కాదుగా.. » లక్షల్లో జీతాలు తింటూ లాలూచీ పనులు చేయలేదా.. » ఎంజిల్ సెక్యూరిటీ గార్డు కంటే హీనమైన వాడ జర్నలిస్ట్.. » లోపాలు మీ వ్యవస్థలలో లేవా.. » మీరంతా సుద్ద పూసలమని చెప్పుకుంటే సరిపోతుందా.. » నిజాయితీ లేని మీరా జర్నలిస్ట్ లను కించపరిచేది.. » కూటమి ప్రభుత్వాన్ని కూల్చేది ఎవరో కాదు మీరే.. » మీ కక్కుర్తి కోసం కలాన్ని కించ పరుస్తారా.. » పోలీసులు చెబితేనే పాసులు ఇస్తారా.. » మీ వ్యవస్థలుండగా మీడియా మీకెందుకు.. » మీకు ప్రచారం కావాలి.. » మీ లోపాలు చూపితే పాపం అవుతుందా.. » పోలీసులలో అంతా నిజాయితీ పరులే ఉన్నారా.. » ఒక్క జర్నలిస్ట్ అంటేనే అంత చులకనగా ఉంటుందా.. » దేవాదాయ ధర్మాదాయ శాఖ అంతా ధర్మంగా నడుస్తుందా.. » అమ్మవారి గుడిలో దొంగతనాలే జరగలేదా.. » నరరూప రాక్షసుల కంటే దారుణంగా సాయి కృష్ణ ను చంపలేదా.. » మాజీ ఉద్యోగికి పెత్తనం ఎలా ఇస్తారు.. » వాడి ఆశ తీరక ఆఫీసులో తిష్ట వేస్తుంటే చిడతలు వాయిస్తున్నారా.. » అక్రిడేషన్ కార్డులలో అంతా మోసాలు చేసినా.. » మళ్ళీ మీరు ప్రజలకు సమాచారం చేర వేస్తారా.. » అమ్మవారి పాసులిస్తేనే అంతా అపచారం అవుతుందా.. » రంగులు మార్చే రాజకీయ నాయకులు మాత్రమే పవిత్రులా.. » ఇదేనా మీ చిత్త శుద్ధి ..చెత్త బుద్ధి..

(రామమోహన్ రెడ్డి) :

సమాచార పౌర సంబంధాల శాఖ అంటే నప్రభుత్వం ప్రవేశపెట్టే కొత్త పథకాలు, నిర్ణయాలు, అభివృద్ధి కార్యక్రమాలను మీడియా ద్వారా ప్రజలకు చేరవేయడం. ప్రభుత్వ విధానాలపై ప్రజల అభిప్రాయాలు, స్పందనలను సేకరించి ప్రభుత్వానికి తెలియజేయడం.అయితే ఇవన్నీ ఈ సమాచార పౌర బంధాల శాఖ సక్రమంగా చేస్తుందా లేదా అన్నది ఎవరు పర్యవేక్షణ చేస్తున్నారు.వీరు చేసే పాపపు,అన్యాయపు,అసంబద్ధ పనులు, అవినీతి,అక్రమాలకు అడ్డుకట్ట వేసే వారు ఎవరు అన్న ప్రశ్న అనేక సంవత్సరాలుగా ఉత్పన్నం అవుతూనే ఉంది. ఇక మీడియా అంటే సమాచారం, ఆలోచనలు, అభిప్రాయాలు మరియు వినోదాన్ని ప్రజలకు చేరవేయడానికి ఉపయోగించే వివిధ రకాల కమ్యూనికేషన్ సాధనాలు లేదా మాధ్యమాలు.అలాగే ప్రపంచంలో, దేశంలో జరిగే ముఖ్యమైన విషయాలను ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేస్తుంది. ప్రభుత్వానికి మరియు ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తూ, పౌరులకు అవగాహన కల్పిస్తుంది.

2 లో..

## ఇది కదా అవినీతి అంటే...

### అవినీతి ఆరోపణలు, ఏసీబీ కేసులున్నా ..

- అమ్మవారి ఉత్సవాల ప్రత్యేక అధికారిగా నియమిస్తే..
- ఈ అధర్మాదాయ అధికారులనేమనాలి..
- ఒక్క రోజుకే అతని తీరు నచ్చక పోయే..
- కూటమి నాయకులకు మర్యాదలో లోపం..
- అజాద్ పాపాలు శాపంగా మారాయా..
- ఈవో శీనానాయక్ కూడా చక్రం తిప్పినట్లేనా..
- వీరి కంటే జర్నలిస్ట్ పనికిరాని వాడు అయ్యాడా...
- కనక దుర్గమ్మ వీరి కళ్ళు తెరిపించలేవా..



తనవారకు వస్తె కానీ తప్పొప్పులు తెలియదన్న చందాన రాజకీయ నాయకులకు కావలసిన ఓ పెద్ద మనిషి అమ్మవారి ఆలయం కు రావడం అమ్మ దర్శనం విషయం ,అక్కడ మర్యాద విషయంలో అమ్మవారి ఉత్సవాల కోసం నియమించిన ప్రత్యేక అధికారి చంద్రశేఖర అజాద్ ను ఆ విధులనుండి అప్పటికప్పుడే తొలగించి ఇంకో అధికారిని నియమించడం జరిగింది.

2 లో



## జగన్మాత శ్రీ కనకదుర్గ అమ్మవారు వేదమాత శ్రీ గాయత్రీ దేవి

ప్రజాభూమి ప్రతినిధి, ఇంద్రకీలాద్రి: దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో రెండవ రోజైన నేడు జగన్మాత శ్రీ కనకదుర్గ అమ్మవారు వేదమాత శ్రీ గాయత్రీ దేవి దివ్యాలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నూతన పూజా మండపంలో వేకువజామున 04:00 నుండి 05:00 గంటల వరకు ప్రత్యేక దేవీ ఖడ్గమాలార్చన శాస్త్రోక్తంగా జరిగింది. ఉదయం 06:00 గంటలకు మొదటి విడత విశేష కుంకుమార్చన పూజలు ప్రారంభమయ్యాయి.

2 లో

## తిరుపతి సమగ్రాభివృద్ధికి శ్రీకారం



### రూ.3,222 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు

- అలిపిరి వద్ద యాత్రికుల టౌన్‌షిప్‌కు శంకుస్థాపన
- మొదలైన మాస్టర్ ప్లాన్ రహదారుల నిర్మాణ పనులు
- టీటీడీ ఉద్యోగుల నివాస లేఔట్ పనుల ప్రారంభం
- వెంకటాద్రి యాప్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- తుడా-టీటీడీ చేపడుతున్న అభివృద్ధి పనులకు వర్చువల్‌గా సీఎం శంకుస్థాపన

వివరాలు 12లో..

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన తిరుమల -తిరుపతి ప్రాంతాన్ని మరింత అద్భుతమైన ఆధ్యాత్మిక కేంద్రంగా, ఆదర్శ నగరంగా తీర్చిదిద్దేలా చేపట్టిన పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, టీటీడీ పరిధిలో రూ.3,222 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు.

## దేశం కోసం పారిశ్రామికవేత్తలు ఆలోచించాలి

### సింగపూర్ తరహాలో సమష్టి శ్రమతో విజయం సాధ్యం

» ఐక్యంగా ఆంధ్రప్రదేశ్ పురోగతిలో భాగస్వాములు అవుదాం » పరిశ్రమలు మొదటి రోజు నుంచే పర్యావరణం మీద దృష్టిపెట్టాలి » అనుమతులు, ప్రోత్సాహకాల విషయంలో కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుంటుంది » కాకినాడ సీఐఐ ప్రాంతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

ప్రజాభూమి ప్రతినిధి, కాకినాడ :

'గత ప్రభుత్వంలో పారిశ్రామికవేత్తలు భయపడే పరిస్థితి ఉండేది. రాష్ట్రంలో మీరు పరిశ్రమ పెడితే.. మాకేమిస్తారు..? అని అడిగే విష సంస్కృతి అప్పట్లో ఉండేది. కూటమి ప్రభుత్వం పెట్టుబడిదారులకు రాష్ట్రాన్ని స్వర్గధామంగా మారుస్తోంది.

వివరాలు 12లో..






## విజయవాడ బైపాస్‌లో కాలిబూడిదైన ఈవీ కారు..

- నలుగురి సజీవదహనం
- విజయవాడ పశ్చిమ బైపాస్‌పై ఘోర రోడ్డు ప్రమాదం
- ప్రమాదం అనంతరం ఈవీ కారులో చెలరేగిన మంటలు
- ఘటనా స్థలంలోనే నలుగురు మృతి, మరొకరి పరిస్థితి విషమం
- నంబూరులో ఫంక్షన్‌కు వెళ్లి వస్తుండగా జరిగిన దుర్ఘటన
- మృతులు నున్న, నంబూరు ప్రాంత వాసులుగా గుర్తింపు

వివరాలు 2లో..



## ఇంద్రకీలాద్రిపై భక్తుల భద్రతకు టెక్నాలజీ కవచం



ప్రజాభూమి ప్రతినిధి, ఇంద్రకీలాద్రి : దర్శన క్యూలైన్ల నుంచి ఘాట్ రోడ్ల వరకు ఆధునిక నిఘా.. ఏఐ కెమెరాలు, డిజిటల్ డిస్‌ప్లేలు, స్మార్ట్ ట్రాకింగ్‌తో పర్యవేక్షణ ఇంద్రకీలాద్రి: భక్తిభావానికి ప్రతీకగా నిలిచే విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు తరలివచ్చే లక్షలాది మంది భక్తుల భద్రత, సౌకర్యవంతమైన దర్శనం, రద్దీ నియంత్రణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కీలకంగా మారుతోంది. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం రూపొందించిన దసరా--2026 ఐటీ ఏర్పాట్లలో భాగంగా దర్శన క్యూలైన్ల నుంచి అన్నప్రసాద వితరణ కేంద్రాలు, పార్కింగ్ ప్రాంతాలు, ఘాట్ రోడ్ల వరకు వివిధ సాంకేతిక వ్యవస్థలను వినియోగించే విధానాలను రూపొందిం చారు. భక్తుల రాకపోకలను పర్యవేక్షించడం, రద్దీని అంచనా వేయడం, వాహనాల ప్రవేశాన్ని నియంత్రించడం, తప్పిపోయిన పిల్లల ఆచూకీ గుర్తించడంలో ఈ సాంకేతిక పరిజ్ఞానం సహాయకారిగా నిలవనుంది.

2 లో..

# జగన్మాత శ్రీ కనకదుర్గ అమ్మవారు
# వేదమాత శ్రీ గాయత్రీ దేవి

**భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో శ్రీ అమ్మవారి దర్శనం లభించింది. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ (ఎవీజ), దేవస్థానం సమన్వయంతో వినాయక ఆలయం నుండి క్యూలైన్లలో నిరంతర మంచినీటి సరఫరా, ఉచిత క్లోక్‌రూమ్, పాదరక్షల (చెప్పుల) స్టాండ్లను అందుబాటులో ఉంచారు. మహామండపం ప్రాంగణంలో నిరంతర ఉచిత ప్రసాద వితరణ జరుగుతుండగా, కనకదుర్గా నగర్‌లో భక్తులు కోరినన్ని లడ్డూ ప్రసాదాలు అందించేందుకు విస్తృత కౌంటర్లు పనిచేస్తున్నాయి. ప్రత్యేక పూజల్లో పాల్గొనే భక్తులకు కుమ్మరిపాలెం సెంటర్ నుండి కొండపైకి ఉచిత వాహనాలు ఏర్పాటు చేశారు. పూజ, దర్శనం అనంతరం రథం సెంటర్ ఫుట్ బ్రిడ్జి అవతల (కెనాల్ రోడ్డు వద్ద) నుండి తిరిగి కుమ్మరిపాలెం చేర్చేందుకు వాహనాలు సిద్ధంగా ఉంచారు. భక్తుల సౌకర్యార్థం సమాచార కేంద్రాలు, మైక్ ప్రచారం ద్వారా ఎప్పటికప్పుడు సేవల వివరాలను తెలియజేస్తున్నారు.**

## ఇది కదా అవినీతి అంటే...

అయితే ఆ వచ్చిన పెద్ద మనిషి డిల్లీ నుంచి గల్లి వరకు కూటమి నాయకులతోపాటు కేంద్రంలో ఉన్న బీజేపీ అగ్రనేతలతో మంచి సంబందాలు ఉన్నట్లు తెలుస్తోంది.అలాంటి పెద్ద మనిషి అమ్మవారి ఆలయం కు రావడం తో ఆయనకు అందాల్సిన గౌరవం ఇవ్వడం లేదనే అసహనం వ్యక్తం చేసిన అర క్షణం లోనే అజాద్ ను అమ్మ ఆలయం నుండి బయటకు పంపడం జరిగింది. ఒక్కరోజు ఉత్సవాల నిర్వహణ పూర్తి కాకుండే అజాద్ ను తప్పించి త్రినాధ్ అనే అధికారిని నియమించడం జరిగింది.మరి ఇందులో ఏమి జరిగిందో అందరికీ తెలియాల్సిన అవసరం ఎంతయినా ఉంది.చంద్ర శేఖర అజాద్ దేవాదాయ ధర్మాదాయ శాఖ లో ఒక జాదూ అధికారని అతను గతంలో అక్రమాస్తులు ఉన్నాయని అవినీతి నిరోధక శాఖ అధికారులు దర్యాప్తు చేసి కేసులు నమోదు చేసిన విషయం అందరికీ విధితమే. గతంలో ఈ అజాద్ అమ్మవారి ఆలయ కార్యనిర్వహణ అధికారిగా కూడా పనిచేయడం జరిగింది. అయినా అతనికి దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఉన్నత స్థాయిలో అధికారం కట్టబెట్టడం జరిగింది.అంటే ఒక అవినీతి అధికారి అనేక అక్రమ సంపాదన కలిగి ఉన్నాడని కేసులు ఉన్నా ఆ ఆరోపణలు నిజమో కాదో తెలియక ముందే అత్యున్నత స్థాయిలో హోదా కట్టబెట్టడం జరిగింది.అలాంటి దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు,ఆ శాఖ అధికారులకు అండ దండగా ఉంటున్న అవినీతి కంపులో మునిగి తేలుతున్న రాజకీయ పార్టీల నేతల కంటే అర్ధ రూపాయి ఆదాయం లేని,అమ్మవారి ప్రసాదం కూడా ఉచితంగా తీసుకోవడానికి అర్హత లేక పోయినా అమ్మవారి మీద భక్తి శ్రద్ధలతో అమ్మవారి ఆలయ ప్రాశస్త్యం గురించి ప్రసారం,ప్రచురణ చేసి అనేక సామాజిక మాధ్యమాల ద్వారా ఇతర మార్గాల్లో తెలియ జెప్పే జర్నలిస్ట్ అంత కానీ వాడు అయ్యాడా అన్న ఆవేదన జర్నలిస్ట్ వర్గాల నుండి వ్యక్తం అవుతోంది.అయితే దుర్గగుడిలో సుదీర్ఘ కాలంగా కార్యనిర్వహణాధికారి గా బాధ్యతలు నిర్వహిస్తున్న శీనానాయక్ కూడా అజాద్ మార్పులో అంతర్గతంగా ఉన్నాడా అన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు మేధావి వర్గాలు.ఎందుకంటే ఈవో శీనానాయక్ దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి కాదు.ఆయనొక స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్. డిప్యూటేషన్ పై దుర్గగుడి ఈవో గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.శీనానాయక్ ఈవో గా వచ్చిన తరువాత అనేక సంస్కరణలు చేపట్టడం జరిగినా అనేక సంవత్సరాలుగా అమ్మవారి సొమ్మును అప్పనంగా దోచుకుని తినడానికి అలవాటు పడ్డ దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులకు కొంత అడ్డుకట్ట పడినట్లు కూడా చెప్పవచ్చు.అయితే ఇలాంటి సంఘటనలపై మీడియా ఎప్పటికప్పుడు వాస్తవ అవాస్తవ విషయాలను అమ్మ భక్తులకు తెలియపరుస్తూనే ఉంది.అలాంటి మీడియా కు అమ్మవారి ఉత్సవాలలో అడ్డదిడ్డంగా ప్రవర్తించడం అంత మంచిగా లేదనే విమర్శలు గుప్పుమంటున్నాయి.ఇలాంటి పరిస్థితులలో ఈ వ్యవస్థల తీరును ఏమని ప్రశ్నించాలి ఎలా ప్రశ్నించాలో మేధావులే చెప్పాల్సిన అవసరం ఎంతయినా ఉంది.

## విజయవాడ బైపాస్‌లో కాలిబూడిదైన ఈవీ కారు..

### నలుగురి సజీవదహనం

- **విజయవాడ పశ్చిమ బైపాస్‌పై ఘోర రోడ్డు ప్రమాదం**
- **ప్రమాదం అనంతరం ఈవీ కారులో చెలరేగిన మంటలు**
- **ఘటనా స్థలంలోనే నలుగురు మృతి, మరొకరి పరిస్థితి విషమం**
- **నంబూరులో ఫంక్షన్‌కు వెళ్లి వస్తుండగా జరిగిన దుర్ఘటన**
- **మృతులు నున్న, నంబూరు ప్రాంత వాసులుగా గుర్తింపు**

**ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ** : విజయవాడ నగర శివార్లలోని పశ్చిమ బైపాస్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సోమవారం జరిగిన ఈ దుర్ఘటనలో నలుగురు వ్యక్తులు సజీవ దహనమయ్యారు. వారు ప్రయాణిస్తున్న ఎలక్ట్రిక్ కారు (ఈవీ) ప్రమాదానికి గురైన వెంటనే మంటల్లో చిక్కుకుని పూర్తిగా కాలి బూడిదైంది. ఈ ఘటనలో మరొకరు తీవ్ర గాయాలతో బయటపడగా, ఆయన పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు అందించిన ప్రాథమిక సమాచారం ప్రకారం, మృతులను నున్న, నంబూరు ప్రాంత వాసులుగా గుర్తించారు. వీరంతా నంబూరులో జరిగిన ఒక ఫంక్షన్‌కు హాజరై తిరిగి తమ ఇళ్లకు పయనమవుతుండగా ఈ విషాదం జరిగింది. వేగంగా ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి ప్రమాదానికి గురై ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో లోపల ఉన్నవారు బయటకు వచ్చే అవకాశం లేకుండా పోయింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. తీవ్రంగా గాయపడిన వ్యక్తిని హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రమాద వార్త తెలియగానే మృతుల బంధువులు సంఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. వారి ఆక్రందనలతో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



# వీరిని సమాచార శాఖ అధికారులని అనాలా..!





మొదటి పేజీ తరువాయి

సామాజిక సమస్యలపై ప్రజలను జాగృతం చేస్తుంది మరియు అభిప్రాయాలను మలచడంలో సహాయపడుతుందని అందుకే ప్రజాస్వామ్యంలో ప్రభుత్వంలోని మూడు ప్రధాన విభాగాలు (శాసనసభ, కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయవ్యవస్థ) కాకుండా, మీడియాను సమాజానికి "నాల్గవ స్తంభం" లేదా "నాల్గవ శక్తి"గా పరిగణిస్తారు.కానీ నేటి ప్రజాస్వామ్య వ్యవస్థ లో నాలుగో స్తంభముగా పిలువబడుతూ నాలుగవ శక్తిగా ఉన్నా మీడియా మిగిలిన మూడు వ్యవస్థ లలోని న్యాయవ్యవస్థ మినహాయిస్తే మిగిలిన రెండు వ్యవస్థల లోని అవినీతి అధికారుల, నీతి లేని రాజకీయ నాయకులు పాదాల కింద నలిగి పోతుంది.ఇలా నలిగి పోతుంటే ప్రజా స్వామ్యం పక్కున నవ్వుతూ ఉంటే ప్రజలు ముక్కున వేలేసుకోక తప్పని పరిస్థితి.కారణం ఈ దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత ఎన్నికలు,పార్లమెంటరీ విధానాలు ,అధికారుల తీరు తెన్నులతో విసిగి వేసారి పోయిన ప్రజలు ఒక నాటి ఆంగ్లేయుల పాలనను గుర్తుకు తెచ్చుకొంటారని అందుకే ఈ దేశానికి స్వతంత్రం అప్పుడే కాదన్నట్లు చక్రవర్తి రాజగోపాలాచారి చెప్పిన సందర్భం ఓ సారి గుర్తుకు తెచ్చుకోవాల్సిన కర్మ నేటి పాలకుల తీరును బట్టి చెప్పాల్సి వస్తుంది. ఎందుకయ్యా ఈ ఉపన్యాసమో, ఉపోద్ఘాతమో ఇంకేదయినా అనుకునే మేధావుల ముసుగులో ఉండే వారు కూడా అసలు విషయాలు వెలుగులోకి వస్తున్న తరుణంలో అణువంత ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతయినా ఉంది.

దసరా హిందువుల ముఖ్యమైన పండుగ. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవ రోజు విజయ దశమి కలసి దసరా అంటారు. ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ. ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారు.అలాంటి పర్వదినాలు కృష్ణా నది ఒడ్డున, ఇంద్రకీలాద్రి పర్వతంపై కొలువై ఉండి స్వయంభువుగా వెలిసి , అష్టభుజులతో త్రిశూలం ధరించి మహిషాసురుని వధించిన రూపం తో ఉన్న శ్రీ కనక దుర్గమ్మ ఆలయం లో అత్యంత వైభవంగా జరుగుతాయి. నవ్యాంధ్ర ప్రదేశ్ రాజధాని కూడా అమ్మవారు ఉన్న ఆలయం కు అతి సమీపం లో ఉంది.అలాగే ఈ రాష్టం లో కలియుగ ప్రత్యక్ష దైవం ఏడుకొండల స్వామి తరువాత రాష్ట్ర ప్రభుత్వం తరుపున మూల నక్షత్రం రోజున పట్టు వస్త్రాలు సంపర్పించడం అనవాయితీ.అలాగే అమ్మవారి ఆలయం లో జరిగే దేవీ శరన్నవాత్రి ఉత్సవాలకు మొత్తం తొమ్మిది రోజులకు దాదాపు పాతిక లక్షల మంది వరకు దర్శనం చేసుకుంటారని అధికారుల అంచనా చేస్తున్నారు.మరి ఇలాంటి పరిస్థితులలో అమ్మవారి ప్రాచుర్యం,అమ్మ ఆలయం లో జరిగే నిత్య పూజాది కార్యక్రమాలు,దర్శన వేళలు, ఏర్పాట్లు,వసతి, బోజనాలు,అమ్మవారి ఆలయం కు చేరుకునే మార్గాలు,ఇతర కార్యక్రమాలు ,దర్శనం కు వచ్చే భక్తులకు ఎదురయ్యే ఇబ్బందులు,అందుతున్న సేవలు,ఇలా అనేకం కూడా భక్తితో కూడుకున్న అంశాలు

యావత్ అమ్మవారి భక్తులకు తెలియాల్సిన అవసరం ఎంతయినా ఉంది. మరి ఇన్ని విషయాలు ఎలా ఎప్పుడు ఏ విధంగా ఎవరు చేరవేస్తారంటే హుండీలు దోచుకుని తినడానికి వెనుకాడని దేవాదాయ ధర్మాదాయ శాఖ లో ఉండే ఆదర్మధాయ అధికారులు,రైతు పొలానికి పట్టా ఇచ్చేందుకు ఆ రైతుల పొట్ట కొట్టే రెవెన్యూ అధికారులు,లాఠీలతో కొట్టి చంపే పోలీసులు అధికారులు, మందు బిళ్లలు సైతం అమ్ముకుని తినడానికి ఏ మాత్రం వెనుకాడని వైద్య సిబ్బంది,అక్రమ బిల్డింగ్ లకు అండగా ఉండే మున్సిపల్ అధికారులు, ఊసరవెల్లి లాగా రంగులు మార్చే రాజకీయ నాయకులతో కూడా కానీ పని ఒక్క మీడియాతోనే సాధ్యం అవుతుంది. మరి అలాంటి మీడియా ప్రభుత్వం ఏర్పాటు చేయలేదుగా...పోనీ ఈ రాష్టం లో రాత్రినక పగలనక ఎండ గాలి వాన దుమ్ము ధూళి,ఆఖరికి తిండి తిప్పలు లేక,సరైన ఆదాయ వనరులు లేక,ప్రభుత్వాల నుండి ఒక్క చిల్లి గవ్వ కూడా సహాయం అందక పోయినా వేలల్లో జీతాలు ఇచ్చుకుంటూ లక్షలలో ఖర్చు చేసి పత్రికలు,చానెల్స్ నడుపుకుంటూ మేడిపండు జీవితం గడుపుతున్న మీడియా స్వచ్ఛందంగా అమ్మవారి వైభవాన్ని నలుదిక్కులు కు చాటి చెప్పేలా ప్రచారం చేయడానికి ముందుకు వస్తుంటే ఆంక్షల పేరుతో అవమానాలకు గురిచేస్తుంటే,అలా అవమానాలకు గురిచేస్తుంటే ఖండించి ,అండగా ఉండి అన్యాయాన్ని ప్రశ్నించి ఉన్నతాధికారులకు సమగ్ర నివేదిక ఇవ్వాల్సిన సమాచార పౌర సంబంధాల శాఖ ఏమి చేస్తుందయ్యా అంటే ప్రజాస్వామ్య వ్యవస్థ లో ఏ వ్యవస్థలు గాడి తప్పకుండా హెచ్చరికలు ,సలహాలు, సూచనలు చేసిన వాటిని సక్రమ మార్గం లో చేయడానికి అనునిత్యం డేగ కళ్ళతో కాపలా గా ఉంటున్న మీడియా కు అండగా ఉండమని ప్రజా దనాన్ని ఇచి ఏసీ గదుల్లో ఉంచితే ఆ పాడుబడి పోతున్న వ్యవస్థలకు సన్నాయి నొక్కులు నొక్కుతూ వారు వేసే ఎంగిలి మెతుకులకు ఆశపడి కంచె చేను మేసిందన్న చందాన నాలుగో స్తంభాన్ని నడి వీధులలో నవ్వుల పాలు చేస్తుందని చెప్పక తప్పడం లేదు.

అసలు మీడియా అంటే ఎందుకింత చులకన అవహేళన అయ్యిందంటే మనిషి పుట్టుక కూడా నేడు అక్రమం అవుతున్న తరుణంలో కొంతమంది నేరగాళ్ళు,రౌడీ షీటర్లు,నేరమయ చరిత్ర కలిగిన వారు, ఎడిటరైనవాడు బిడియము చూపుచో ధాటి తగ్గు వృత్తి ధర్మమందు, కడుపుకూటి రాత కక్కుర్తి రాతరా' అని ముఖ్యంగా జర్నలిజం రంగంలోకి అడుగుపెట్టేవారు నిజాయితీగా, నిర్భీతిగా ఉండాలని కోరేవాడు నార్ల. "నిజము కప్పిపుచ్చి నీతిని విడనాడి స్వామి సేవ సేయు జర్నలిస్టు తార్చువాని కంటే తక్కువ వాడురా" అని చెప్పిన నార్ల వెంకటేశ్వర రావు గారు చెప్పిన చందాన కొంతమంది ఉన్నారనేది బహిరంగ సత్యం.అలా అని మొత్తం వ్యవస్థనే కించపరచడం సరైన పద్ధతి కాదనేది యదార్థం.అలా అనుకుంటే అమ్మవారి ఆలయం లో పనిచేసే ఏంజిల్ సెక్యూరిటీ గార్డ్ కు అమ్మవారి ఆలయం లో ఉన్న ప్రాధాన్యత , దర్శనాలకు ఇచ్చే ప్రాముఖ్యత,అందులో ఒక నాయక్, ఈఓ శీనానాయక్ నేను ఒకటే అని చేసే ఆర్భాటం ముందు మీడియా బలాదూర్ అని చెప్పడంలో వింతేమీ లేదు. ఇక నేరం చేసిన వాడిని శిక్షించాల్సిన పోలీసులు భక్షించిన వారు ఉన్న ఆ వ్యవస్థకు అమ్మ ఆలయం లో ఉత్సవాల సందర్భంగా అవ్వచ్చు,సాధారణ సమయం లో అవ్వచ్చు దర్శనాల లో ఇస్తున్న ప్రాధాన్యత,సౌకర్యాలు మీడియాకు కాదుగా కానుకల రూపంలో చెల్లిస్తేనే దేవాదాయ ధర్మాదాయ శాఖ, ఆలయ అధికారులు బ్రతుకున్నప్పటికీ

ఆ రూపాయి చెల్లించే భక్తుడికి కూడా అక్కడ అసంతృప్తి తప్పని పరిస్థితి నిజం కాదా అన్న విషయం ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతయినా ఉంది. ఇక నవ్విపోదురుగాక నాకేల సిగ్గు అన్న చందంగా నీతి నిబద్ధత నిజాయితీ లేక అందిన కాడికి దోచుకుని దాచుకుని తినడానికి వెనుకాడకుండా నోట్ల కట్టలతో ఓట్లు కొని కుర్చీలెక్కి కాకి కబుర్లు చెబుతూ చొక్కాలు మార్చినట్లు పార్టీ కండువాలు మార్చే రాజకీయ నాయకులకు ఇచ్చే ప్రాముఖ్యత లో ఒక శాతం కూడా మీడియా ఇవ్వకుండా భక్తుల మాటున భగవంతునిని కూడా బదనాం చేస్తే వారి లోపాలను పాపాలను కడిగిపారేస్తారనే వారితో లాలూచీ పడి తమరి అక్రమాలు, అన్యాయాలు ప్రశ్నిస్తారని నేదొక అవకాశం గా తీసుకుని ఆటలు ఆడుతున్న వీరిని సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులని అనడం కంటే చెత్త సేకరణ చేసే అధికారులవద్దే కచ్చితమైన సమాచారం ఉందని అనడం లో తప్పేమి లేదన్న భావన సంపాదక వర్గం నుండి సర్వత్రా వ్యక్తం అవుతోంది. వీరేమో అక్రిడేషన్ కార్డులు అమ్ముకోవచ్చు అనర్హులకు పెద్దపీట వేయొచ్చు, ఉద్యోగం నుండి విరమణ చెందినా అందులో ఉన్న అవినీతి కోసం కులం కార్డ్ తో మళ్లీ ఒక అవినీతి పరుడికి ఆహ్వానం పలుకచ్చు అర్ధరూపాయి జీతం,అండ దండ ఇవ్వని సమాచార శాఖ కు అయ్యా నీ కాల్మొక్కుత బంచాత్ అంటూ ఉండాలా అన్న రీతిన అక్కడ పరిస్థితి దాపురించిందనే విమర్శలు గుప్పుమంటున్నాయి.

ఇలాంటి పరిస్థితులలో

"ఇచ్చోటనే సత్కవీంద్రుని కమ్మని కలము, నిప్పులలోనఁ గఱగిఁపోయె! ఇచ్చోటనే భూము లేలు రాజన్యుని యధికారముద్రిక లంతరించె! ఇచ్చోటనే ల్తఁత యిల్లాలి నల్లపూసలసౌరు, గంగలోఁగలిసిపోయే!

ఇచ్చోట నెట్టి పేరెన్నికం గన్నఁగొన్న చిత్రలేఖకుని కుంచియ నశించె!"అన్న గుఱ్ఱం జాషువా గారి చక్కని విషాద పద్యం గుర్తుకు తెచ్చుకోవాల్సిన కర్మ నేటి పాలకుల తీరును బట్టి చెప్పవచ్చు.ఇందుకే ఈ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారుల గురించి ఎంత రాసినా ఎంత వివరించిన తక్కువే అని యావత్ పత్రికా లోకం పెదవి విరుస్తోంది.

# ఇంద్రకీలాద్రిపై భక్తుల భద్రతకు 'టెక్నాలజీ కవచం'

దర్శన క్యూలైన్లలో ఏఐ కెమెరాలు.. వేచి ఉండే సమయంపై అంచనా అమ్మవారి దర్శనం కోసం భక్తులు గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండే సందర్భాల్లో రద్దీ పరిస్థితులను అంచనా వేయడానికి AI FRS కెమెరా ఆధారిత దర్శన సమయ అంచనా వ్యవస్థ రూపొందించారు. దర్శన క్యూలైన్ల వద్ద ఏర్పాటు చేసే కెమెరాల నుంచి లభించే సమాచారం ఆధారంగా భక్తుల కదలికలను పర్యవేక్షించడం, ప్రవేశం--నిష్క్రమణ సమాచారాన్ని విశ్లేషించడం, దర్శనానికి పట్టే సమయాన్ని అంచనా వేయడం ఈ వ్యవస్థ ముఖ్య ఉద్దేశం.ఈ వ్యవస్థకు అనుసంధానించిన డిజిటల్ డిస్‌ప్లేల ద్వారా అంచనా వేసిన దర్శన సమయాన్ని భక్తులకు తెలియజేసే అవకాశం ఉంటుంది. రద్దీ ఎక్కువగా ఉన్న క్యూలైన్లను గుర్తించి అధికారులు తగిన చర్యలు తీసుకోవడానికి కూడా ఈ సమాచారం ఉపయోగపడుతుంది.

**రద్దీ లెక్కింపునకు ప్రత్యేక ఏఐ కెమెరాలు :** దర్శన క్యూలైన్లతో పాటు అన్నప్రసాదం స్వీకరించే ప్రాంతాల్లోనూ భక్తుల రద్దీని పర్యవేక్షించేందుకు AI Crowd Counting & Analytics వ్యవస్థను ప్రతిపాదించారు. క్యూలైన్లలో ఉన్న భక్తుల సంఖ్యను అంచనా వేయడం, వివిధ ప్రాంతాల్లో రద్దీ స్థాయిలను పరిశీలిం చడం, రోజువారీ గణాంకాలను రూపొందించడం ఈ వ్యవస్థ ప్రధాన ఉద్దేశాలు. అన్నప్రసాద క్యూలైన్లలో భక్తుల రాకపోకలను పర్యవేక్షించడం ద్వారా అవసరమైన చోట సేవలను క్రమబద్ధీ కరించేందుకు అధికారులకు సమాచారం అందుతుంది. రద్దీ పెరిగే సమయాల్లో సిబ్బంది అప్రమత్తతకు, భక్తుల కదలికలను క్రమబద్ధీకరించేందుకు ఈ సాంకేతికత తోడ్పడుతుంది.

**హోల్డింగ్ ఏరియాల్లో బ్లాక్ వారీగా నియంత్రణ :** రద్దీని ఒకేసారి క్యూలైన్లలోకి అనుమతించకుండా క్రమబద్ధీకరించేందుకు-ూ× ఆధారిత స్మార్ట్ హోల్డింగ్ ఏరియా మానిటరింగ్, బ్లాక్ రిలీజ్ వ్యవస్థ కీలకమైన ఏర్పాటు. హోల్డింగ్ ప్రాంతాలను బ్లాక్‌లుగా విభజించి, ప్రతి బ్లాక్‌లోని రద్దీ స్థితిని డిజిటల్ డిస్‌ప్లేల ద్వారా పర్యవేక్షించే విధంగా దీన్ని రూపొందించారు.ఏదైనా బ్లాక్‌లో భక్తు ల రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు అక్కడి పరిస్థితిని గుర్తించి, తదు పరి బ్లాక్‌లోకి భక్తులను క్రమపద్ధతిలో విడుదల చేయడానికి ఈ వ్యవస్థ సహాయపడుతుంది. బ్లాక్‌ల వారీగా స్థితిగతులను నవీక రించడం ద్వారా క్యూలైన్లలో రద్దీని నియంత్రించేందుకు, భక్తుల కదలికలను మరింత క్రమబద్ధీకరించేందుకు అవకాశం ఉంటుంది.

**పిల్లల భద్రతకు క్యూఆర్ కోడ్ రిస్ట్‌బ్యాండ్లు :** దసరా ఉత్సవాల్లో కుటుంబాలతో వచ్చే చిన్నారులు రద్దీ కారణంగా తప్పిపోయే ప్రమాదాన్ని తగ్గించేందుకు-ు= జశీఎవ జుఱఖఎశ్రీవం జష్ట్రఱశ్రీ ఎతీఖఎఔఅష్ట్ర ఔతీఱఅఖఱంం ఏర్పాటు చేశారు. పిల్లల చేతికి ధరింపజేసే రిస్ట్‌బ్యాండ్‌లోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా అందులో అనుసంధానించిన తల్లిదండ్రులు లేదా సంరక్ష కుల వివరాలను గుర్తించే విధానాన్ని రూపొందించారు. చిన్నారి తప్పిపోయిన సందర్భంలో సిబ్బంది రిస్ట్‌బ్యాండ్‌ను స్కాన్ చేసి సంబంధిత కుటుంబ సభ్యుల వివరాలను తెలుసుకుని వారిని తిరిగి కలిపేందుకు ఈ వ్యవస్థ ఉపయోగపడుతుంది. పెద్ద సం ఖ్యలో భక్తులు ఒకేచోట చేరే ఉత్సవాల సమయంలో కుటుం బాలకు భరోసా కల్పించడంలో ఇది ముఖ్యమైన భద్రతా చర్యగా నిలుస్తుంది.

**ఘాట్ రోడ్లపై ఏఎన్‌పీఆర్ కెమెరాలు.. వాహనాల ప్రవేశంపై నిఘా :** ఇంద్రకీలాద్రికి చేరుకునే ఘాట్ రోడ్లపై వాహనాల రాకపోకలను పర్యవేక్షించేందుకు ూఖఱతీ-ూచీ= ఖఱఎవతీఱం వినియోగించే విధానాన్ని రూపొందించారు. వాహన నంబరు ప్లేట్లను గుర్తించే ఈ కెమెరాల ద్వారా వాహన వివరాలను సంబంధిత పాస్ డేటాబేస్‌తో సరిపోల్చి, అనుమతుల స్థితిని పరిశీలించవచ్చు.

చెల్లుబాటు అయ్యే వాహన పాస్ ఉన్న వాహనాల ప్రవేశాన్ని గుర్తించడం, చెల్లని లేదా గడువు ముగిసిన పాస్‌లను గుర్తించడం, అనధికార ప్రవేశాన్ని నియంత్రించేందుకు సంబంధిత సిబ్బందిని అప్రమత్తం చేయడం ఈ వ్యవస్థ లక్ష్యం. వాహన ప్రవేశ సమయంలో పాస్ స్థితి, వాహన వివరాలను డిస్‌ప్లేలో చూపించే విధానం కూడా ఇందులో భాగంగా ఉంది.

**పార్కింగ్ ప్రాంతాల్లో ఏఐ కెమెరాలు :** భక్తుల వాహనాలు పెద్ద సంఖ్యలో చేరే పార్కింగ్ ప్రాంతాల్లో ఖాళీ స్థలాలను గుర్తించడం, పార్కింగ్ వినియోగాన్ని పర్యవేక్షించడం, వాహనాల రద్దీని తగ్గించడం కోసం-ూ× ఖఱఎవతీఱ-ధీఱంవఎ ఎ్ఖఱతీఱఅఖఅష్ట్ర మీఖఖ్ష్రవఎవత్ వ్యవస్థను రూపొందించారు. పార్కింగ్ స్థలాల సమాచారాన్ని డిజిటల్ వ్యవస్థతో అనుసంధానించడం ద్వారా అందుబాటులో ఉన్న స్థలాల వివరాలను తెలుసుకోవడానికి, వాహనాలను క్రమబద్ధంగా నిలిపేందుకు మార్గనిర్దేశం చేయడానికి వీలవుతుంది. పార్కింగ్ ప్రాంతాల్లో అనవసర రద్దీ తగ్గితే భక్తుల రాకపోకలు సులభతరమవుతాయి.

**సమగ్ర డ్యాష్‌బోర్డుతో వివిధ ప్రాంతాల పర్యవేక్షణ :** దసరా ఉత్సవాల నిర్వహణలో భాగంగా Integrated AI Dashboard & Real-Time Monitoring వ్యవస్థకు ప్రాధాన్యం ఇచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి అందే సమాచారం, రద్దీ గణాంకాలు, వాహనాల కదలికలు, పార్కింగ్ స్థితి వంటి వివరాలను సమగ్రం గా పరిశీలించేందుకు ఈ డ్యాష్‌బోర్డు ఉపయోగపడుతుంది. అలాగే ట్రాఫిక్ డ్యాష్‌బోర్డు ద్వారా వాహనాల రాకపోకలు, పార్కింగ్ పరిస్థితులు, రద్దీకి సంబంధించిన గణాంకాలను విశ్లేషించి అవసరమైన చర్యలు తీసుకునేందుకు అధికారులకు సహకారం అందుతుంది. సమాచారం ఆధారంగా నిర్ణయాలు తీసుకోవడం ద్వారా ఉత్సవాల నిర్వహణను మరింత సమర్థంగా చేపట్టేందుకు వీలవుతుంది.

**భక్తుల అభిప్రాయాల సేకరణకు క్యూఆర్, ఐవీఆర్ వ్యవస్థలు :** దర్శన ఏర్పాట్లు, తాగునీరు, పారిశుద్ధ్యం, క్యూలైన్లు, అన్నప్రసాదం, చిన్నారుల పర్యవేక్షణ వంటి సేవలపై భక్తుల అభిప్రాయాలను తెలుసుకునేందుకు QR Code-Based Feed back Collection, IVR-Based Feedback Sysవఎలను రూపొందించారు.క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి భక్తులు తమ అభిప్రాయాలను నమోదు చేయవచ్చు. ఐవీఆర్ వ్యవస్థ ద్వారా వాయిస్ ఆధారిత అభిప్రాయాలను సేకరించవచ్చు. ఈ వివరాల ను విశ్లేషించే డ్యాష్‌బోర్డు ద్వారా సేవల్లో మెరుగుదల అవస రమైన అంశాలను గుర్తించేందుకు అధికారులకు అవకాశం ఉంటుంది.

**పరిశుభ్రతకు స్మార్ట్ గార్బేజ్ అలర్ట్ వ్యవస్థ :** ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరిచేందుకు AI FRS ఆధారిత స్మార్ట్ గార్బేజ్ కలెక్షన్ అండ్ అలర్ట్ సిస్టమ్‌ను రూపొందించారు. చెత్తకుండీల నిండుదల స్థితిని కెమెరాల ద్వారా పర్యవేక్షించి, అవి నిండినప్పుడు సంబంధిత పారిశుద్ధ్య సిబ్బందికి సమాచారం అందించడం దీని ప్రధాన ఉద్దేశం.చెత్తకుండీ ఉన్న ప్రదేశం, దాని నిండుదల స్థితి, శుభ్రపరిచే ప్రక్రియకు సంబంధించిన వివరాల ను డ్యాష్‌బోర్డులో నమోదు చేయడం ద్వారా పరిశుభ్రత నిర్వహణను మెరుగుపరచవచ్చు. భక్తుల రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో పారిశుద్ధ్య సేవలు సమయానికి అందించేందుకు ఈ వ్యవస్థ ఉపయోగపడుతుంది.

**స్మార్ట్ లడ్డూ వెండింగ్ యంత్రాలు :** లడ్డూ ప్రసాదం పొందేందుకు భక్తులు ఎదుర్కొనే రద్దీని తగ్గించేందుకు ూఖఱ ఖఱఎఎఐ ఎవఅఎఱఅష్ట్ర మీఖఎష్ట్రఱఅవలను ఏర్పాటు చేసే విధానం కూడా సాంకేతిక ప్రణాళికలో భాగంగా ఉంది. ఆన్‌లైన్ బుకింగ్, టికెట్ లేదా మొబైల్ ద్వారా పొందిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి లడ్డూ బాక్సులను తీసుకునే విధంగా ఈ యంత్రాలను రూపొందిం చారు. భక్తులు తమ బుకింగ్‌కు అనుగుణంగా ప్రసాదాన్ని పొందేందుకు ఈ విధానం సహాయపడుతుంది. ప్రసాద కౌంటర్ల వద్ద రద్దీని తగ్గించడం, పంపిణీ ప్రక్రియను క్రమబద్ధీకరించడం దీని ముఖ్య ఉద్దేశాలు.

**బస్సుల కదలికలపై జీపీఎస్ నిఘా :** దసరా ఉత్సవాల సందర్భం గా భక్తుల రవాణాకు వినియోగించే బస్సుల కదలికలను పర్యవేక్షించేందుకు ూూ దీబం ఎతీఖఎఱఅష్ట్ర వ్యవస్థను రూపొందించారు. బస్సుల ప్రస్తుత స్థానం, ప్రయాణ మార్గాలు, సమయాలను తెలుసుకోవడం ద్వారా రవాణా నిర్వహణను మెరుగుపరచవచ్చు. బస్సుల రాకపోకలపై సమాచారాన్ని సమన్వయం చేసుకోవడం ద్వారా భక్తుల ప్రయాణ సౌకర్యాలను మెరుగుపరిచేందుకు ఈ సాంకేతికత తోడ్పడుతుంది.

**వైద్య సహాయం, సిబ్బంది గుర్తింపునకు డిజిటల్ వ్యవస్థలు :** దసరా కేర్ డిజిటల్ వ్యవస్థ ద్వారా ప్రథమ చికిత్స కేంద్రాలు, వైద్య సిబ్బంది విధుల వివరాలు, వైద్య సహాయానికి సంబం ధించిన నివేదికలను నిర్వహించే విధానాన్ని రూపొందించారు. అత్యవసర వైద్య సహాయం అవసరమైన సందర్భాల్లో సంబంధిత సమాచారాన్ని సమన్వయం చేసుకోవడానికి ఇది ఉపయోగపడు తుంది. అదేవిధంగా సిబ్బంది, వాలంటీర్లు, భద్రతా సిబ్బంది గుర్తింపు కోసం QR ఆధారిత ఐడీ కార్డులు, విధుల కేటాయింపు--హాజరు నమోదు వ్యవస్థలను రూపొందించారు. అనుమతులు కలిగిన సిబ్బందిని గుర్తించడం, విధుల వివరాలను పర్యవేక్షించడం, అనధికార ప్రవేశాన్ని నియంత్రించేందుకు ఈ వ్యవస్థలు సహాయపడతాయి.

**భద్రతకు సాంకేతికత..**

**సమన్వయానికి అధికారుల అప్రమత్తత :** ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాల నిర్వహణలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం భక్తుల రద్దీని అంచనా వేయడం నుంచి వాహనాల నియంత్రణ, చిన్నారుల భద్రత, పారిశుద్ధ్యం, ప్రసాద పంపిణీ, వైద్య సహాయం వరకు విస్తరించింది. కెమెరాలు, డిజిటల్ డ్యాష్‌బోర్డులు, క్యూఆర్ కోడ్ వ్యవస్థలు అందించే సమాచారాన్ని క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తతతో అనుసంధానించడం ద్వారా భద్రతా ఏర్పాట్లు మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుంది. భక్తులకు సురక్షితమైన, ప్రశాంతమైన దర్శన అనుభవాన్ని అందించడం, రద్దీని క్రమబద్ధీకరించడం, సేవల నాణ్యతను మెరుగుపరచడం లక్ష్యంగా ఈ సాంకేతిక ఏర్పాట్లు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఆధునిక సాంకేతికతను సమర్థంగా వినియోగించుకుంటూ అమ్మవారి దర్శనానికి వచ్చే ప్రతి భక్తుడికి మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ఉత్సవాల నిర్వహణలో ప్రధాన లక్ష్యం. భక్తుల భద్రతకు ఆధునిక సాంకేతికత తోడు.. సౌకర్యవంతమైన దర్శనానికి సమగ్ర పర్యవేక్షణ బాట!

# భక్తులకు సౌకర్యవంతమైన దర్శనమే లక్ష్యం



సామాన్య భక్తులకు మెరుగైన దర్శన ఏర్పాట్లు

## భక్తుల రద్దీ నియంత్రణకు ప్రత్యేక చర్యలు
## భద్రతకు
## భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవాల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు
## రాష్ట్ర దేవాదాయ కమిషనర్ రామచంద్ర మోహన్

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:
అమ్మవారి దర్శనానికి విచ్చేసే ప్రతి భక్తుడికి సౌకర్యవంతమైన, సురక్షితమైన దర్శన అనుభవాన్ని అందించేందుకు దేవస్థానం, సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు చేపడుతున్నారని దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ సోమవారం ఇంద్రకీలాద్రి పై మీడియాతో మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సులువుగా అమ్మవారి దర్శనం కలిగించడం తోపాటు గౌరవ రాష్ట్రపతి పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మూలా నక్షత్రం రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు కుటుంబ సభ్యులతో కలసి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరుగుతుందని అన్నారు.శరన్నవరాత్రి ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, అమ్మవారి దర్శనం సౌకర్యవంతంగా జరిగేలా సంబంధిత అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. వీఐపీ భక్తులతో పాటు సామాన్య భక్తులందరికీ ప్రాధాన్యతనిస్తూ, భక్తుల రద్దీకి అనుగుణంగా దర్శన ఏర్పాట్లు, భద్రతా చర్యలు పర్యవేక్షిస్తున్నారన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా దర్శన ఏర్పాట్లునవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, భక్తుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేశారన్నారు. భక్తులు ఎక్కువసేపు ఇబ్బందులు పడకుండా దర్శన ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నా న్నారు.భద్రతకు ప్రాధాన్యత – నిరంతర పర్యవేక్షణఉత్సవాల సమయంలో భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ తగిన బందోబస్తు ఏర్పాటు చేశారన్నారు. ..

**భక్తులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం...**
నవరాత్రి ఉత్సవాలకు వచ్చే ప్రతి భక్తుడికి సౌకర్యవంతమైన దర్శనం కల్పించడం, భద్రతతో కూడిన ప్రశాంత వాతావరణాన్ని అందించడం ప్రధాన లక్ష్యంగా ఏర్పాట్లు చేపట్టామన్నారు.



# పేర్ని నానికి ఓటమి భయం వెంటాడుతోంది...
## తెలుగుదేశం పార్టీ నాయకులు

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి:
పేర్ని నాని, వైసిపి నాయకులను ఓటమి భయం వెంటాడుతూనే ఉందని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించారుమచిలీపట్నం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు క్లస్టర్ ఇన్చార్జి లు తలారి సోమశేఖర్, లంకే శేషగిరి, తదితర నాయకులు మీడియా సమావేశం నిర్వహించారుఈ సమావేశంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ మచిలీపట్నం నియోజకవర్గంలో 34 గ్రామపంచాయతీలు ఉండగా వాటిలో 9 గ్రామపంచాయతీలకు గత పదేళ్లుగా ఎన్నికలు జరగకుండా వైసిపి నాయకులు అడ్డుపడుతున్నారని ఆరోపించారుమచిలీపట్నం నియోజకవర్గంలోని సుల్తాన్ నగర్, అరిసేపల్లి, ఎస్ ఎన్ గొల్లపాలెం, రుద్రవరం, పెద్ద కరగ్రహారం, చిన్న కరగ్రహారం,గరాల దెబ్బ ,మేకవానిపాలెం ,పోతేపల్లి గ్రామపంచాయతీలను మచిలీపట్నం మున్సిపాలిటీలో విలీనం చేస్తామని చెప్పి మాజీమంత్రి పేర్ని నాని ఈ పంచాయతీలకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు ఈ తొమ్మిది గ్రామపంచాయతీలను అటు మున్సిపాలిటీలోనూ విలీనం చేయకుండా ఇటు పంచాయతీ ఎన్నికలు జరగకుండా రెండు పర్యాయాలుగా పేర్ని నాని అడ్డుపడుతున్నారని పేర్కొన్నారు ఫలితంగా ఆయా గ్రామ పంచాయతీలలో అభివృద్ధి పనులకు తీవ్ర విఘాతం కలుగుతుందని చెప్పారు ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం నుంచి విడుదలయ్యే నిధులు ఆ పంచాయతీలకు అక్కరకు రాకుండా పోతున్నాయన్నారు రెండు విడతలుగా విడుదలైన 15, 16 ఆర్థిక సంఘ నిధులు ఈ పంచాయతీలకు దక్కలేదన్నారు ఆయా పంచాయతీలు కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా కొనుగోలు చేయలేని స్థితిలో ఉన్నాయన్నారుఈ తొమ్మిది గ్రామ పంచాయతీలకు సర్పంచ్ లేకపోవడం వలన స్పెషలాఫీసర్ పాలన కొనసాగుతుందన్నారు స్పెషల్ ఆఫీసర్ల పాలనలో ప్రజలకు సరైన న్యాయం జరగక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు ప్రజల కనీస అవసరాలు తీరడం లేదన్నారు ఆ తొమ్మిది గ్రామపంచాయతీలకు ఎన్నికల నిర్వహించి అభివృద్ధి చేయడానికి మంత్రి కొల్లు రవీంద్ర కృషి చేస్తుంటే వైసీపీ నాయకుల తో కోర్టులో కేసులు వేయించి ఆ పంచాయతీలకు ఎన్నికలు జరగకుండా మాజీ మంత్రి పేర్ని నాని అడ్డుపడుతున్నారని పేర్కొన్నారు ఇది ఏమాత్రం సమంజసం కాదని టిడిపి నాయకులు తెలిపారు ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించి గ్రామపంచాయతీలకు జరుగుతున్న అన్యాయాన్ని పరిగణలో తీసుకొని ఆ తొమ్మిది గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగడానికి సహకరించాలని కోరారు ఓటమి భయంతో ఎన్నికలను అడ్డుకుంటే తాము చూస్తూ ఊరుకోమని ఈ సందర్భంగా హెచ్చరించారు.మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఓసారి మంత్రిగా చేసిన పేర్ని నాని తన కొడుకును ఎమ్మెల్యే చేయడం కోసం తాపత్రయ పడుతున్నాడని గ్రామాల్లో మాత్రం స్థానిక నాయకులు సర్పంచ్ ,ఎంపిటిసి ,జడ్పిటిసి ,ఎంపీపీ వంటి పదవులు పొందడం నానికి ఏమాత్రం ఇష్టం లేదన్నారు.అందుకే వైసిపి నాయకులతో కోర్టులో పిల్ కేసులు వేయించి ఎన్నికలను అడ్డుకోవాలని చూస్తున్నారన్నారు మంత్రి రవీంద్ర ఆ గ్రామపంచాయతీలకు అండగా ఉంటారని మాజీ మంత్రి పేర్ని నాని పప్పులు ఉడకవని ఈ సందర్భంగా తెలిపారు.



# ప్రారంభోత్సవ ఏర్పాట్లు పరిశీలించిన వెంకట్రామ్

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ
అవనిగడ్డ మండలం అశ్వారావుపాలెంలో నూతన మండలి వెంకట కృష్ణారావు, పంద్రాజు నాగభూషణం సభా వేదిక, పార్క్, స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు విగ్రహం ప్రారంభోత్సవానికి సిద్ధమయ్యాయి. గ్రామ మాజీ సర్పంచ్, జనసేన పార్టీ మచిలీపట్టణం పార్లమెంట్ నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహక్ దళ్ సభ్యులు పంద్రాజు లంకమ్మ ప్రసాద్ ఆధ్వర్యంలో రూ.15లక్షలు వ్యయంతో గ్రామంలో నూతన పార్క్, స్వర్గీయ ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు నూతన విగ్రహం ఏర్పాటు చేశారు. మంగళవారం సంగమేశ్వరం కార్యక్రమం అనంతరం జరిగే ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ, ఏపీ గ్రీన్ బోర్డు చైర్మన్ కొణిదెల నాగబాబు, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, మచిలీపట్టణం పార్లమెంట్ నియోజకవర్గ జనసేన పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయకర్త మండలి వెంకట్రామ్ విచ్చేసి ప్రారంభించను న్నారు. ఈ సందర్భంగా మండలి వెంకట్రామ్ సోమవారం గ్రామంలో ఏర్పాట్లు పరిశీలించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు గుడివాక శేషుబాబు, మాజీ ఎంపీటీసీ కటికల వసంత్, సొసైటీ చైర్మన్ యలవర్తి చిన్నా, జనసేన నాయకులు గుడివాక శివరావు పాల్గొన్నారు.

# చిన్నారి భవిష్యత్తుకు రూ.90 వేల భరోసా

## స్వేచ్ఛ ట్రస్ట్ సేవలను అభినందించిన కలెక్టర్

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి
తండ్రిని కోల్పోయిన చిన్నారి భవిష్యత్తుకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రూ.90 వేల ఫిక్స్డ్ డిపాజిట్ చేసిన స్వేచ్ఛ ఎడ్యుకేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలను కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అభినందించారు.తాళ్లపాలెం గ్రామానికి చెందిన పల్లెటి రాజు (20) ఆగస్టు 15న సముద్రంలో చేపల వేటకు వెళ్లి గల్లంతవగా, మరుసటి రోజు మృతదేహం లభ్యమైంది. దీంతో ఆయన భార్య, ఇద్దరు చిన్నారులు ఆధారాన్ని కోల్పోయారు. ఈ నేపథ్యంలో ట్రస్ట్ నిర్వాహకుడు షేక్ రఫీ



చొరవతో చిన్నారి పల్లెటి వాత్సల్య పేరుపై పోస్టాఫీసులో రూ.90 వేల ఫిక్స్డ్ డిపాజిట్ చేశారు. పేదలకు అన్నదానం, నిరుపేద విద్యార్థులకు సహాయం అందిస్తూ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో చీతిరాల మురళీ మోహన్, కే. సుజాత, బోయిన నాగరాజు, లంకిశెట్టి బాలాజీ, కే. రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఇంద్రకీలాద్రిపై భక్తులకు వైద్య సేవలు

ప్రజాభూమి ప్రతినిధి, ఇంద్రకీలాద్రి:
డిజిటల్ బీపీ మానిటర్‌తో రక్తపోటు పరీక్షలు.. సాధారణ వ్యాధులకు ప్రాథమిక చికిత్సవిజయవాడ ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు తరలివస్తున్న భక్తుల ఆరోగ్య పరిరక్షణకు ఎన్టీఆర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. దర్శనానికి వచ్చిన భక్తులకు అకస్మాత్తుగా అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు సత్వర వైద్య సహాయం అందించడంతో పాటు, సాధారణ వ్యాధులకు వైద్యులు ప్రాథమిక చికిత్స అందిస్తున్నారు.

**వైద్య పరికరాలతో ఆరోగ్య పరీక్షలు**
వైద్య శిబిరంలో సిబ్బంది డిజిటల్ రక్తపోటు కొలిచే పరికరం (బీపీ మానిటర్) ద్వారా భక్తుల రక్తపోటును పరీక్షిస్తున్నారు. పరీక్షల ద్వారా ఆరోగ్య పరిస్థితిని ప్రాథమికంగా అంచనా వేసి, అవసరమైన వైద్య సూచనలు అందిస్తున్నారు. రక్తపోటులో మార్పులు ఉన్నట్లు గుర్తించినప్పుడు వైద్యుల సలహా మేరకు తదుపరి చర్యలు తీసుకునేలా సూచిస్తున్నారు.శిబిరంలో అవసరమైన వైద్య పరికరాలు, ప్రాథమిక చికిత్స సామగ్రి, మందులను అందుబాటులో ఉంచారు. జ్వరం, తలనొప్పి, నీరసం వంటి సాధారణ ఆరోగ్య సమస్యలు బారిన వచ్చే భక్తులకు వైద్యులు పరీక్షలు నిర్వహించి తగిన చికిత్స అందిస్తున్నారు.

**భక్తుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత...**నవరాత్రి ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు వస్తున్న నేపథ్యంలో అలసట, నీరసం, ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండటం అవసరం. ఈ నేపథ్యంలో వైద్య శిబిరం ద్వారా భక్తులకు అందుబాటులో వైద్య సేవలు కల్పిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు త్వరితగతిన వైద్య సహాయం అందించేందుకు వైద్య సిబ్బంది సిద్ధంగా ఉంటున్నారు.భక్తులు అనారోగ్య లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వైద్య శిబిరాన్ని సంప్రదించాలని వైద్యులు సూచిస్తున్నారు. అవసరమైనప్పుడు రక్తపోటు వంటి ప్రాథమిక పరీక్షలు చేయించుకుని, వైద్యుల సలహాలను పాటించడం ద్వారా ఆరోగ్యంపై తగిన శ్రద్ధ తీసుకోవచ్చని పేర్కొంటున్నారు.

# సింగ్ నగర్, పాయకాపురం ప్రాంతాల్లో ఎస్సీలకే రిజర్వేషన్ సీట్లు కేటాయించాలి

## జై భీమ్ సమిష్టి శిఖరం అధ్యక్షులు బెజ్జం జయ పాల్



ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ
విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని అజిత్‌సింగ్‌నగర్, పాయకాపురం ప్రాంతాల్లో షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) జనాభా అధికంగా ఉన్న డివిజన్లలో రాబోయే ఎన్నికల్లో అక్కడ ఎస్సీ రిజర్వేషన్లు కేటాయించాలని 'జై భీమ్ సమిష్టి శిఖరం' సోషల్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు బెజ్జం జయపాల్, ' దళిత ఐక్య వేదిక' కన్వీనర్ గాలంకి సతీష్ కుమార్ డిమాండ్ చేశారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీలకు కల్పించిన ప్రాతినిధ్యం మేరకు వీఎంసీలోని 86 డివిజన్లలో దాదాపు 13 నుంచి 14 స్థానాలను ఎస్సీలకు కేటాయించాలని, డివిజన్ల రిజర్వేషన్లలో రొటేషన్ ప్రక్రియను పక్కాగా అమలు చేయాలని వారు కోరారు..సోమవారం విజయవాడ అజిత్ సింగ్‌నగ ర్‌లోని బి.ఆర్.అంబేద్కర్ గ్రంథాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో



జయపాల్,, సతీష్ కుమార్ లు మాట్లాడారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీలకు రావలసిన సీట్లు ఇవ్వాలని కోరారు.. 86 డివిజన్లలో 14 స్థానాలను ఎస్సీలకు కేటాయించి, డివిజన్ల రిజర్వేషన్లలో రొటేషన్ ప్రక్రియను అమలు చేయాలని కోరారు. సింగ్‌నగర్, పాయకాపురం పరిధిలో ఎక్కువ సంఖ్యలో ఉన్న ఎస్సీ ప్రజలకు స్థానిక ప్రజాస్వామ్య వ్యవస్థలో సముచిత రాజకీయ ప్రాతినిధ్యం లభించడం సామాజిక న్యాయం, సమాన అవకాశాల దృష్ట్యా ఎంతో అవసరమన్నారు..రానున్న ఎన్నికల దృష్ట్యా, సింగ్‌నగర్–పాయకాపురం పరిధిలోని డివిజ న్ల వారీగా తాజా ఎస్సీ జనాభా వివరాలను అధికారులు సమగ్రంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. వర్తించే చట్టాలు, రొటేషన్ విధానం, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హత ఉన్న డివిజన్లను గుర్తించి, న్యాయబద్ధంగా రిజర్వేషన్లు ఖరారు చేయాలన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ఎన్నికల అధికారులు, పురపాలక శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు.. 2014 ఎన్నికల్లో కూడా సింగినగర్ ప్రాంతంలో ఉన్న ఎనిమిది డివిజన్లలో ఎస్సీ కేటగిరికి ఒక్క డివిజన్ కూడా కేటాయించకపోవడంతో అప్పటి శాసనసభ్యులు బొండా ఉమతో జనరల్ డివిజన్లో ఎస్సీ అభ్యర్థికి టికెట్ కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు..ఈ సమావేశంలో వేల్పుల రాజేష్,, తెల్ల భవాని,, కాకొల్లు హర్ష కుమార్,, వడ్డూరి జయరాజ్,ఈపూరి నవీన్,, మాకం దాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘంటసాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి పనులకి 50 వేల రూపాయలు విరాళం

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ
కీర్తిశేషులు చక్రపాణి జ్ఞాపకార్థం వారి తల్లి రిటైర్డ్ టీచర్ దోనేపూడి రాజకుమారి 25వేల రూపా యలు మరియు వారి పిన్ని కుమారులు అనగా సోదరులు కొడవటికంటి భాను వెంకట నాయు డు కొడవటికంటి చందు రామ్ నాయుడు 25వేల రూపాయలు వెరసి మొత్తంగా 50వేల రూపాయలు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఘంట సాల కు అభివృద్ధి పనులు నిమిత్తం కీర్తిశేషులు చక్రపాణి జ్ఞాపకార్థం వారి పెద్దకర్మ రోజున డాక్టర్ వేమూరి ప్రమోద్ కుమార్ చేతుల మీదుగా జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మెన్ గొర్రెపాటి రామకృష్ణ వారి బంధువుల సమక్షంలో విరాళా న్ని అందజేశారు. ఈ సందర్భములో రామకృష్ణ మాట్లాడుతూ దాతలను అభినందించి , డాక్టర్ ప్రమోద్ మరియు స్టాఫ్ సేవలకు గ్రామస్థుల స్పందనే ఈ విరాళం అని వారిని కూడా అభినందించారు. వారి సూచించిన అవసరాలకే ఇవి ఖర్చు చేస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో పి హెచ్ సి ఫార్మసిస్ట్ కృష్ణ . హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరావు , కుటుంబసభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు



# అంబరాన్నిఅంటిన క్రాంతి డిగ్రీ కాలేజీ ఫ్రెషర్స్ డే

ప్రజా భూమి ప్రతినిధి అవనిగడ్డ
చల్లపల్లి లోని విజయ క్రాంతి డిగ్రీ కాలేజీ నందు డిగ్రీ ఫస్ట్ ఇయర్ విద్యార్థిని , విద్యార్థులకు సెకండ్, థర్డ్ ఇయర్ విద్యార్థిని , విద్యార్థులు అందరూ కలసి అత్యంత అద్భుతంగా ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమానికి అతిధులుగా చల్లపల్లి సిఐ ఈశ్వరావు కొడాలి మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట కనక దుర్గ , అడపా రాంబాబు మరియు ఎస్.వి. ఎల్. కళాశాలల అధ్యక్షులు దుట్టా ఉమా మహేశ్వరావు విచ్చేసి విద్యార్థిని, విద్యార్థులందరు కూడా





స్పష్టమైన లక్ష్యాలు ఏర్పాటు చేసుకొని వారి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యను అభ్యసిస్తూ చెడు అలవాట్లకు లోను కాకుండా ఉన్నత శిఖరాలను చేరుకోవాలని విద్యార్థిని విద్యార్థులు నిరంతరం కొత్త విషయాలు నేర్చుకుంటూ గురువులు చెప్పింది పాటిస్తూ విద్య అవకాశాలు పొందాలని , అలాగే విద్యార్థులకు భవిష్యత్ ప్రణాళికను తెలియచేసి క్రమశిక్షణ, పట్టుదలను అలవాటు చేసుకుని అత్యున్నత స్థాయిని చేరుకోవాలని సూచించారు. మరియు స్థానిక చల్లపల్లి పడమర వీధిలోని క్రాంతి కాలేజీ విద్యార్థిని గొరిపర్తి భవాని, తండ్రి గొరిపర్తి శ్రీనివాసరావు నివాస గృహము అగ్నికి ఆహుతి కావడంతో వారు చాల ఇబ్బందులు పడుతుండటంతో, కళాశాల యాజమాన్యం, సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు కలసి రూ. 50,000/- ఆర్థిక సహాయాన్ని అతిధుల చేతుల మీదుగా విద్యార్థిని తల్లితండ్రులకు ఇవ్వటం జరిగింది. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ దుట్టా శివ రామ ప్రసాద్ , కళాశాల సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేసారు.



# ప్రజాభూమి

## ఏలూరు, పశ్చిమగోదావరి 4

మంగళవారం 13 అక్టోబరు 2026


## వృద్ధులు,వికలాంగులు, అనాథల కోసం 'ఆనంద నిలయం'

ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు



ప్రజాభూమి ప్రతినిధి-ఉంగుటూరు

ఉంగుటూరు మండల కేంద్రంలో వృద్ధులు, వికలాంగులు,అనాథల సంక్షేమం కోసం నూతనంగా నిర్మిస్తున్న ఆనంద నిలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు,మాజీ ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు (శ్రీనివాసు), ఉంగుటూరు నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి శరణాల మాలతీరాణి,శశి విద్యాసంస్థల అధినేత బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు.వృద్ధులు,వికలాంగులు, అనాథలకు ఆశ్రయం కల్పించే లక్ష్యంతో నిర్మిస్తున్న ఆనంద నిలయం అందుబాటులోకి రావడం ద్వారా వారికి సేవలు అందించేందుకు అవకాశం కలగనుంది.సమాజంలోని నిరాదరణకు గురైన వారికి అండగా నిలవడంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయి.ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు,వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## ఏలూరు మేయర్ పదవి బీసీ జనరల్‌కు కేటాయింపు స్వాగతనీయం

-డిప్యూటీ మేయర్ పదవి ఎస్సీలకు కేటాయించాలి: డా.పొలిమేర హరికృష్ణ

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు



నగర మేయర్ పదవిని బీసీ జనరల్‌కు కేటాయించనున్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని అసెంబ్లీ స్థానాల పెంపు సాధన సమితి జాతీయ కన్వీనర్,సీనియర్ దళిత నేత డాక్టర్ పొలిమేర హరి కృష్ణ స్వాగతించారు.ఏలూరు కార్పొరేషన్ చరిత్రలో బీసీ సోదరుడు మేయర్ పీఠాన్ని అధిరోహించనుండటం ఆనంద దాయకమని పేర్కొన్నారు.ఈ నిర్ణయం బీసీల రాజకీయ సాధికారతకు, సామాజిక న్యాయానికి నిదర్శనమని ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా, సామాజిక సమతుల్యత కోసం డిప్యూటీ మేయర్ పదవిని ఎస్సీ వర్గానికి కేటాయించాలని ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, కూటమి నాయకులను కోరారు.అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యమిస్తున్న ఎమ్మె ల్యే నాయకత్వంలో బీసీ, ఎస్సీల భాగస్వామ్యంతో ఏలూరు నగరం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## దసరా సెలవుల్లో తరగతుల నిర్వహణపై ఏఐఎస్ఎఫ్ ఆగ్రహం..

- స్కూల్‌ను సీజ్ చేయాలని డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు



లింగపాలెం మండలం ములగలంపాడులోని ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో దసరా సెలవుల్లోనూ స్పెషల్ క్లాసులు నిర్వహిస్తున్నారని ఏఐఎస్ఎఫ్ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షుడు తొర్లపాటి అంబేద్కర్, కార్యదర్శి కొండా వెంకట్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సెలవులను పట్టించుకోకుండా తరగతులు నిర్వహిస్తున్న పాఠశాల యాజమాన్యంపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, పాఠశాలను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ విషయంపై లింగపాలెం ఎంఈఓ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నియోజకవర్గవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ముల్లగిరి నాని, పిట్టా చందు పాల్గొన్నారు.

## బోర్డు వైస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన మానెం బసవరాజు కు ఘన సత్కారం



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

స్థానిక వీవర్స్ కాలనీ లోని వీవర్స్ కమ్యూనిటీ హాల్ నందు వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ సంఘ సర్వసభ్య సమావేశం సోమవారం ఉదయం సంఘ అధ్యక్షులు వట్టం గణేష్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్ట్రానిక్స్ టివి యూనియన్ (ఎ ఈ టీ యూ ) కుటుంబ సంక్షేమ ట్రస్ట్ బోర్డు వైస్ చైర్మన్ గా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా మానెం బసవరాజు ను సంఘం పెద్దలు సన్మానం చేయడం జరిగింది. బసవరాజు మాట్లాడుతూ ఏ ఈ టీ యూ ఐడి కార్డ్ ఉన్న ప్రతిఒక్కరు ఈ కుటుంబ సంక్షేమ ట్రస్ట్ లో జాయిన్ అవ్వ వచ్చునని జాయిన్ ఐన ప్రతి సభ్యునికి ఆర్థిక బరోసా ఉంటుందని ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందిస్తామని సభాముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీవర్స్ ఫ్రంట్ కార్యదర్శి నీలంశెట్టి సత్యప్రసాద్,ట్రెజర్ బాసిన సత్యనారాయణ, ఉపాధ్యక్షులు శాగా రాంబాబు,సభ్యులు యర్రా శివాజీ, బొండపల్లి చంద్రశేఖర్, కుడకా సోమేశ్వరరావు, కుర్మా గణేష్,సుధా కాంతారావు,వట్టం భాస్కరరావు, నీలంశెట్టి శ్రీనివాసరావు, కామిశెట్టి చలపతి,సిద్ధాని మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసుల పరిష్కారానికి ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాలు

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఏలూరు జిల్లా డిప్యూటీ కమిషనర్ బి. శ్రీలత, అసిస్టెంట్ కమిషనర్ కే.వి. నాగ ప్రభు కుమార్ ఆదేశాల మేరకు జిల్లా సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్ సి.హెచ్. అజయ్ కుమార్ సింగ్ అక్టోబరు 12న నూజివీడు ఎక్సైజ్ స్టేషన్‌ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించి, నిర్ణీత గడువులోగా అభియోగపత్రాలు దాఖలు చేయాలని సిబ్బందికి సూచించారు. నాటుసారా తయారీ, అక్రమ మద్యం నిల్వ, రవాణా, విక్రయాలపై నిఘా పెంచి, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# జనసేన పార్టీలో కష్టం ఫలించింది

### సమన్వయ కర్తగా అంబటి అరుణ

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



కష్టపడితే ఫలితం ఖచ్చితంగా ఉంటుందని జనసేన పార్టీ వీర మహిళ నిరూపించింది నరసాపురం నియోజకవర్గం నరసాపురం పట్టణానికి చెందిన అంబటి అరుణ గత కొన్ని సంవత్సరాల క్రితం ప్రజారాజ్యం పార్టీకి పనిచేశారు ప్రజారాజ్యం పార్టీ కాంగ్రెస్లో విలీనం కావడంతో కొంతకాలం రాజకీయాలకు దూరంగా ఉండి ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కొన్ని సంవత్సరాల క్రితం కొణిదల పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ స్థాపించడంతో పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు సేవా కార్యక్రమాలు పవన్ కళ్యాణ్ ఇంప్రెస్ గా తీసుకుని 2014లో జనసేన పార్టీలో చేరారు జనసేనా పార్టీలో కష్టపడి పనిచేస్తు తోటి వీరమహిళాళ్లతో పనిచేశారు 2019 జనసేన పార్టి అభ్యర్ధి అయినా బొమ్మిడి నాయకర్ పరాజయం పాలైన ఆమె నాయకర్ అడుగుజాడల్లోనే నడిసారు 2024 లో జనసేన అభ్యర్థి బొమ్మిడి నాయకర్ గెలుపు కోసం ఆమె రాత్రులు పగలు తేడా లేకుండా కష్టపడి నాయకర్ వెంటే ఉండి ప్రజలను ఓట్లు అభ్యర్ధించి నాయకర్ గెలుపుకొసం కష్టపడడంతో జనసేన పార్టీ అధిష్టానం గుర్తించి ఆమెకు నరసాపురం నియోజకవర్గం సమన్వయ కర్తగా నియమించడంతో ఆమె సంతోషానికి అవధులు లేకుండా పోయింది ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో సోమవారం నాడు ఆమె మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ఫలితం ఎప్పుడు ఉంటదని అన్నారు ఉదాహరణకు నేనే నిదర్శనం అన్నారు నాకు ఈ పదవ రావడానికి కారణం నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ గారికి, నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలు, జనసేన పార్టీ కార్యకర్తలు, నాయకులు, వీర మహిళలు, అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు ఆమెకి పదవ రావడంతో నరసాపురం నియోజకవర్గ ప్రజలు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,హర్షం వ్యక్తం చేస్తు అభినంధనలు తెలియజేశారు.

# పిజిఆర్ఎస్‌లో దివ్యాంగుని సమస్యకు నిముషాలలో పరిష్కారం.



ప్రజాభూమి బ్యూరో-ఏలూరు జిల్లా.

ఏలూరు,స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో సమస్యతో వచ్చిన దివ్యాంగుని సమస్యకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తక్షణమే పరిష్కారం చూపారు. భీమవరం మండలం రాయలం గ్రామానికి చెందిన తోట వెంకటేశ్వరరావు కుమారుడు తోట సమీర్ బహుళ వైకల్యంతో బాధప డుతున్నారు. ఏలూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో సదరం ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసుకోగా, ధ్రువీకరణ పత్రం సక్రమంగా జారీ కాలేదు. ఈ విష యంపై సోమవారం కలెక్టరేట్లో పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ను కలిసి తమ సమస్యను తెలియజేసి, పరిష్కరించాల్సిందిగా కోరగా, వెంటనే జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఏలూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి చెంది న వైద్యాధికారి ఫోన్ చేసి సమస్యను తెలియజేసి, వెంటనే సర్టిఫికెట్ అందించాల్సిందిగా ఆదేశించారు. అధికారులు వెంటనే స్పందించి సరిచేసి సదరం ధ్రువీకరణ పత్రాన్ని పిజిఆర్ఎస్ కార్యక్రమంలో తీసుకు వచ్చి తోట సమీర్ కుటుంబ సభ్యులకు అందించారు. తమ సమస్యకు సానుకూలం గా స్పందించి నిముషాల వ్యవధిలోనే పరిష్కారానికి చర్యలు తీసుకున్న జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి కి, వైద్యాధికారులకు తోట సమీర్ కుటుంబ సభ్యులు తమ కృతజ్ఞతలు తెలియజేసారు.జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ, అసిస్టెంట్ కలెక్టర్ సిహెచ్. శ్రావణ్ కుమార్ రెడ్డి, ఇం చార్జి జిల్లా రెవిన్యూ అధికారి, ఎస్సీ కార్పొ రేషన్ ఇడి యం.ముక్కంటి, విజిలెన్స్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు యల్.దేవకీదేవిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం చేయండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి

### తహసిల్దార్ జి శ్వేత.

ప్రజాభూమి ప్రతినిధి-చాట్రాయి.



మండల కేంద్రమైన చాట్రాయి తహసిల్దార్ కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సోమవారం ప్రకృతి సహజ సిద్ధమైన వనరులతో పండించిన కూరగాయలు, ఆకుకూరలు స్టాళ్లను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కూరగాయల స్టాల్ ను మండల తహశీల్దార్ జి శ్వేత పరిశీలించి మాట్లాడి తు ప్రజలు అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే ఎలాంటి రసాయన, పురుగుమందుల వాడకం లేని ప్రకృతి సిద్ధమైన గో ఆధారిత కషాయాలతో గేదెల పేడతో పండించిన వరి ధాన్యం, కూరగాయలు, ఆకుకూరలు వాడుకోవాలని కలు షితమైన ఆహారానికి దూరంగా ఉండి ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న సిబ్బంది కలపాల మల్లికార్జునరావు తుమ్మగూడెం గ్రామంలో ప్రకృతి సహజసిద్ధమైన వనరులతో గో ఆధారిత పేడ, మూత్రం వాటితో తయారుచేసిన ఘనజీవామృతం, నీమాస్త్రం ,అగ్నిస్త్రం, ద్రవ జీవామృతం,,పుల్లటి మజ్జిగ కషాయం, చేప బెల్లం కషాయంఔషధాలు అందుబాటులో ఉన్నాయని వాటిని వాడుకొని రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకం తగ్గించుకోవాలని అన్నారు. కూరగాయల స్టాల్ ఏర్పాటు లో వంకాయలు బెండకాయలు మునగకాయ లు గోంగూర తోటకూర రకరకాల కూరగాయలను ప్రజలు కొనుగోలు చేసి నారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కలపాల మల్లికార్జునరావు, పింగుల అర్జున్ రావు, తేలూరి నాగమణి, తిరువీధి మహేశ్వరి, బొలమాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గుంతలమయంగా ఆగిరిపల్లి-గన్నవరం రహదారి

- రూ.4.50 కోట్లతో సిమెంటు రోడ్ల ప్రతిపాదనలు..
- త్వరలో గుంతల పూడ్చివేత: ఆర్అండ్‌బీ డీఈ బాబురావు

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఆగిరిపల్లి నుంచి చిన్న ఆగిరిపల్లి మీదుగా గన్నవరం వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయమై అధ్వాన స్థితికి చేరింది. నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ మార్గం గన్నవరం విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులకు కీలకమైనది. అయినప్పటికీ రహదారిపై ఏర్పడిన గుంతలు వాహనదారులకు ప్రమాదకరంగా మారాయి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు వాహ నాలు అదుపుతప్పి కిందపడుతూ గాయాలపా లవుతున్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి దుస్థితిపై ఆర్అండ్‌బీ డీఈ బాబురావును సంప్రదించగా, ఆగిరిపల్లి, చిన్న ఆగిరిపల్లి, తోటపల్లి గ్రామాలకు సంబం ధించి రూ.4.50 కోట్లతో సిమెంటు రోడ్ల నిర్మాణానికి అంచనాలు రూపొందించి ప్రభు త్వానికి పంపినట్లు తెలిపారు. నిధుల మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తామని, గతంలో పలుమార్లు తారు రోడ్డు వేసినా ఆశిం చిన ప్రయోజనం ఉండటం లేదని పేర్కొ న్నారు. ప్రస్తుతం రహదారిపై ఏర్పడిన గుంతలను త్వరలోనే పూడ్చిస్తామని హామీ ఇచ్చారు. అయితే, ప్రతిపాదిత పనులకు నిధు లు మంజూరై శాశ్వత పరిష్కారం లభించే వంకు ప్రమాదాలు జరగకుండా తక్షణ మరమ్మ తులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

# యాప్ ద్వారా ఎరువుల అమ్మకాల వస్తున్న రైతుల ఇబ్బందులను తొలగించాలి

ప్రజా భూమి ప్రతినిధి-లింగపాలెం




యాప్ ద్వారా ఎరువుల అమ్మకాల్లో వస్తున్న రైతుల ఇబ్బందులను వెంటనే తొలగించాలని, రైతులకు అవసరమైన సరిపడా ఎరువులు అందించాలని, పెంచిన ఎరువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో లింగపాలెం మండలం రంగాపురంలో సోమవారం రైతులు ధర్నా నిర్వహించారు. స్థానిక సత్యశ్రీ కళ్యాణ మండపం వద్ద ఎరువుల యాప్ పై వ్యవసాయ శాఖ నిర్వహించిన అవగాహన సదస్సు వద్ద వ్యవసాయ శాఖ ఏడి సుబ్బారావు, మండల వ్యవసాయ అధికారులకు వినతి పత్రం అందజేశారు.

యాప్ ద్వారా ఎరువులు అమ్మకాలు వలన ఎరువులు అందక నష్టపోతున్నామంటూ రైతులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, కోకో రైతుల సంఘం జిల్లా నాయకులు మోరంపూడి సుబ్రహ్మణ్యం, రైతులు ఓబిలినేని రామచంద్రం, బొల్లిన శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పంటలు పండిస్తుంటే సరిపడా అవసరమైన ఎరువులు అందించకపోవడం వలన చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. యాప్ ద్వారా కొనుగోలు వలన ఓటీపీలు కూడా తెలియక గంటల తరబడి ఎరువుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి వస్తోందన్నారు. యూరియా, డిఎపి వంటి ఎరువులు అమ్మకాల్లో సీలింగ్ పెట్టడం వలన రైతులకు సరిపడా అందడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీని తగ్గించుకోవడం కోసం ఎరువులు అమ్మకాలు కుదింపులో భాగమేనని చెప్పారు. సకాలంలో ఎరువులు వెయ్యకపోవడం వలన దిగుబడులు తగ్గిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్ నినో ప్రభావం లేకపోతే రైతులు ఎరువులు కోసం రోడ్ల ఎక్కాల్సిన పరిస్థితి వచ్చేదన్నారు. లింగపాలెం మండలంలో ఆయిల్ పామ్, కోకో, కొబ్బరి, మిర్చి, నాటు పొగాకు, మొక్కజొన్న, వరి వంటి పంటలను రైతులు పండిస్తున్నారని, ఈ పంటలకు అవసరమైన ఎరువులు ఎటువంటి ఇబ్బంది లేకుండా రైతులు అందించాలని డిమాండ్ చేశారు. టెన్షన్ ఎరువుల ధరలు రైతులకు భారంగా ఉందని, సాగు ఖర్చులు పెరిగిపోయి నష్టపోవాల్సి వస్తోందన్నారు. పెంచిన ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఎరువుల సమస్యలపై గ్రామ గ్రామాన ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఆయా పంటల రైతులు గరిమెళ్ళ సత్యనారాయణ, పాకలపాటి సుబ్బారావు, జి.శివన్నారాయణ, బీవీ రత్తయ్య, ఎన్.శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### ఏలూరు పార్లమెంటు పరిధిలో

# రూ.19.8 కోట్లతో సీసీ రోడ్లు

పనులు వెంటనే ప్రారంభించాలి: ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు



పార్లమెంటు పరిధిలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి వీబీ-జీ రామ్ జీ పథకం కింద ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో రూ.19.8 కోట్ల విలువైన సీసీ రోడ్ల నిర్మా ణానికి అనుమతులు మంజూరైనట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ తెలిపారు. మంజూరైన పనులను ఎన్నికల కోడ్ అమల్లోకి రాకముందే ప్రారంభించాలని నాయకులు,అధికారులకు సూచించారు.ఈ మేరకు పార్లమెంటు పరిధిలోని 27 మండ లాల టీడీపీ నాయకులతో కాన్ఫరెన్స్ కాల్ ద్వారా మాట్లాడిన ఎంపీ, మంజూరైన గ్రామాల్లో వెంటనే శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించాలని కోరారు.పంచా యతీ తీర్మానాలు అందకపోవడంతో అను మతులు రాని గ్రామాలకు రెండో విడతలో నిధులు మంజూరు చేస్తామని తెలిపారు.గత ఏడాది స్మశానవాటికలకు కేటాయించిన నిధులతో పనులు దాదాపు పూర్తయ్యాయని, అవసరాన్ని బట్టి భవిష్యత్తులో మళ్లీ నిధులు కేటాయిస్తామని ఎంపీ పేర్కొన్నారు.

## జనసేన ఏలూరు అసెంబ్లీ సమన్వయ కర్త గా నారా శేషు.

ప్రజాభూమి బ్యూరో-ఏలూరు జిల్లా



జనసేన పార్టీ ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయ కర్తగా ప్రముఖ వాణిజ్యవేత్త జనసేన పార్టీ సీనియర్ నాయకులు నారా శేషు ఎంపిక పట్ల ఆంధ్ర గాంధీ జాతీయ మహా విద్యాలయం మాజీ ట్రస్టీ పులి శ్రీరాములు హర్షం ప్రకటించారు.మెగా ఫ్యామిలీ అభిమానిగా, చిరకాలంగా పలు ప్రజాసేవ కార్యక్రమాలు చేస్తూ,ప్రజారాజ్యం పార్టీ నుండి జనసేన వరకూ సుదీర్ఘ కాలం సేవలందించిన నారా శేషు కు కొంత ఆలస్యంగానైనా పార్టీ గుర్తింపు రావటం శుభపరిణామం అన్నారు. పవన్ కల్యాణ్ భావజాలాన్ని నింపుకున్న నారా శేషు కూటమి పార్టీల మధ్య సమన్వయం సాధించాలన్నారు.సమాజ సేవ లో నిరంతరాయంగా చేస్తున్న కృషి కీ డా!!ఏపీ జే అబ్దుల్ కలాం అంతర్జాతీయ అవార్డు అందుకున్న నారా శేషు జనసేన పార్టీ సమన్వయకర్త గా విధినిర్వహణ లో సమర్ధవంతంగా కృషిచేస్తూ, ప్రజామన్ననలను పొందాలని పులి శ్రీరాములు ఆకాంక్షించారు.రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆయన అభినందనలు తెలిపారు.

ప్రజాభూమి

కాకినాడ, తూర్పుగోదావరి



మంగళవారం 13 అక్టోబరు 2026

# మా భూములు ఇవ్వం...వదిలే ప్రసక్తే లేదు

## పర్యావరణ వేత్త,ఉద్యమకారులు మహదేవ్..

**ప్రజాభూమి బ్యూరో-ఏలూరు జిల్లా**

యూ.సీ.జి.,బొగ్గు ప్రాజెక్టుకు భూములు వదిలి ప్రసక్తే లేదని,సేవ్ చింతలపూడి, మాభూమి.. మా హక్కు అనే నినాదంతో పోరాటం చేసి భూములను పరిరక్షించుకుంటామని వక్తలు పేర్కొన్నారు. సోమవారం సిపిఐ ఏలూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనము నందు యు సి జి బొగ్గు ప్రాజెక్టుపై జిల్లా సదస్సు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న వై.వి. ఎస్.,మహదేవ్ మాట్లాడుతూ పాలకులకు ప్రజల నుంచి ఓట్లు కావాలి, కార్పొరేట్ కంపెనీలు ఇచ్చే నోట్లు కూడా కావాలి అన్న విధంగా పాలన సాగుతుందని ఎద్దేవా చేశారు.ఉద్యోగ రూపకల్పనతో పచ్చని పొలాలను విషతుల్యం చేసి మోసం చేస్తున్నారని విమర్శించారు. యూసీజీ ప్రాజెక్టు వలన పర్యావరణ హాని,జీవన వైవిధ్యం ఏర్పడి సారవంతమైన భూములు బీడు భూములుగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ యూరియా, ఇథనాల్ దిగుమతులు తగ్గించుకునేందుకే ఇలాంటి ప్రాజెక్టులు చేపడుతున్నారని విమర్శించారు. యూసీజీ ప్రాజెక్టు కోసం 6 టి.ఎం.సి.,ల నీరు కావాలని, దీనివలన జిల్లాలో త్రాగునీటి సమస్య ఏర్పడుతుందన్నారు.ప్రభుత్వం ఉపాధి కల్పన నినాదం..రైతుల భూములు లాక్కోవడం విధానంగా మారిందన్నారు.యూసీజీ ప్రాజెక్టుపై ప్రజల ముందు పర్యావరణ నివేదిక ముందు ఉంచాలని డిమాండ్ చేశారు.చింతలపూడి ప్రాంత రైతుల కోసం ఉద్యమాలతో పాటు న్యాయపోరాటం చేస్తామని వారికి అండగా ఉంటామన్నారు.సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ రూపాలలో అభివృద్ధి పేరుతో భూమిని లాక్కొని విధ్వంసం సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూసీజీ బొగ్గు ప్రాజెక్టు వలన అపార నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.



అభివృద్ధి పేరుతో స్థాపించిన ప్రాజెక్టు వలన ఆదాయం ప్రభుత్వ ఖజానాకు రాకుండా ప్రధాని అంబానీలకు వెళుతుందని విమర్శించారు. చింతలపూడి రైతులకు అండగా ఉండి,సిపిఐ ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరాటంలో పాల్గొంటామని తెలిపారు.చింతలపూడి మాజీ ఎంపీపీ రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని,చట్టాలను ప్రైవేటు కంపెనీలకు అనుగుణంగా మారుస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో ఉన్న సహజ వనరులను రిలయన్స్ కంపెనీకి దోచిపెట్టడానికి దొడ్డి దారిన ప్రయత్నిస్తుందని విమర్శించారు. పార్టీలకు అతీతంగా పోరాటం ద్వారా మా భూములను పరిరక్షించుకుంటామని తెలిపారు.ఈ సదస్సులో సిపిఐ ఏలూరు జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు,జిల్లా కార్యవర్గ సభ్యులు తొర్లపాటి బాబు,ఉప్పులూరి హేమ శంకర్,రెడ్డి శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొంతా కృష్ణ, రైతు సంఘం జిల్లా నాయకులు డి.రంగనాథ్, పలువురు చింతలపూడి రైతులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సీపీ అంటే గొడ్డలి పార్టీ - వారి నైజం బురద జల్లడమే

## మంత్రి కొలుసు పార్థసారథి ఫైర్

**ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు**



రాష్ట్ర మంత్రివర్యుల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూవైఎస్ఆర్సీపీ పార్టీ గొడ్డలి పార్టీ నైజం బయట పడిందని, తెలుగుదేశం పార్టీపై బురద జల్లే కార్యక్రమం చేపట్టారని మంత్రి ఖండించారు. అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక బురద జల్లుతున్నారని అన్నారు.వైసీపీ 15 ఏళ్ల పాలనలో ఏం చేశారు? మీ రెండున్నరేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమం మీ జీవితంలో ఎప్పుడైనా చేశారా అని ప్రశ్నించారు. మీరు చేసిన 15 ఏళ్ల పరిపాలనలో కనీసం సిలువ గట్టుకు కూడా రోడ్డు వేశారా? మీరు నిర్మించామని చెప్పుకుంటున్న ఆగిరిపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి కనీసం ఘాట్ రోడ్డు వేశారా? కూటమి ప్రభుత్వం వచ్చాక మూడున్నర కోట్లతో ఘాట్ రోడ్డు వేశామని పేర్కొన్నారు. నూజివీడు పట్టణంలో గతంలో ఎన్నడూ లేని విధంగా కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని, మరో 150 కోట్లతో అభివృద్ధి ప్రణాళికలు రూపొందించామని, పార్కుల అభివృద్ధి, సెంట్రల్ లైటింగ్, డ్రైనేజీ, డివైడర్లు ఇలా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు.ఇచ్చిన పట్టాలను కూడా ఇప్పటివరకు ప్రజలకు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టారని అన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి సొంత బాబాయ్ హత్యను కూడా వేరే వారిపై నెట్టే ప్రయత్నం చేశారని, వైసీపీ పార్టీ అజెండా ఒకటే - బురద జల్లడం, రౌడీయిజం చేయడమని విమర్శించారు.ఈదుల గూడెంర్లో జరిగింది వారి కుట్రేఆయన బాటలోనే మీరు నడుస్తూ ఈదులగూడెం జరిగిన చిన్న సంఘటనను మాపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని, వారి బండిని వారే తగలబెట్టుకుని వేరే వారిపై నెట్టే కార్యక్రమాలు చేస్తున్నారన్నారు.శోభనాద్రి అనే వ్యక్తి బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఉద్యోగం చేస్తూ తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి తప్పుడు రుణాలు తీసుకొని ఎగ్గొట్టే ప్రయత్నంలో భాగంగా ఈ దుర్మార్గానికి ఒడిగట్టారని మంత్రి పేర్కొన్నారు. దీని వెనుక కుట్రదారుడు సుబ్బయ్యగా అనుమానం ఉందని తెలిపారు.పి 4 లో భాగంగా ఒక పేద నాయీ బ్రాహ్మణ కుటుంబానికి ఇళ్ల స్థలం అందించే ప్రయత్నంలో దాన్ని రాజకీయం చేశారని, దీనిపై కూడా వారి హస్తం ఉందని అనుమానం ఉందన్నారు.నూజివీడు పరువు తీస్తున్నారు.నూజివీడు ఎమ్మార్ అప్పారావు గారు లాంటి గొప్ప వ్యక్తులు చేసిన గొప్ప పనులకు ప్రసిద్ధి చెందిందని, అలాంటి నూజివీడు పట్టణ పరువు తీస్తున్నారని దుయ్యబట్టారు.నేను ఒక పేద యాదవ కుటుంబానికి చెందిన వాడిని కాబట్టి నన్ను దుష్ప్రచారం చేస్తున్నారని, నేను నా సొంత నగదుతో మా తండ్రిగారైన కొలుసు పెద్దరెడ్డియ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక మంది పేద విద్యార్థులకు చదువులో ఆర్థిక సహాయంతో పాటు 10వ తరగతి విద్యార్థులకు మూడు నెలల పాటు పౌష్టికాహారంఅందిస్తున్నామని తెలిపారు. కనీసం మీరు మీ ఎస్టేట్ నుండి పేద ప్రజలకు ఏనాడైనా ఒక రూపాయి అయినా ఇచ్చారా అని ప్రశ్నించారు.మీరు గతంలో చేసిన మైనింగ్ మాఫియా అందరికీ గుర్తుందని, ఒక దళితుడికి సుమారు మైనింగ్ డిపార్ట్మెంట్ వారితో మూడు కోట్లు ఫైన్ వేసి నష్టం కలిగించిన దుర్మార్గుడు నువ్వు అని విమర్శించారు. ఆగిరిపల్లి గ్రామంలో అభివృద్ధి కోసం పరిశ్రమ నిర్మిస్తుంటే తద్వారా వేల మందికి ఉద్యోగ, ఉపాధి కలుగుతుందని, అలాంటి దాన్ని మీరు అడ్డు కుంటున్నారని, ఆ స్థలాన్ని ప్రభుత్వం ద్వారా నేను స్వయంగా కొనుగోలు చేశానని, దమ్ముంటే చర్చకు రమ్మని సవాల్ విసిరారు. వైసీపీ పార్టీ జెండా, అజెండా దుర్మార్గం, అబద్ధాల ప్రచారం, రౌడీయిజం, అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని మంత్రి ఖండించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రతకు పెద్దపీట... 282 సీసీ కెమెరాలు ఏర్పాటు

## మంత్రి నిమ్మల రామానాయుడు

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పాలకొల్లులో సీసీ కెమెరాల ఏర్పాటుపై సమావేశం పాలకొల్లు పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ముందస్తు నేర నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు అత్యంత ఆవశ్యకమని, ఇందుకు వ్యాపార సంస్థలు, వివిధ సంఘాల సభ్యులు సహకరించాలని రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు కోరారు. స్థానిక లైన్స్ కమ్యూనిటీ హాల్లో పోలీసు ఉన్నతాధికారులు, ఛాంబర్ ప్రతినిధులు, కూటమి ముఖ్య నాయకులతో సీసీ కెమెరాల ఏర్పాటుపై సమీక్షా సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో దాదాపు 282 సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.1.08 కోట్లు ఖర్చవుతాయని అధికారులు అంచనా వేశారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్‌తో పాటు వివిధ వ్యాపార, సామాజిక సంఘాల ముందుకు వచ్చి దాతృత్వంతో చొరవ చూపాలని కోరారు. పట్టణంలో సీసీ కెమెరాల ఏర్పాటు అత్యంత ఆవశ్యకమని పేర్కొన్నారు. ఇవి నేరాల నియంత్రణకు, నిందితులను



త్వరగా గుర్తించడానికి ఎంతగానో ఉపయోగపడతాయని వివరించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.సీసీ కెమెరాల ఏర్పాటు, నిర్వహణ, నిధుల సేకరణ బాధ్యతలను పారదర్శకంగా చేపట్టేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, వ్యాపార ప్రముఖులు, సామాజిక సంఘాల ప్రతినిధులు ఇందులో భాగస్వాములు కావాలన్నారు . ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, నర్సాపురం డి.ఎస్.పి ఎం సుధాకర్, పాలకొల్లు పట్టణ, రూరల్ సీఐలు రజనీ కుమార్, శ్రీనివాస్, నాయకులు ఉన్నమట్ల కబర్ధి, బాణం చిన్నబాబు, చాంబర్ అద్యక్షులు కారుమూరి వెంకట నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులు సేవలు విలువకట్టలేనివి

**ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు**

నూజివీడు పట్టణం విజయవాడ రోడ్డులో మామిడితోటలో సోమవారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో జిల్లాస్థాయి అవార్డులలో నూజివీడు మున్సిపాలిటీ ప్రథమస్థానం సాధించిన సందర్భంగా మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, వాటరు వర్క్స్, విద్యుత్తు సిబ్బందికి ఆత్మీయ అభినందన సమ్మేళనం కార్యక్రమంలో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్య అతిథిగా పాల్గొని, 200 మందికి నూతన వస్త్రాలను బహూకరించి ఘనంగా సన్మానించారు. అనంతరం మున్సిపల్ శానిటేషన్ సిబ్బందితో కలిసి సహబంతి భోజనం చేసి రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి వారిలో జోష్ నింపారు.ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన రెండున్నర ఏళ్లలో నూజివీడు మున్సిపాలిటీని



రూ 70 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని అన్నారు. రానున్న కాలంలో రూ 150 కోట్లతో రాష్ట్రంలోనే నూజివీడు మున్సిపాలిటీని కలిసికట్టుగా పనిచేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర' జిల్లా స్థాయి అవార్డులలో నూజివీడు పురపాలక సంఘం ప్రథమస్థానం దక్కించుకోవడం అభినందనీయం, ఆదర్శనీయం అన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో నిరంతరం శ్రమిస్తున్న మున్సిపల్ అధికారు లు, పారిశుధ్య కార్మికులు, వాటరు వర్క్స్, విద్యుత్తు సిబ్బందిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. పట్టణ పరిశుభ్రత అనేది ఒక్క రోజుతో పూర్తయ్యేది కాదని, నిరంతర శ్రమతోనే సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. ఎండనక, వాననక ప్రజా ఆరోగ్యం కోసం పాటు పడుతున్న పారిశుద్ధ్య కార్మికులు అంకితభావం, కఠిన శ్రమ ఎంతయినా ఉందని అన్నారు. అధికారులు సమన్వయం, పట్టణ ప్రజలు భాగస్వామ్యంతోనే నూజివీడు మున్సిపాలిటీ జిల్లాలో అగ్రస్థానంలో నిలిచిందని కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నెలకొల్పడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ రాబోయే రోజుల్లో రాష్ట్రస్థాయిలో మన ఏలూరు జిల్లాను, జిల్లాలో మన నూజివీడు మున్సిపాలిటీ ఆదర్శంగా నిలిచేలా సమష్టి కృషిచేద్దామని అన్నారు. పట్టణాన్ని మరింత సుందరవదనంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనరు కొరపాటి.పీరయ్య, పట్టణ ప్రముఖులు,మాజీ కౌన్సిలర్లు,ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, ఇంజనీరింగు అధికారులు, ఉద్యోగులు, వాటరు వర్క్స్, విద్యుత్తు సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు వారి కుటుంబ సభ్యులు, పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఎం శాతం సిద్ధం

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

త్వరలో జరగనున్న మున్సిపాలిటీ, పరిషత్తు, పంచాయతీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ పోటీ చేయనుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఏ.రవి కార్యకర్తలకు పిలుపునిచ్చారు సోమవారం నాడు స్థానిక పార్టీకార్యాలయంలో జరిగిన పార్టీసభ్యుల విస్తృత సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈసమావేశంకు



పార్టీ పట్టణ నాయకులు చల్లా సోమేశ్వరరావు అధ్యక్షత వహించారు సమావేశ వివరాలను పార్టీ మండలకన్వీనర్ బాతిరెడ్డి జార్జి పత్రికలకు విడుదల చేశారు త్వరలో జరగనున్న పాలకొల్లు మున్సిపల్ ఎన్నికల్లోను పంచాయతీ ఎన్నికలలోను పార్టీ పోటీ చేసేందుకు సిద్ధమవ్వాలని రవి కార్యకర్తలను కోరారు ప్రస్తుత కూటమీ ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తుందన్నారు స్థానికసంస్థలకు ఉన్న అధికారాలను స్వాహా చేసి స్థానిక సంస్థల ప్రతినిధులను ఉత్సవ విగ్రహాలుగా మార్చారన్నారు.

ఈ సమావేశంలో సిపిఎం నాయకులు తిరుమాని శ్రీనివాస్ దొండపాటి రోజామణి ఏ శ్యామలరాణి సత్యంశెట్టి పురుషోత్తం గుబ్బల సత్యనారాయణ ఏకల రాము ఏ నారాయణమ్మ వీరభద్రుడు శంకర్ తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందడుగు..

-రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి



**ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు**

నూజివీడు మున్సిపాలిటీ కొత్త 10వ వార్డు (పాత 8వ వార్డు) పరిధిలోని పలు వీధుల్లో సోమవారం రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి స్థానిక ప్రజలను కలుసుకుని, వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ, కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.వార్డులో నెలకొన్న తాగునీటి సమస్యను స్థానిక ప్రజలు మంత్రి దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన మంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడిసమస్యనుపరిష్కరించాలని ఆదేశించారు. మిగిలిన సమస్యలను కూడా త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గత రెండేళ్లలో నూజివీడు మున్సిపాలిటీ పరిధిలో సుమారు రూ.70 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను పూర్తి చేసినట్లు తెలిపారు.భవిష్యత్తు ప్రణాళికల్లో భాగంగా మరో రూ.150 కోట్ల భారీ నిధులతో పట్టణంలో విద్యుత్ సదుపాయాల మెరుగుదల, ఆధునిక అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, నాణ్యమైన సిమెంట్ రహదారులు, మెరుగైన తాగునీటి సరఫరా, పారిశుధ్య వ్యవస్థ అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు.ప్రతి గడపకు సంక్షేమ పథకాలు, ప్రతి వార్డుకు సంపూర్ణ మౌలిక సదుపాయాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి గారు పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ, సమస్యలనుఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి, నూజివీడు పట్టణ సమగ్ర అభివృద్ధికి సహకరించాలని మంత్రి శ్రీ కొలుసు పార్థసారథి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఆర్థిక వివాదంతో మాజీ సర్పంచ్ వాహనాలకు నిప్పు

**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**



ఆగిరిపల్లి మండలం ఈదులగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఈలప్రోలు వెంకట సుబ్బయ్య ఇంటి వద్ద ఈ నెల 9వ తేదీ రాత్రి పార్కింగ్ చేసిన రెండు ద్విచక్ర వాహనాలను పెట్రోల్ పోసి తగులబెట్టిన ఘటనపై ఆగిరిపల్లి ఎస్సై సీహెచ్ నాగరాజు ఆధ్వర్యంలో జరిపిన విచారణలో ఆర్థిక లావాదేవీల వివాదమే ఘటనకు కారణమని వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. 2024 ఎన్నికల సమయంలో పందెం వ్యవహారానికి సంబంధించి తేళ్ల శోభనాద్రి వద్ద రూ.3 లక్షలు, పండు బోయిన మహేష్ వద్ద రూ.2 లక్షలు తీసుకుని తిరిగి చెల్లించలేదన్న వివాదం ఉన్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఆవాల హేమంత్, పండు బోయిన మహేష్, తేళ్ల శోభ నాద్రి కలిసి వెంకటసుబ్బయ్య ఇంటి ప్రాంగణంలోని రేకుల షెడ్డులో ఉన్న మోటార్‌సైకిల్, స్కూటీపై పెట్రోల్ పోసి నిప్పంటించినట్లు దర్యాప్తులో వెల్లడైందని పోలీసులు పేర్కొన్నారు. ఘటనపై తదుపరి చట్టపరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

## అయ్యప్ప అన్న సమారాధనోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు చంటి, చింతమనేని



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు**

స్థానిక వన్‌టౌన్‌లోని బాలాజీ థియేటర్ సమీపంలో లింగమల్లు శ్రీనివాసేంద్ర బాబు మిల్లు ఆవరణలో నిర్వహించిన ఏలూరు అయ్యప్ప అన్న సమారాధనోత్సవ కమిటీ 22వ వార్షికోత్సవంలో భాగంగా అయ్యప్ప స్వాముల మండల దీక్ష, భిక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో AMC చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి,కమిటీ గౌరవాధ్యక్షులు నూకల రామకృష్ణ,అధ్యక్షులు లింగమల్లు శ్రీనివాసేంద్ర బాబు,గౌరవ సలహాదారు తడికమల్ల ప్రసాద్ గురుస్వామి,కమిటీ సభ్యులు నూకల తిరుమలరావు,మోటూరి గంగాధర్‌రావు, వీరమాచినేని చందు పాల్గొన్నారు.

## పేదల వైద్యానికి సీఎం సహాయ నిధి భరోసా: ఎమ్మెల్యే బడేటి చంటి



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు**

పేదల ఆరోగ్య సంరక్షణకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతోందని ఏలూరు ఎమ్మెల్యే,టీడీపీ జిల్లా అధ్యక్షుడు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) అన్నారు. సోమవారం ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయ నిధి చెక్కులు, ఎల్‌వోసీ కాపీలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా 34 మంది బాధితులకు రూ.18.68 లక్షల విలువైన చెక్కులు, మరో 8 మందికి రూ.21.81 లక్షల విలువైన ఎల్‌వోసీ కాపీలను అందజేశారు.ఇప్పటివరకు 871 మంది బాధితులకు మొత్తం రూ.7.97 కోట్లకు పైగా ఆర్థిక సాయం అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.బాధితులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీ మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు,ఏఎంసీ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, ఈడీఏ చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, టీడీపీ నగర అధ్యక్షుడు చోడే వెంకటరత్నం పాల్గొన్నారు.

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా




మంగళవారం 13 అక్టోబరు 2026

# అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్‌కు జాతీయ స్థాయి గుర్తింపురావడం గర్వకారణం

### - : తల్లిపాలు లేని శిశువుల ఆకలి తీర్చడం దైవకార్యం

### - : డిప్యూటీ ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జుల హేమలత, మిల్క్ బ్యాంక్ సిబ్బందిని అభినందించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురంలోని ప్రభుత్వాస్పత్రిలో ఏడాది కిందట ప్రారంభించిన అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ కు జాతీయ స్థాయి గుర్తింపు రావడం గర్వంగా ఉందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. గుజరాత్ స్టాచ్యూ ఆఫ్ యూనిటీ కేంద్ర ప్రభుత్వం అనుసంధానంతో నిర్వహిస్తున్న సమన్వై ప్రతిష్టాన్ వడేదార స్వచ్ఛంద సంస్థ నేషనల్ చేంజ్ మేకర్ అవార్డులను ఆయా రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 51 మందికి ఆ సంస్థ ప్రతినిధి డాక్టర్ అజయ్ రాంకా ఇటీవల ప్రదానం చేశారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ నుంచి అవార్డుకు ఎంపికైన అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి(అనంతపురం జీజీహెచ్ డిప్యూటీ ఆర్.ఎం.ఓ) డాక్టర్ గుజ్జుల హేమలత ఒక్కరే కావడం జిల్లాకి దక్కిన గౌరవంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్ ఆవరణలోని రెవెన్యూ భవన్ లో సోమవారం నిర్వహించిన పీ.జీ.ఆర్.ఎస్(ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమం అనంతరం డాక్టర్ హేమలత, ఆమె బృందం కలెక్టర్ ఆనంద్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. అవార్డును చూపెట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. స్వచ్ఛమైన, నిస్వార్థమైన సేవలకు ఎప్పుడూ గుర్తింపు లభిస్తుందని అన్నారు. తల్లి పాలు అందక ఎంతో మంది చిన్నారులు ఆకలితో అలమటించే పరిస్థితుల్లో.. ఒక తల్లి తన బిడ్డకు కావలసినంత పాలు ఇచ్చాక మిగులు పాలను సేకరించి, వాటిని భద్రపరిచి.. తల్లి పాలు లేని పిల్లలకు పాలు ఉచితంగా ఇవ్వడం ద్వారా పసికందులను ప్రాణాపాయం నుంచి కాపాడుతున్న తీరు అద్భుతమని కొనియాడారు. స్వచ్ఛందంగా పాలు ఇచ్చేందుకు ముందుకు వస్తున్న తల్లులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాగా ప్రారంభించిన ఏడాదిన్నర వ్యవధిలోనే అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ కు జాతీయ స్థాయి అవార్డు రావడం గొప్ప విషయం అని, దాని వెనుక చిత్తశుద్ధి, అంకితభావం, నిస్వార్థమైన సేవాభావం దాగి ఉన్నాయని స్పష్టం చేశారు. ఇదే స్ఫూర్తితో సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీడియాట్రిక్ వైద్యులు డాక్టర్ హరిణి, డాక్టర్ రాధిక, డాక్టర్ ప్రవీణ్, మిల్క్ బ్యాంక్ స్టాఫ్ నర్సులు సునీత, మానస, బోయ సుకన్య, హైమావతి, రమాదేవి, సిబ్బంది రాధ, పల్లవి, నాగమణి, సాయికుమార్, వెంకట నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని నందిని



ప్రజా భూమి శింగనమల

బుక్కరాయసముద్రం మండలం జడ్పీ హైస్కూల్ సిద్ధిరాంపురం విద్యార్థిని నందిని అక్టోబర్ 30 నుంచి నవంబర్ 5 తారీఖు వరకు ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి రగ్బీ పోటీ లకు ఎంపికైంది అక్టోబర్ నెలలో కర్నూల్ జిల్లా జరిగిన రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలలో అత్యంత ప్రతిభ కనబడచిన విద్యార్థి నందిని జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేశారు ఈ సందర్భంగా.. క్రీడా కారిణిని నందిని పాఠశాల హెచ్ఎం నీరజ, పిడి గట్టు నాగరాజు,నాగేంద్రప్రసాద్, కోటప్ప, బాలకృష్ణ, ఆదినారాయణ, గొప్పమ్మ, కమల, ఉమ, వెంకటలక్ష్మి లీల, సువర్ణ షబీర్, ఉపాధ్యాయ బృందం అందరూ అభినందించారు.

# టిడిపి మాజీ ఎంపీటీసీ

### అంతక్రియలకు ఆర్థిక సాయం అందజేసిన

### శింగనమల మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు



ప్రజా భూమి శింగనమల

శింగనమల మండల పరిధి చిన్నజలాలపురం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు మాజీ ఎంపీటీసీ మొండిపోగుల ఓబుళపతి నిన్నటి రోజున మృతి చెందారు ఈరోజు వారి స్వగృహానికి భౌతికాయాన్ని తీసుకొచ్చారు విషయం తెలిసిన దండు శ్రీనివాసులు వారి స్వగృహంలో భౌతిక కాయనికి నివాళులు అర్పించి, పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన శింగనమల మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు ఈ కార్యక్రమం లో టీడీపీ సీనియర్ నాయకులు దాసరి గంగాధర్, టీడీపీ అధికార ప్రతినిధి అనిల్ కుమార్ యాదవ్, చిన్న జలాల పురం శంకర్, శింగనమల నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బెస్త నారాయణ స్వామి, క్లస్టర్ బండి పరశురామ్, ఆకులేడు మాజీ ఎంపీటీసీ మల్లికార్జున,గుమ్మేపల్లి రంగస్వామి,చిన్నజాలల పురం సుధాకర్,సావిత్రమ్మ, తండా డీలర్ శీనా, గోపాల్నాయక్, చంద్ర నాయక్, రామాంజి నాయక్,నరసాపురం నవీన్ కుమార్, కల్లూమాడి సురేష్, ప్రసాద్, చలపతి, నారాయణ స్వామి టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు

## బీసీలకు 34% రిజర్వేషన్లు.. సామాజిక న్యాయం దిశగా కూటమి ప్రభుత్వం కీలక అడుగు! ఎంపీ, ఎమ్మెల్యే



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి మద్దతుగా ఆదివారం అనంతపురం నగరంలో అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. టవర్ క్లాక్ నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు సాగిన ఈ ర్యాలీలో వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, బీసీ సంఘాల ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించాం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం బీసీల రాజకీయ ప్రాతినిధ్యం, సామాజిక న్యాయం, అభ్యున్నతికి కట్టుబడి ఉందన్నారు. బీసీల హక్కులను పరిరక్షిస్తూ, వారికి తగిన రాజకీయ ప్రాధాన్యత కల్పించడమే కూటమి ప్రభుత్వ సంకల్పం. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, నరసింహులు, బంధువుకు రాజా తదితరులు పాల్గొన్నారు.

## బుక్కరాయసముద్రం చెరువులో 1,47,000 చేప పిల్లల విడుదల చేసిన ఎంపీ, ఎమ్మెల్యే



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం చెరువులో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎమ్ఎమ్ఎస్‌వై) కేంద్ర పథకం కింద రెండో విడతగా 1,47,000 చేప పిల్లలను విడుదల చేసే కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, సింగనమల శాసనసభ్యురాలు బండారు శ్రావణిశ్రీ, అసిస్టెంట్ కలెక్టర్ సుయశ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా, ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి, వారి జీవనోపాధికి భరోసా కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మత్స్య సంపద యోజన ద్వారా చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ, అర్హులైన మత్స్యకారులకు సబ్సిడీపై సహాయం అందిస్తోందన్నారు. ఆదరణ-3 పథకం ద్వారా వలలు, పడవలు వంటి అవసరమైన పనిముట్లను అందిస్తూ మత్స్యకారుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తోందన్నారు. అలాగే, వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు 20 వేలు ఆర్థిక సహాయం అందించడం, సముద్ర మత్స్యకారులకు డీజిల్, పెట్రోల్ రాయితీలు కల్పించడం వంటి చర్యలతో వారి కుటుంబాలకు అండగా నిలుస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, సహకారంతో గ్రామీణాభివృద్ధికి, మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోంది. మత్స్యకారుల అభ్యున్నతికి అవసరమైన ప్రభుత్వ సహాయ సహకారాలు నిరంతరం అందేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బెస్త సంఘం ప్రతినిధులు, మత్స్యకారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, వెంకటేశ్వర్ రెడ్డి, బంధువుకు రాజా, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ సంఘం ఉపాధ్యక్షుడిగా జె.వి. అనిల్ కుమార్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఏలూరు జిల్లాలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘం ఎన్నికల్లో శ్రీ సత్యసాయి జిల్లా ఫుట్‌బాల్ సంఘం అధ్యక్షులు జె.వి. అనిల్ కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలకు చెందిన ఫుట్‌బాల్ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు ఈ ఎన్నికలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జె.వి. అనిల్ కుమార్ ఉపాధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేయగా, ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘం అధ్యక్షుడిగా కోటగిరి శ్రీధర్ ఎన్నికయ్యారు. వీరితో పాటు రాష్ట్ర కమిటీలోని ఇతర పదవులకు కూడా కొత్త సభ్యులు ఎన్నికయ్యారు. రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘంలో కొత్త కమిటీ ఏర్పాటుతో క్రీడాభివృద్ధికి, ఫుట్‌బాల్ క్రీడాకారులకు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టే అవకాశం ఉంది. శ్రీ సత్యసాయి జిల్లా నుంచి రాష్ట్రస్థాయి సంఘంలో ఉపాధ్యక్ష పదవి దక్కడం పట్ల స్థానిక క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఎవరు మారాలి....ఎవరు మారాలి నువ్వా...నేనా?



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

ఎవరు మారాలి....
ఎవరు మారాలి నువ్వా...నేనా?
మనం ఉంటున్న ఈ ప్రపంచమంతా నా...
లేక సజీవమైన ఈ ప్రకృత....
నది సంద్రాన్ని అడగదు....
నాలా గల గలా పారమని
సంద్రం నదిని అడగదు...
నాలా నిలకడగా ఉండమని...
నీ వేగం నీది...
నా నెమ్మది నాది..
నీలో వెంటనే చెప్పే మాట
నాలో చాలా కాలం..
మౌనంగా ఉండొచ్చు...
నాలోని భావాలు నావే....
నీలోని భావాలు నీవే....
కానీ కలయికలో
కొత్త భావాలు పుడుతాయి....
వానకు మట్టి స్వభావం రాదు...
మట్టికి వానలా కురవడం రాదు..
కానీ మొదటి చినుకు పడగానే..
ఒక పరిమళం పుడుతుంది...
ఆ పరిమళం వాన ఒక్కదానిది కాదు...
మట్టి ఒక్క దానిది కూడా కాదు...
రెండూ కలిసిన క్షణానిది
సున్నం పసుపు కలిసినప్పుడు..
కొత్త రంగు పుట్టి నట్టు.....
అందుకే నువ్వు నాలా...
నేను నీలా ఉండకున్నా...
మనం మనలా ఉంటే చాలు...
ఉన్నది ఉన్నట్టుగా అర్థం ఐతే చాలు....
పేరూరు బాలకృష్ణ
–సీనియర్ జర్నలిస్ట్.

# తెల్లవారుజామున విద్యుత్‌తో రైతులకు ఇబ్బందులు

- వ్యవసాయానికి పగటిపూట 9 గంటల విద్యుత్ ఇవ్వాలి
- విద్యుత్ శాఖ అధికారికి రైతుల వినతి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

వ్యవసాయ పంపు సెట్లకు పగటిపూటనే తొమ్మిది గంటల పాటు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం హిందూపురంలోని విద్యుత్ శాఖ సహాయ సంచాలకురాలు జోత్స్న ను కలిసి ర్యాలీగా వెళ్లి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి రంగనాయకులు, రైతులు మాట్లాడుతూ, పరిగి మండలం శాసనకోట విద్యుత్ పరిధిలోని శాసనకోట, సుబ్బరాయునిపల్లి, నేతులపల్లి, యు.బసవనపల్లి, కొడిగెనహళ్లి గ్రామాల్లో వ్యవసాయ పంపుసెట్లకు తెల్లవారుజామున మూడు గంటల నుంచి విద్యుత్ సరఫరా చేస్తున్నారని తెలిపారు. అర్ధరాత్రి దాటిన తర్వాత పొలాలకు వెళ్లి వ్యవసాయ పనులు చేసుకోవడం రైతులకు తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. ముఖ్యంగా ఆ సమయంలో పొలాలకు వెళ్లి నీరు పెట్టుకోవడం ప్రమాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఓవైపు పరిగి మండలంలో కరువు పరిస్థితులు నెలకొనగా, మరోవైపు ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేక పంటల సాగు కష్టంగా మారిందన్నారు. వర్షాధారం లేకపోవడంతో వ్యవసాయ బోర్లపైనే ఆధారపడి పంటలు సాగు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. అయితే తెల్లవారు జామున విద్యుత్ సరఫరా చేయడంతో సకాలంలో పంటలకు నీరు అందించలేకపోతున్నామని తెలిపారు. తగినంత నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని, ఇప్పటికే పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే రైతులు అప్పులపాలై తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, చివరకు ఆత్మహత్యలకు దారితీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలోని ఇతర ప్రాంతాల్లో వ్యవసాయ పంపు సెట్లకు ఏ విధంగా పగటిపూట విద్యుత్ సరఫరా చేస్తున్నారో, అదే విధంగా శాసనకోట విద్యుత్ పరిధిలోని గ్రామాల రైతులకు కూడా తొమ్మిది గంటల విద్యుత్‌ను పగటిపూట అందించాలని కోరారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. రైతుల సమస్యపై స్పందించిన విద్యుత్ శాఖ సహాయ సంచాలకురాలు జోష్నా వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతులకు విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలియజేసేందుకు సందేశాల సమూహాన్ని ఏర్పాటు చేసి వివరాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు సంజీవరాయప్ప, శంకరప్పతో పాటు శాసనకోట విద్యుత్ పరిధిలోని గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ప్రెస్ క్లబ్ ఎన్నికలు -అధ్యక్షుడిగా బాలకృష్ణ ఏకగ్రీవం

### -ప్రధాన కార్యదర్శిగా ప్రదీప్, కోశాధికారిగా లక్ష్మీరెడ్డి విజయం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం ప్రెస్ క్లబ్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. అధ్యక్ష పదవికి వి. బాలకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికవగా, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పదవులకు నిర్వహించిన ఎన్నికల్లో ప్రదీప్, లక్ష్మీరెడ్డి విజయం సాధించారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించిన సభ్యులు, ఎన్నికల నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాన కార్యదర్శి పదవికి ముగ్గురు పోటీ పడగా ప్రదీప్ తన సమీప ప్రత్యర్థి అంజప్పపై ఏడు ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ప్రదీప్‌కు 28 ఓట్లు రాగా, అంజప్పకు 21 ఓట్లు, ప్రశాంత్‌కు ఆరు ఓట్లు వచ్చాయి. దీంతో ప్రదీప్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. కోశాధికారి పదవికి ఇద్దరు పోటీ చేయగా లక్ష్మీరెడ్డి మూడు ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. లక్ష్మీరెడ్డికి 29 ఓట్లు రాగా, ఆయన సమీప ప్రత్యర్థి గిరీష్‌బాబుకు 26 ఓట్లు వచ్చాయి. నామినేషన్ల ఉపసంహరణ రోజే అధ్యక్ష పదవికి పోటీ చేసిన వి. బాలకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఓట్ల లెక్కింపు పూర్తయిన అనంతరం ఫైవ్‌మెన్ కమిటీ సభ్యులు అధ్యక్షుడిగా ఎన్నికైన బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ప్రదీప్, కోశాధికారిగా ఎన్నికైన లక్ష్మీరెడ్డికి ఎన్నికల విజయ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ప్రెస్ క్లబ్ ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

## కరాటేలో ఏడుగురికి బ్లాక్ బెల్టులు

### -57 మంది విద్యార్థులకు బెల్టులు, ప్రశంసాపత్రాల ప్రదానం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని ఎన్టీఆర్ కళాక్షేత్రంలో ఉమర్ ఫారూఖ్ ఖాన్ అధ్యక్షతన, కరాటే మాస్టర్ సెన్సై ఫైరోజ్ ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 57 మంది విద్యార్థులు పాల్గొనగా, వారిలో ఏడుగురు విద్యార్థులు బ్లాక్ బెల్టులు సాధించి ప్రతిభ చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హిందూపురం వన్‌టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ బాబు, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గోపాలకృష్ణ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) హిందూపురం అధ్యక్షులు డాక్టర్ వెంకటరమణ, గ్రాండ్ మాస్టర్ క్యోషి ఎం. అల్తాఫ్ పాషా హాజరయ్యారు. బ్లాక్ బెల్టులు సాధించిన యాసీన్, గ్రీష్మిత, హిమల్, రిషి రామ్, హితేష్ రాజ్, కార్తికేయ, నిఖిలేంద్రలను ముఖ్య అతిథులు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం విద్యార్థులకు బెల్టులతో పాటు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కరాటే శిక్షణతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, పట్టుదల పెరుగుతాయని, ఆత్మరక్షణ నైపుణ్యాలను అలవర్చుకోవడం ద్వారా ఆపద సమయాల్లో ధైర్యంగా వ్యవహరించవచ్చని అతిథులు పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, మార్షల్ ఆర్ట్స్‌లోనూ రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కరాటే సీనియర్లు దినేష్ సర్వి, ఉసామా ఖాన్, చరణ్ రాజ్, గీతిక, నేహా తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా నూతన ఎండీని కలిసిన ఉద్యోగులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఆంధ్రప్రదేశ్ మెప్మా నూతన మేనేజింగ్ డైరెక్టర్ గుడిస బాలకృష్ణను మెప్మా ఎంప్లాయీస్ యూనియన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్. గంగులయ్య, యూనియన్ నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన ఎండీకి ఇండోర్ మొక్కను బహూకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. మెప్మా ఉద్యోగుల సంక్షేమం, మహిళా సంఘాల అభివృద్ధి, సంస్థ బలోపేతం, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో నూతన మేనేజింగ్ డైరెక్టర్ నాయకత్వం కీలకంగా నిలుస్తుందని యూనియన్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త నాయకత్వంలో మెప్మా మరింత అభివృద్ధి సాధించాలని, ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆకాంక్షించారు. మెప్మా ఉద్యోగుల సంక్షేమం, మహిళా సంఘాల అభ్యున్నతికి నూతన ఎండీ సహకారం అందిస్తారని ఆశిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### -కనీస వేతనం రూ.42 వేలు అమలు చేయాలి

### -మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికుల నిరసన



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపాలిటీలో కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. యూనియన్ పిలుపు మేరకు సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి, సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కమిషనర్ మల్లికార్జునకు సమర్పించారు. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, అధికారులు స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. విధి నిర్వహణలో మరణించిన, దీర్ఘకాలిక అనారోగ్యంతో పదవీ విరమణ చేసిన మున్సిపల్ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 ఏళ్లకు పెంచాలని, 1972 గ్రాట్యుటీ చట్టం ప్రకారం రావాల్సిన పదవీ విరమణ ప్రయోజనాలను వెంటనే చెల్లించాలని కోరారు. మున్సిపల్ కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయడంతో పాటు, హైకోర్టు ఆదేశాల మేరకు కార్మికులను క్రమబద్ధీకరించి కనీస కాలపరిమితి వేతనాలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ రంగంలో ప్రైవేటీకరణ చర్యలను తక్షణమే నిలిపివేయాలని, కార్మికులకు నెలకు కనీస వేతనం రూ.42 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అదనపు కార్మికులందరినీ ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ఫర్ ఔట్‌సోర్సింగ్ సర్వీసెస్ (ఆప్కాస్) పరిధిలోకి తీసుకురావాలని, క్లాప్ ఆటో డ్రైవర్లకు నిర్ణీత నెలవారీ వేతనం అమలు చేయాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారంలోజాప్యం చేయకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని యూనియన్ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం మున్సిపల్ యూనియన్ కమిటీ అధ్యక్షులు కె. నరసింహమూర్తి, ప్రధాన కార్యదర్శి మురళి, గంగారత్న, ఈశ్వరయ్య, శంకర్, గంగాయుడు, బాలాజీ, చంద్ర తదితర మున్సిపల్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# శ్రీ గాయత్రి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

## శరన్నవరాత్రుల రెండో రోజు వైభవంగా ప్రత్యేక పూజలు ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు



ప్రజాభూమి పోరుమామిళ్ల : కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో రెండో రోజు సందర్భంగా అమ్మవారిని శ్రీ గాయత్రి దేవి అలంకారంలో సర్వాంగ సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి దివ్య అలంకారం ఆలయానికి విచ్చేసిన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ప్రార్థించారు. ఉదయం నుంచే ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. తొలుత అమ్మవారికి సుప్రభాత సేవ నిర్వహించి, అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. వేద మంత్రోచ్చారణలు, భక్తి గీతాలు, పూజా కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం భక్తిమయంగా మారింది. పూజా జపాదులు, చండీ పారాయణం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తిపూర్వకంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి మహా నివేదన సమర్పించి, మహా మంగళ హారతి ఇచ్చారు. శ్రీ గాయత్రి దేవి అలంకారంలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకోవడానికి పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు.



కుటుంబ సమేతంగా విచ్చేసిన భక్తులు అమ్మవారికి పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి సన్నిధిలో కొద్దిసేపు గడుపుతూ భక్తితో ప్రార్థనలు చేశారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయంలో నిర్వహిస్తున్న ప్రత్యేక అలంకారాలు, పూజా కార్యక్రమాలు భక్తుల్లో ఆధ్యాత్మిక ఆనందాన్ని నింపుతున్నాయి. నవరాత్రులలో అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి పూజించడం విశిష్టమైన సంప్రదాయం. శ్రీ గాయత్రి దేవి అలంకారం జ్ఞానం, పవిత్రత, ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా భక్తులు భావిస్తారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం, సుఖసంతోషాలు కలగాలని భక్తులు ఆకాంక్షించారు. ప్రత్యేక పూజలు, మహా మంగళహారతి అనంతరం భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలను అందజేశారు. భక్తులు క్రమపద్ధతిలో అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. శరన్నవరాత్రి ఉత్సవాల రెండో రోజు శ్రీ గాయత్రి దేవి అలంకారంలో అమ్మవారు దర్శనమివ్వడంతో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం భక్తులతో సందడిగా మారింది. తులసి నాగేంద్ర దంపతులు అమ్మవారికి ఉభయం అందజేశారు. అమ్మవారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు.

# సంక్షోభంలో రైతులు..

## వ్యవసాయ రుణాలు మాఫీ చేయాలి

### - రాష్ట్ర ప్రభుత్వానికి డా. తులసి రెడ్డి విజ్ఞప్తి



ప్రజాభూమి, వేంపల్లె

రాష్ట్రంలో రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే వ్యవసాయ రుణాలు మాఫీ చేసి వారిని ఆదుకోవాలని రాజ్యసభ మాజీ సభ్యులు, ఏపీసీసీ మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కోరారు. సోమవారం స్థానిక పట్టణంలో తులసి రెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయం గిట్టుబాటు కాక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని, అప్పుల బాధతో కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో సాధారణం కంటే 54 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని, రాష్ట్ర ప్రభుత్వం 388 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించిందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో వ్యవసాయ రుణాలు మాఫీ చేసి రైతులను అప్పుల బాధల నుంచి, ఆత్మహత్యల ముప్పు నుంచి కాపాడాలని కోరారు. ఇతర రాష్ట్రాల్లో వ్యవసాయ రుణమాఫీ అమలు చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, రాష్ట్రంలోని రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుబ్రహ్మణ్యం, ధ్రువకుమా రెడ్డి, రామాంజనేయరెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రవీంద్రారెడ్డి, వెంకటేశ్, బద్రీనాథ్, రాజా పాల్గొన్నారు.

# బీసీల పట్ల చంద్రబాబుకు చెక్కుచెదరని అభిమానం

## రూరల్ లో పార్టీ పరంగా 34 శాతం : టిడిపి రాష్ట్ర కార్యవర్గ నిర్వహణ కార్యదర్శి యనమల సుధాకర్



ప్రజాభూమి పోరుమామిళ్ల : బీసీల పట్ల చంద్రబాబుకు ప్రత్యేక అభిమానం ఉందని దానికి నిదర్శనం పట్టణాలలో 35 శాతం రిజర్వేషన్ రూరల్ లో పార్టీ పరంగా 34% శాతం రిజర్వేషన్ కల్పించారని టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి యనమల సుధాకర్ పేర్కొన్నారు. మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీసీలకు న్యాయం జరిగిందంటే అది తెలుగుదేశం ప్రభుత్వంలోనే అన్నారు అన్నారు రాష్ట్రంలో తొలిసారిగా 1987లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు బీసీలకు స్థానిక ఎన్నికలలో 20 శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు అనంతరం 1995లో అప్పటి ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ రిజర్వేషన్లు 34 శాతానికి పెంచారన్నారు అనంతరం ముఖ్యమంత్రిగా వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్, రోశయ్య ,కిరణ్ కుమార్ రెడ్డిలో కూడా 34 శాతాన్ని కొనసాగించారని పేర్కొన్నారు అయితే 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ బీసీల రిజర్వేషన్లు 24 శాతానికి తగ్గించి బీసీల పట్ల ఆయన నైజాన్ని బయట పెట్టారన్నారు. కనీసం సుప్రీంకోర్టులో పిటిషన్ కూడా వేయలేదని ఆరోపించారు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవోలు విడుదల చేస్తే జగన్ తన మనుషుల ద్వారా కోర్టులో పిటిషన్ వేయించారని మండిపడ్డారు కోర్టు తీర్పును గౌరవిస్తూ పట్టణ ప్రాంతాలలో బీసీలకు 35 శాతం పైగా గ్రామీణ ప్రాంతాలలో పార్టీ పరంగా 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ క్యాబినెట్ ఆమోదించిందని ముఖ్యమంత్రి చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు రక్షణ చెప్పండి రూపొందించిన ఘనత చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు.

# ఎల్లటూరు బ్రదర్స్‌కు టీడీపీ నేత పుత్తా రామచంద్రయ్య శుభాకాంక్షలు

## - కూటమి బలోపేతానికి సమన్వయంతో పనిచేయాలి

ప్రజాభూమి, సిద్దవటం: రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ కోఆర్డినేటర్‌గా ఎల్లటూరు శ్రీనివాసరాజు, రాజంపేట అసెంబ్లీ కోఆర్డినేటర్‌గా ఆయన సోదరుడు ఎల్లటూరు శివరామరాజు నియమితులైన సందర్భంగా సిద్దవటం మండలానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు, రాజంపేట పార్లమెంట్ టీడీపీ మాజీ ఉపాధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్య వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కూటమిలో భాగస్వామ్య పక్షాలుగా టీడీపీ, జనసేన నాయకులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన



ఆకాంక్షించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, గ్రామస్థాయిలో కూటమిని మరింత బలోపేతం చేయడంలో నూతన బాధ్యతలు చేపట్టిన ఎల్లటూరు బ్రదర్స్ కీలక పాత్ర పోషించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రాజంపేట పార్లమెంట్, అసెంబ్లీ స్థాయిల్లో పార్టీ బాధ్యతలు చేపట్టిన ఇద్దరు నాయకులు ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. వారి నియామకం పట్ల పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

## జె. ఎన్. టి. యు ప్రిన్సిపాల్ విష్ణు వర్ధన్



ప్రజాభూమి,పులివెందుల

విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి అని జేఎన్టీయూ ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ విద్యార్థులకు సూచించారు. జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల, పులివెందులలో పౌర నిర్మాణ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మూడు రోజుల జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు ఆశ్రయ్ 2కె26 సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. విష్ణు వర్ధన్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సదస్సు ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పౌర నిర్మాణ రంగానికి భవిష్యత్తులో మంచి అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకుంటే ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చని తెలిపారు. విభాగాధిపతి ప్రొఫెసర్ ఎ. దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఓటమి కొత్త విషయాలను నేర్చుకు నేందుకు అవకాశమని పేర్కొన్నారు. దేశంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి పౌర నిర్మాణ ఇంజనీర్ల అవసరం ఎంతో ఉందన్నారు. సదస్సు సమన్వ యకర్త డాక్టర్ జి. శివనాథ్ రెడ్డి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో పౌర నిర్మాణ ఇంజనీర్ల పాత్ర కీలకమని తెలిపారు.

కళాశాల ఉప ప్రిన్సిపాల్ కూడా ఈ విభాగం ప్రాధాన్యతను వివరించారు. పూర్వ విద్యార్థులు మణికంఠ, భరత్ మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం శ్రమిస్తూ, ఉద్యోగాలతో పాటు స్వయం ఉపాధి అవకాశా లపైనా దృష్టి సారించాలని సూచించారు. సదస్సులో భాగంగా ఆధునిక నిర్మాణ రూపకల్పన సాఫ్ట్‌వేర్, రోవర్ సర్వే పద్ధతులపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నిర్మాణ రంగంలో ఆధునిక సవాళ్లపై ప్రదర్శనలు, పోస్టర్ ప్రదర్శనలు, వివిధ సాంకేతిక పోటీలు ఏర్పాటు చేశారు. వివిధ ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండుగగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

## మీనాక్షి దేవి అలంకారంలో వాసవి అమ్మవారు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని అమ్మవారి శాలలో దేవీ నవరాత్రి ఉత్సవాలు కనుల పండుగగా నిర్వహిస్తున్న తరుణంలో మీనాక్షి దేవి అలంకారంలో వాసవి అమ్మవారు భక్తులకు సోమవారం దర్శనం ఇచ్చారు. దసరా ఉత్సవాలలో భాగంగా ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం అమ్మవారి శాలలో రెండవ రోజు ఆలయ ప్రధాన అర్చకులు నవీన్ శర్మ , ఓలమయ్య ఆధ్వర్యంలో, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు శ్రీనివాసులు , ఉభయదారు ల పర్యవేక్షణలో ఉదయం అభిషేకం మహా మంగళహారతి అనంతరం ఉభేదారులచే గణపతి ఆవాహిత కోణాలు ధన్వంతరి హోమం మీనాక్షి హోమం తదితర విశేష పూజలు కొనసాగాయి. అనంతరం సాయంకాల సమయాన వాసవి అమ్మవారు మీనాక్షి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వగా భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని తమ మొ క్కులను చెల్లించుకున్నారు. తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ పది రోజులు పాటు నిర్వహించే ఈ కార్యక్రమాలలో వాసవి అమ్మవారు వివిధ అలంకారంలో దర్శనమిచ్చునని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆశించారు. ఈ సందర్భంగా హాజరైనటువంటి భక్తజనానికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు అనుబంధ సంఘాల సభ్యులు , భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

## - శ్రీ గజలక్ష్మి దేవిగా దర్శనమిచ్చిన శ్రీ వాసవి మాత..

### - ప్రత్యేక పూజలు, మహిళల కోలాట ప్రదర్శన



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని 122 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు రెండో రోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని శ్రీ గజలక్ష్మి దేవిగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఉదయం ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో మంగళవాయిద్యాల నడుమ వేదమంత్రోచ్చారణతో వాసవి మాతకు పంచామృతాభిషేకం, నివేదన, మంత్రపుష్పం, మహామంగళహారతి తదితర విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీ గజలక్ష్మి అలంకరణలో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి తరలివచ్చారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. శ్రీ వాసవి కల్యాణ మండపంలో శ్రీ వాసవి కోలాట బృందానికి చెందిన మహిళలు కోలాట ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, పాలకవర్గ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి కల్యాణ మండపం, అవోపా, ఆర్యవైశ్య మహిళా మండలి, అవోపా మహిళా విభాగం ప్రతినిధులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సంఘం ఆరోపణలపై సుప్రీంకోర్టు విచారణ జరపాలి మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జునరెడ్డి



ప్రజాభూమి పోరుమామిళ్ల : ఎన్నికల సంఘం ఆరోపణలపై సుప్రీంకోర్టు విచారణ జరపాలని మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఎస్.ఆర్.ఐ ప్రక్రియలో భాగంగా దేశవ్యాప్తంగా. 13 కోట్ల ఓట్ల తొలగింపు జరిగాయని. దీనికి వ్యతిరేకంగా విపక్ష పార్టీలన్నీ మరియు కాక్రోస్ జనతా పార్టీ . కాంగ్రెస్ పార్టీ. దేశవ్యాప్తంగా చేస్తున్నటువంటి ఆందోళన కార్యక్రమాలు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ రాజీనామా చేయాలని. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఉద్యమం చేస్తున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మన భారతదేశం. అగ్రరాజ్యాల సరసన నిలుస్తున్న .మన దేశంపై. పాకిస్తాన్. చైనా. అమెరికా. అస్థిరపరిచే దానికి. కుట్రలు చేస్తున్నారని. ఈ ఉద్యమంలో వారు కూడా చేరే అవకాశం ఉన్నదని. కావున జ్ఞానేశ్వర్ కుమార్ వెంటనే స్వచ్ఛందంగా తన పదవికి రాజీనామా చేసి దేశ శాంతి భద్రతలను కాపాడాలని. ఇప్పటి ఎలక్షన్ కమిటీని రద్దు పరచి.గతంలో ఉన్నట్టు . త్రిశుబ్య కమిటీని ఏర్పాటు చేసి వారి ద్వారా కొత్తగా ఎలక్షన్ కమిటీని ఏర్పాటు చేయాలని. అలాగే 2024లో ఆంధ్రప్రదేశ్లో జరిగిన ఎన్నికలపై ముఖేష్ కుమార్ ఇచ్చినటువంటి రిపోర్టు అంతా మాయగా. గోల్మాల్ గా ఉందని .సాయంత్రం ఐదు గంటల నుండి తెల్లవారుజామున రెండు గంటల వరకు మొత్తం 51. 83249 లక్షల ఓట్లు ఎలా పోలయ్యాయి దానికి సంబంధించిన సీసీ కెమెరాలు బయటపెట్టాలని . వారం రోజుల్లోనే ఓటర్ స్లిప్పులను.కాల్చి వేయడం జరిగిందని. ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన డేటానే పరకాల ప్రభాకర్ బయట పెట్టారని ఒక ఓటు వేయడానికి మూడు నిమిషాల పైగా పడుతుందని. అలాంటిది 20 సెకండ్లలో ఓట్లు ఎలా చేస్తారని. ప్రభాకర్ ప్రశ్నిస్తున్నారు. సాయంత్రం ఐదు గంటల నుంచి రెండు గంటల వరకు జరిగిన ఓటర్ల సీ. సి.కెమెరాలను బయటపెట్టాలని. స్ట్రాంగ్ రూముల్లో ఉన్న ఈవీఎంలకు 100% చార్జింగ్ ఎలా పెరుగుతుందని. కావున ఎలక్షన్ కమిషన్ .పై ఆరోపణలకు తప్పక సమాధానం చెప్పాలని లేకపోతే. ఎలక్షన్ కమిషన్ పై నమ్మకం పోతుంద ని. దీనిపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని విచారణ జరిపి న్యాయం చేయాలని. లేని పక్షంలో ప్రజా ఉద్యమం తప్పదని నాగార్జునరెడ్డి అన్నారు.

# ఒంటిమిట్ట కోదండరాముడిని దర్శించుకున్న మార్కెట్ చైర్మన్ విశ్వనాథ నాయుడు

## - కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి దర్శనం..

## - ఆలయ శిల్పకళా వైభవంపై ప్రశంసలు



ప్రజాభూమి, ఒంటిమిట్ట: రెండో భద్రాద్రిగా ప్రసిద్ధిగాంచిన ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారిని సోమవారం వెంకటగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పునుగోటి విశ్వనాథం నాయుడు (మురుగన్), ఆయన సోదరుడు రిటైర్డ్ హెడ్‌మాస్టర్ పునుగోటి సుబ్రమణ్యం నాయుడు తమ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక అర్చనలు నిర్వహించి, తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం మురుగన్ మాట్లాడుతూ, కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. స్వామివారి ఉచిత అన్నప్రసాదాన్ని స్వీకరించినట్లు తెలిపారు. ఒంటిమిట్ట ఆలయ పరిసరాల్లోని ఆధ్యాత్మిక వాతావరణం, అద్భుతమైన శిల్పకళా నైపుణ్యం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయని కొనియాడారు. ఇలాంటి చారిత్రక, ఆధ్యాత్మిక క్షేత్రాన్ని దర్శించుకోవడం మరపురాని అనుభూతి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పునుగోటి సుబ్రమణ్యం నాయుడు కుటుంబ సభ్యులతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం యువజన విభాగం కార్యదర్శి అవ్వారు రవిశంకర్, మాజీ వార్డు సభ్యుడు సామల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# రాజరాజేశ్వరి అలంకారంలో దర్శనమిచ్చిన వాసవి కన్యకా పరమేశ్వరి దేవి

## - మాధవరం-1లో భక్తిశ్రద్ధలతో శరన్నవరాత్రి వేడుకలు



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు సోమవారం అమ్మవారు రాజరాజేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి తరలివచ్చి, భక్తిపారవశ్యంతో పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రుల సందర్భంగా ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# పెన్నా నదిలో యంత్రాలతో ఇసుక తవ్వితే కేసులు

## -: తహసీల్దార్ హెచ్చరిక



ప్రజాభూమి, సిద్ధవటం: పెన్నా నది పరివాహక ప్రాంతాల్లో యంత్రాలతో ఇసుక తవ్వకాలు చేపడితే కేసులు నమోదు చేసి, యంత్రాలను సీజ్ చేస్తామని సిద్ధవటం మండల తహసీల్దార్ విజయ్ కుమార్ హెచ్చరించారు. సోమవారం సిద్ధవటం రెవెన్యూ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, పెన్నా నది నుంచి జేసీబీలు, డోజర్ల సాయంతో ఇసుక తవ్వి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నట్లు ఫిర్యాదులు అందాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం గృహ అవసరాల కోసమే ఉచిత ఇసుకను వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఇసుకను కూలీలతోనే లోడింగ్ చేయాలని, యంత్రాలను ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి, ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మ అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీ కామాక్షమ్మ



ప్రజాభూమి, సిద్ధవటం: కడప--చెన్నై జాతీయ రహదారిపై కనుమలోపల్లె సమీపంలోని శ్రీ కామాక్షమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం అమ్మవారు కనకదుర్గమ్మ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి విఘ్నేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారి మూలవిరాట్‌కు గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ ధర్మకర్త వెంకటరమణ మాట్లాడుతూ శరన్నవరాత్రుల్లో ప్రతిరోజూ అమ్మవారు వివిధ అలంకారాల్లో భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాభూమి



మంగళవారం 13 అక్టోబరు 2026

# నాయుడుపేట ప్రెస్ క్లబ్‌లో కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింత మోహన్ మీడియా సమావేశం

- దుగరాజపట్నం ఓడరేవు నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలి.. కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింత మోహన్
- పెరిగిపోయిన ధరలతో అల్లాడుతున్న ప్రజలు - కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు
- ప్రభుత్వాల ఏర్పాటులో, పతనంలో జర్నలిస్టులదే కీలక పాత్ర.. కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్

ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట

నాయుడుపేట ప్రెస్ క్లబ్‌లో కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ చింత మోహన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన స్థానిక అభివృద్ధి, జాతీయ రాజకీయాలు, చారిత్రక అంశాలపై పలు కీలక ప్రకటనలు చేశారు. దుగరాజపట్నం పోర్టు నిర్మాణం: గూడూరు, నాయుడుపేట, సూళ్లూరుపేట ప్రాంతాలు మహా పట్టణాలుగా అభివృద్ధి చెందాలంటే దుగరాజపట్నం ఓడరేవు పోర్టు నిర్మాణ పనులు తక్షణమే ప్రారంభించాలని డాక్టర్ చింత మోహన్ డిమాండ్ చేశారు. మన్మోహన్ సింగ్ హయాంలో తాను ఈ పోర్టును తీసుకువస్తే, నాటి పరిస్థితుల్లో దానిని వ్యతిరేకించారని గుర్తుచేశారు. ఈ ఓడరేవు అందుబాటులోకి వస్తే వేలాది పరిశ్రమలు వచ్చి యువతకు భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు..దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రరూపం దాల్చిందని, గతంలో కాంగ్రెస్ హయాంలో కిలో బియ్యం రూ. 20 ఉంటే, నేడు ఆ ధర రూ. 80కి ఎగబాకిందని ఆవేదన వ్యక్తం




చేశారు.కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు రూ. 16.5 లక్షల కోట్లకు పైగా రుణాలు మాఫీ చేసిందని, కానీ కష్టాల్లో ఉన్న రైతులను, పేదలను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.తిరుపతి సమీపంలోని తిరుచానూరు హిందూ దేవాలయంలోకి దళితుల ప్రవేశానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న చారిత్రక సందర్భాన్ని ఆయన ప్రస్తావించారు. మహాత్మా గాంధీ హయాంలో జరిగిన ఈ చారిత్రక సంఘటనను పురస్కరించుకుని అక్టోబర్ 13న పెద్దఎత్తున బహిరంగ సభను నిర్వహించనున్నట్లు చింత మోహన్ వెల్లడించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాడి వెంకటయ్య చందనముడి శివ తదితరులు పాల్గొన్నారు.

## కాటంరెడ్డి పవిత్ర రెడ్డి బియ్యపు శ్రీభవాని దీక్షా మాల ధరించారు



ప్రజాభూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

దేవీ నవరాత్రుల శుభ సందర్భంగా కనకచలంపై వెలసిన శ్రీ దుర్గమ్మ తల్లి సన్నిధానంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె కాటంరెడ్డి పవిత్ర రెడ్డి బియ్యపు శ్రీభవాని దీక్షా మాల ధరించారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం దీక్ష మాల ధరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ బోర్డు సభ్యులు మున్నా రాయల్, జయ శ్యామ్ రాయల్, కంచి గురవయ్య,అప్పిని సుధాకర్, మైలాపూర్ లోకేష్,కార్తీక్ యాదవ్, మహమ్మద్, ఆనంద్,మునీర్, సూర్య, రవి పాల్గొన్నారు.

## చంద్రగిరి నూతన సీఐగా టీ.వీ. సత్యనారాయణ బాధ్యతల స్వీకరణ..!



ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:

చంద్రగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నియమితులైన టీ.వీ. సత్యనారాయణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఆయన భాకరాపేట సీఐగా విధులు నిర్వహించారు. ఇటీవల తిరుపతి జిల్లాలో పలువురు సీఐలను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయగా, చంద్రగిరి సీఐగా పనిచేస్తున్న సురేష్‌ను వీఆర్‌కు బదిలీ చేశారు. ఆయన స్థానంలో సత్యనారాయణను నియమించారు. బదిలీ ఉత్తర్వుల మేరకు చంద్రగిరి పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణ మాట్లాడుతూ ఇకపై సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు ప్రాధాన్యత కల్పిస్తానని తెలిపారు.

## రోడ్డు భద్రతకు ఆటో, ట్యాక్సీ డ్రైవర్లు కట్టుబడి ఉండాలి ప్రయాణికుల పట్ల గౌరవం, డ్రైవర్లు క్రమశిక్షణ తో మెలగాలి



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంటలో తిరుపతి జిల్లా రవాణా శాఖ అధికారులు డిటిఓ మురళీ మోహన్ ఆర్టీవో సుబ్రహ్మణ్యం ఎంబిఓ స్వర్ణ లత రేణిగుంట ఆటో, ట్యాక్సీ డ్రైవర్లతో రోడ్డు భద్రత, ప్రయాణికుల పట్ల గౌరవం, డ్రైవర్ల క్రమశిక్షణ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవాణా శాఖ అధికారులు మాట్లాడుతూ ఆటో, ట్యాక్సీ డ్రైవర్లు రోడ్డు భద్రతా నిబంధనలను తప్పనిసరిగాపాటించని సూచించారు. వాహనం నడిపే సమయంలో వేగ నియంత్రణ పాటిస్తూ, ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి, ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రయాణికులతో మర్యాదగా, గౌరవంగా వ్యవహరించాలని, వాహనాల్లో అధిక సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించుకోవడం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం వంటి చర్యలకు దూరంగా ఉండాలనిసూచించారు. ఆటో, ట్యాక్సీ డ్రైవర్లు కూడా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు డ్రైవర్లు ప్రతిరోజూ ప్రజలకు రవాణా సేవలు అందిస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని, అందువల్ల అధికారులు డ్రైవర్లతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రోడ్డు భద్రత అనేది అధికారులు, డ్రైవర్లు, ప్రయాణికులు అందరి బాధ్యత అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా రవాణా శాఖ అధికారులు, రేణిగుంట పోలీస్ అధికారులు సిఐటియు నాయకులు వాసు సెల్వరాజు రేణిగుంట రైల్వేటేషన్ వరసిద్ధి వినాయక టాక్సీ యూనియన్ నాయకులు మీర్జావల్లి. వాసు.సుధా వరసిద్ధి వినాయక ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులు మహేష్. పి వాసు. సాయిబాబా ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు వెంకటేష్ శ్రీనివాస ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులు రావణ చత్రపతి శివాజీ మహారాజ్ ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు దాము మదర్ తెరిసా ఆటో యూనియన్ నాయకులు వీరబాబు బాలాజీ నాగరాజు. ఆటో, ట్యాక్సీ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో జనసేన సత్తా చాటుతాం -సమన్వయకర్త సత్రవాడ ప్రవీణ్



ప్రజాభూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

రానున్న స్థానిక ఎన్నికల్లో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జనసేన పార్టీ సత్తా చాటేలా ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని ఆ పార్టీ నియోజకవర్గ స్థానిక ఎన్నికల కో-ఆర్డినేషన్ కమిటీ సమన్వయకర్త సత్రవాడ ప్రవీణ్ పిలుపునిచ్చారు. పార్టీ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేసి స్థానిక ఎన్నికల్లో జనసేన అభ్యర్థులను విజయపథంలో నడిపిస్తామని ఆయన స్పష్టం చేశారు. శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గ స్థానిక ఎన్నికల కో-ఆర్డినేషన్ కమిటీ సమన్వయకర్తగా తనను నియమించినందుకు జనసేన పార్టీ అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు సత్రవాడ ప్రవీణ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా బాధ్యతతో పనిచేస్తానన్నారు. తనతో పాటు సమన్వయకర్తలుగా నియమితులైన కోట్టె సాయి ప్రసాద్, దండి నరేంద్రతో పాటు నిర్వాహక దళ్, సపోర్ట్ టీమ్ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని జనసేన సీనియర్ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు సమష్టిగా పనిచేస్తే స్థానిక ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. పార్టీ శ్రేణులంతా ఐకమత్యంతో క్షేత్రస్థాయిలో పనిచేసి జనసేన అభ్యర్థులను అత్యధిక స్థానాల్లో గెలిపించి ఆ విజయాన్ని పవన్‌కల్యాణ్‌కు కానుకగా అందించాలన్నదే లక్ష్యమని సత్రవాడ ప్రవీణ్ పేర్కొన్నారు. స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని గ్రామ, మండల స్థాయిలో పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతామని తెలిపారు.

## తిరుపతి కలెక్టర్ రేట్లో నూతన సైనిక సంక్షేమ కార్యాలయాన్నిప్రారంభించిన సత్య ప్రసాద్



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి కలెక్టరేట్ కార్యాలయంలోజిల్లా సైనిక సంక్షేమ శాఖ కార్యాలయాన్ని సత్య ప్రసాద్, సంచాలకులు, సైనిక సంక్షేమ శాఖ, విజయవాడ వారిచే ప్రారంభించబడినది. ప్రస్తుతం తిరుపతి జిల్లాలో 8,000 మంది మాజీ సైనికులు ఉన్న కారణంగా తిరుపతిలో కొత్త కార్యాలయం ప్రారంభించారు. దేశభద్రతకు, దేశానికి సేవ చేసిన మాజీ సైనికుల సంక్షేమశీ దృష్టిలో పెట్టుకుని కలెక్టర్ సహకారంతో సోమవారంరోజు కొత్త కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు తిరుపతిలో ఉన్న మాజీ సైనికులు వారిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబ సభ్యులు మరియు వితంతువులు ఈయొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి కె.వి రాఘవులు కోరారు. ఈ కార్యక్రమంలో సంచాలకుల సైనిక సంక్షేమ శాఖ విజయవాడ వారి కార్యాలయంలో పనిచేస్తున్న అసిస్టెంట్ డైరెక్టర్ బాలాజీ అనంతపురం జిల్లా సైనిక సంక్షేమ అధికారి, చిత్తూరు జిల్లా కార్యాలయ సిబ్బంది, తిరుపతి జిల్లా మాజీ సైనికుల అధ్యక్షులు ఆనంద రెడ్డి,మనోహర్ రెడ్డి, మాజీ సైనిక సభ్యులు, మరియు వితంతువులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ అనుసంధానగా మూడు రోడ్లకు 3.6 కిమీ రూ. 115.23 కోట్లతో శంకుస్థాపన




ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

తుడా పరిధిలోని మరో కీలక 6 మాస్టర్ ప్లాన్ రోడ్లకు రూ. 126.89 కోట్ల నిధులు కేటాయించారు. ట్రాఫిక్ కష్టాలకు శాశ్వత చెక్ పెడుతూ.. ఎన్ హెచ్-71, ఎన్ హెచ్-140 జాతీయ రహదారులను కలిపే 60, 80, 100 అడుగుల విశాల రహదారుల నిర్మాణం చేపడతామన్నారు. ట్రాఫిక్ రద్దీ నివారణ తో పాటు తిరుపతి జిల్లా అభివృద్ధికి పెద్దపీట,ఆధ్యాత్మిక నగరమైన తిరుపతి ని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దడమే లక్ష్యన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ వెంకటేశ్వర్లు , జేసీ ఉ తుడా వీసీ ఆర్. గోవిందరావు , ఎమ్మెల్యేలు పులివర్తి నాని, ఆరణి శ్రీనివాసులు, టీటీడీ సభ్యులు, అధికారులు. ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన తిరుపతి నగర రూపురేఖలను సమూలంగా మార్చేందుకు, భవిష్యత్ తరాల అవసరాలకు తగ్గట్లుగా మౌలిక రవాణా వసతులను మెరుగుపరిచేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతి నగర రూపురేఖలు మార్చేందుకు,పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా రూ. 242.12 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న కీలక మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానం ద్వారా శంకుస్థాపన చేశారు. తిరుపతి కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు , జాయింట్ కలెక్టర్ ఉ తుడా వైస్ ఛైర్మన్ ఆర్. గోవిందరావు , తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు , చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని , తితిదే బోర్డు సభ్యులు, తితిదే ఉన్నతాధికారులు,ఆర్డీవో, తుడా మరియు జిల్లా ఉన్నతాధికారులు తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ డా డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో తిరుపతి నగర భవిష్యత్తు అవసరాలను, పెరుగుతున్న వాహనాల రాకపోకలను దృష్టిలో ఉంచుకుని ఈ మాస్టర్ ప్లాన్ రోడ్లకు రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ఈ రోడ్ల నిర్మాణం వల్ల జాతీయ రహదారు లైన ఎన్ హెచ్-71, ఎన్ హెచ్-140 లతో పాటు నగరంలోని శెట్టిపల్లి, కరకంబాడి,తిరుచానూరు, మంగళం తదితర ప్రాంతాలకు చక్కటి కనెక్టివిటీ ఏర్పడుతుందన్నారు. తిరుపతిలోని ప్రత్యేకమైన, చారిత్రక చెరువులను సమగ్రంగా సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. తుడా ఆధ్వర్యంలో చెరువులను అభివృద్ధి చేస్తూ, పచ్చదనం పెంపొందించి ప్రజలకు ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన వాతావరణం కల్పించేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సీఎం దిశానిర్దేశం చేశారన్నారు. తిరుమల శ్రీవారి దర్శనానికి, తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులతోపాటు, స్థానిక ప్రజలకు ఎక్కడా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళికతో మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణాన్ని శంకుస్థాపనచేసినందుకు ముఖ్యమంత్రి కి యావత్ తిరుపతి జిల్లా ప్రజల పక్షాన ప్రత్యేకధన్యవాదాలు తెలిపారు.

## శ్రీకాళహస్తిలో జనసేనలోకి భారీగా చేరికలు

### పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు కృషి చేస్తా: కోటా లోకేష్



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పలువురు యువకులు జనసేన పార్టీలో చేరారు. శ్రీకాళహస్తి పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు తోట గణేష్ ఆధ్వర్యంలో, జనసేన నాయకుడు కుప్పాల వెంకటేష్ (దుమ్ము రాయల్) సమక్షంలో తొట్టంబేడు మండలం చియ్యవరం గ్రామాని కి చెందిన కోటా లోకేష్ తన మిత్రబృందంతో కలిసి పార్టీలో చేరారు. అనంతరం కోటా లోకేష్ మాట్లాడుతూ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'అడవి తల్లి పల్లె పండుగ 3.0' కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, పల్లెల్లో మౌలిక సదుపాయాల కల్పనకు దోహదపడతాయని అన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు, జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారిలో నరసింహ, కృష్ణప్ప, శివ నాయుడు, ముని,సుబ్బు, నరసింహులు, భాస్కర్, వెంకటేష్, మునిరత్నం, రవి, మునయ్య, శ్రీను తదితరులు ఉన్నారు. వీరికి జనసేన నాయకులు, వీర మహిళలు రాజ్యలక్ష్మి, పుష్ప హృదయపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గరిక సురేష్, ఉదయ్, దినేష్, ఓజీ వంశీ, అశోక్, వాసు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగిరి నియోజకవర్గం జనసేనలో కష్టపడిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు

### -: జనసేన పార్టీ నాయకులుతపసి మురళి రెడ్డి..!




ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

స్థానిక సంస్థల ఎన్నికలకు కోఆర్డినేషన్ కమిటీ కు అవకాశం కల్పించిన పవన్ కళ్యాణ్‌కు జనసేన పార్టీ సీనియర్ నాయకులు తపస్సు మురళి రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో జనసేన జెండా ఎగరవేయడమే మా లక్ష్యం అని,జనసేన పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు, సముచిత స్థానం కల్పిస్తూ ముందుకు తీసుకెళ్తున్న జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి చంద్రగిరి నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసే కార్యకర్తల కృషిని గుర్తించి, వారికి తగిన అవకాశాలు కల్పించడం పవన్ కళ్యాణ్ నాయకత్వానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. ఆయన తమపై ఉంచిన నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయకుండా, జనసేన పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలకు కట్టుబడి పనిచేస్తామని స్పష్టం చేశారు.చంద్రగిరినియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తూ, జనసేన జెండాను విజయగర్వంతో ఎగరవేయడమే తమ ప్రధాన లక్ష్యమని ప్రతిజ్ఞ చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి, ప్రజాసేవకు ప్రాధాన్యతనిస్తూ పార్టీ అభివృద్ధి కోసం ఐకమత్యంతో ముందుకు సాగుతామని తెలిపారు. పవన్ కళ్యాణ్ తమపై ఉంచిన విశ్వాసాన్ని గౌరవిస్తూ, క్రమశిక్షణతో, అంకితభావంతో పార్టీ కోసం పనిచేస్తామని అంతరాత్మ సాక్షిగా ప్రమాణం చేస్తున్నామని పేర్కొన్నారు.

## శ్రీకాళహస్తి నూతన డీఎస్పీ పావని ని మర్యాదపూర్వకంగా కలిసిన సీపీఐ నాయకులు

### శ్రీకాళహస్తి ప్రజా సమస్యలపై డీఎస్పీతో చర్చించిన సీపీఐ నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి సబ్ డివిజన్‌కు నూతనంగా విచ్చేసిన డీఎస్పీ పావని ని సీపీఐ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలో నెలకొన్న పలు ప్రజా సమస్యలపై డీఎస్పీ పావనితో నాయకులు చర్చించారు. పట్టణంలో మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడం, ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడం, శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు తగిన భద్రత కల్పించడం, దేవస్థానంలో దళారీ వ్యవస్థను నిర్మూలించడం వంటి అంశాలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల భద్రత, పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ, భక్తులకు మెరుగైన భద్రతా సదుపాయాల కల్పన తదితర అంశాలపై నాయకులు డీఎస్పీతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ శ్రీకాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షురాలు చారులత, రేణిగుంట మండల కార్యదర్శి వై.ఎస్. మణి, రూరల్ మండల కార్యదర్శి మించల శివకుమార్, పట్టణ కార్యదర్శి రొడ్డా గోపి, తొట్టంబేడు మండల కార్యదర్శి రుద్రపాక శ్రీనివాసులు, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి మునిచందు, ఎస్‌టీయూ నాయకులు గుమ్మడి మురళి, గుండాల బాబు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## తిరుపతిరైతు బజార్‌లో నాణ్యమైన బియ్యం విక్రయ కేంద్రం ప్రారంభం



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

తిరుపతి జిల్లా రైతు బజార్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ (ఏపీ ఎస్ సి ఎస్ సి ఎల్), తిరుపతి జిల్లా ఆధ్వర్యంలో, మార్కెటింగ్ శాఖ సహకారంతో ఏర్పాటు చేసిన నాణ్యమైన బియ్యం విక్రయ కేంద్రాన్ని తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు ఈ ఓ ఈ డి ఆర్. గోవిందరావు, ఐఏఎస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల మేనేజర్, జిల్లా పౌర సరఫరాల అధికారి తదితరులు పాల్గొన్నారు.ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరలు అధికంగా ఉన్న నేపథ్యంలో, ధరల నియంత్రణ చర్యల్లో భాగంగా ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని సరసమైన ధరలకు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. వినియోగదారులపై ధరల భారాన్ని తగ్గించడంతో పాటు, నాణ్యమైన బియ్యాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు రైతు బజార్‌లో ఈ విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

**బియ్యం రకాలు -- విక్రయ ధరల వివరాలు:**

1. బీపీటీ బియ్యం: కిలో ధర రూ.49; 26 కిలోల బ్యాగు ధర రూ.1,274.
2. కేఎన్‌ఎం/ఆర్‌ఎన్‌ఆర్ ( కె ఎన్ ఎం/ఆర్‌ఎన్‌ఆర్) బియ్యం: కిలో ధర రూ.50; 26 కిలోల బ్యాగు ధర రూ.1,300.



విక్రయ కేంద్రం ద్వారా బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు బియ్యం కొనుగోలు చేయాల్సిన పరిస్థితిని తగ్గించి, ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన బియ్యం లభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా నిర్ణీత ధరలకు బియ్యం విక్రయించడం ద్వారా వినియోగదారులకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. కావున, తిరుపతి జిల్లా ప్రజలు రైతు బజార్‌లో ఏర్పాటు చేసిన ఈ నాణ్యమైన బియ్యం విక్రయ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుని, తమ అవసరాలకు అనుగుణంగా బియ్యాన్ని సరసమైన ధరలకు కొనుగోలు చేయాలని జాయింట్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# పాకాల మండలంలో ముస్లిం నేతలు చంద్రగిరి ఎమ్మెల్యే సమక్షంలో టిడిపిలో చేరిక....

## 2029లో,2034 లో కూడా తెలుగుదేశం పార్టీ అధికారంలో కొనసాగుతుంది - చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని..

ప్రజాభూమి ప్రతినిధి, పాకాల: (చంద్రగిరి)

తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, పూరుపేట లోని వైసీపీ ముస్లిం నేతల మునీర్ బాయ్,వర్గీయులతో కలిసి సోమవారంచంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సమక్షంలో భారీగాటీడీపీలోచేరినారు. ముందుగా పాకాలకు విచ్చేసిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి భారీ స్వాగతం పలికారు.పాకాల ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, ఎన్టీఆర్ అమర్ రహే అని నినాదాలు చేశారు.ఎన్టీఆర్ విగ్రహం నుండి పూరుపేట వరకు నడుచు కుంటూ వెళ్తూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించుకుంటూ సభా ప్రాంగణానికి విచ్చేశారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి గజమాలేసి శాలువా కప్పి,మహిళలు హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు.ఎస్. మునీర్ భాయ్ తో సహా 100 మంది ముస్లిం నేతలు ఎస్.ఖాదర్ వల్లి, బేటా, రహంతుల్లా,





జయరాజ్, సాహున్,అబ్దుల్లా, అనిల్, యాసాన్, జావిద్, ముబారక్, బషీర్, రజాక్, ఆఫ్రిద్, యాకూబ్, షబ్బీర్, షేక్, ఆఫ్రిష్, ఢిల్లీ, నాని, ఇనమతుల్లా అహ్మద్ తదితరులకు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆహ్వానించినారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ.. వైసీపీ నాయకులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. నియోజక వర్గంలోని అన్ని గ్రామాల ప్రజలతో కలిసి మెలిసి ఉంటూ అభివృద్ధి వైపు కృషి చేస్తు ముందుకు వెళ్తామని ఎమ్మెల్యే తెలిపారు.2029లో వైసీపీ అధికారంలోకి వస్తే గ్రామాలు వదిలి వెళ్లాల్సి వస్తుందని కొందరు బెదిరింపులకు పాల్పడు తున్నారని విమర్శించారు.మేం తలుచుకుంటే ఇప్పుడే ఊర్లు ఖాళీ అవుతాయి.తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ గల పార్టీ.మీ తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని చెప్పారు.నన్ను చంపాలను కున్నా..వారికి ప్రాణ బిక్ష పెట్టి వదిలేశాను. 2029లో 2034లో కూడా వైసీపీ అధికారంలోకి వచ్చే అవకాశాలు లేవని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి పనిచేసే పార్టీ అని తెలిపారు.ప్రతిపక్ష పార్టీ బెదిరింపుల కు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తనను చంపాలని ప్రయత్నించిన వారిని కూడా ప్రాణభిక్ష పెట్టి వదిలేశానని, రాజకీయాల్లో కక్ష సాధింపు ధోరణి తగదనే సంకేతాలిచ్చారు. పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ,ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే పులివర్తి నాని సూచించారు.కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు,కార్యకర్తలు,ముస్లిం మత పెద్దలు, మహిళలు,పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# వెరిటాస్ సైనిక్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

- ఎన్డీఏ పరీక్షలో మెరిసిన 11 మంది విద్యార్థులు
- తొలి ప్రయత్నంలోనే ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూకి ఎంపిక
- హర్షం వ్యక్తం చేసిన స్కూల్ వ్యవస్థాపకులు శేషారెడ్డి







ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం

వెరిటాస్ సైనిక్ స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇటీవల నిర్వహించిన నేషనల్ డిఫెన్స్ అకాడమీ రాత పరీక్షల్లో స్కూల్‌కు చెందిన 11 మంది విద్యార్థులు ఘన విజయం సాధించి, ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూకి అర్హత సాధించారు. ఈ సందర్భంగా స్కూల్ వ్యవస్థాపకుడు, కార్గిల్ యుద్ధ వీరుడు శేషారెడ్డి ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. సైనిక్ స్కూల్ నుంచి మొత్తం 78 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరవ్వగా, అందులో 11 మంది విద్యార్థులు తమ మొదటి ప్రయత్నంలోనే అర్హత సాధించడం విశేషమన్నారు. క్రమశిక్షణ తో కూడిన శిక్షణ, నైపుణ్యంతో కూడిన బోధన వల్లే విద్యార్థులు ఈ విజయాన్ని సాధించారన్నారు. దేశసేవే పరమావధిగా భారత త్రివిధ దళాల్లో అధికారులుగా చేరేందుకు, భావితరాలను తీర్చిదిద్దడమే సైనిక్ స్కూల్ ముఖ్య లక్ష్యమని దేశానికి ఉపయోగపడే విధంగా విద్యార్థులు రాణించడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు.జాతీయ స్థాయిలో పాఠశాల పేరును నిలబెట్టిన విద్యార్థులను, వారిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను యాజమాన్యం అభినందించారు. కార్యక్రమంలో బి శ్రీకర్ రెడ్డి, బి సందీప్ రెడ్డి, డీన్ ఎయిర్ సిజిహెచ్ ఖాన్, ప్రిన్సిపల్ పిఆర్ఎస్ చక్రవర్తి, వైస్ ప్రిన్సిపల్ నాగార్జున, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి మున్సిపాలిటీలో వార్డుల పునర్విభజనపై అంజూరు తారక శ్రీనివాసులు తీవ్ర అభ్యంతరం

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి పట్టణంలో గతంలో ఉన్న 35 వార్డులను పునర్విభజన చేస్తూ 44 వార్డులుగా పెంచే ప్రక్రియలో, వార్డులను ఇష్టానుసారంగా చల్లాచెదరు చేయడంపై వైఎస్సార్‌సీపీ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు నేతృత్వంలో మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు కలిసి మున్సిపల్ కమిషనర్ కె.వి. కృష్ణారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ వార్డుల పునర్విభజన అత్యంత అశాస్త్రీయంగా, భౌగోళిక పరిస్థితులకు విరుద్ధంగా జరిగిందని ఆరోపించారు. 1వ వార్డు పరిధి వి మం పల్లి, కేమంపల్లి, జైహింద్‌పురం వంటి ప్రాంతాలలో దాదాపు 1,694 ఓట్లు ఉన్నాయని, పరిమితి ప్రకారం (సుమారు 1,650 ఓట్లు) వీటిని పక్కనే ఉన్న 2వ వార్డులో కలిపితే ఏ ఇబ్బందీ ఉండేది కాదని తెలిపారు. కానీ అలా కాకుండా వీటిని తీసుకెళ్లి 42వ వార్డులో, బి.పి. అగ్రహారంలో కలపడం సమంజసం కాదన్నారు. కైలాసగిరి కాలనీ – – తుఫాన్ సెంటర్: కొండ అవతల ఉన్న కైలాసగిరి కాలనీని తుఫాన్ సెంటర్‌తో అనుసంధానం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. విభిన్న మార్గాల విలీనం మద్రాసు రోడ్డులో ఉన్న తంగిడి పాలెంను తీసుకెళ్లి, పిచ్చాటూరు రోడ్డులో ఉన్న రాజీవ్‌నగర్‌తో కలిపి ఒకే వార్డుగా చేయడం ఏమాత్రం తర్కబద్ధం కాదని స్పష్టం చేశారు. ఓటర్లను అయోమయానికి గురిచేసేలా ఒక పాకెట్ ఓట్లను తీసుకెళ్లి ఎక్కడో దూరంగా ఉన్న వార్డుల్లో కలపడం వల్ల ఎవరికి ప్రయోజనమని ఆయన ప్రశ్నించారు. ఆయా వార్డుల స్థానిక నాయకులు, ప్రజలు లేవనెత్తిన అభ్యంతరాలను లిఖితపూర్వకంగా కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. ఈ అభ్యంతరాలన్నింటినీ పరిశీలించి, వార్డుల విభజనను పునఃపరిశీలించి న్యాయబద్ధంగా, ధర్మబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఆర్కాట ముత్తు, మహబూబ్ బాషా, కంట ఉదయ్ కుమార్, పసల సుమతి, వైఎస్సార్ సీపీ నాయకులు చంద్ర రాజు, శ్రీవారి సురేష్, పటాన్ ఫరీద్, గోర, మైనంపాటి మస్తాన్, సాధనమున్న రాయల్, ఆర్కాట్ శంకర్, బాల్ శెట్టి చంద్రశేఖర్, గఫూర్, లీల, ముని కృష్ణారెడ్డి, ఫజల్, షేక్ అస్లాం, ఆశా కిరణ్, ఆరిఫ్, గుణ, ప్రకాష్, పుట్టు హరినాథ్, జూమ్లేష, సాదిక్, గాదిపాకుల కిరణ్, కన్నా, సునీల్, మణికంఠ,బాబాజీ, బషీర్, జిలాని, దేవి, సాగర్ బి, షర్మిల ఠాకూర్, జీవన్లతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# ఏపీ ప్రభుత్వ మున్సిపాలిటీలు డ పంచాయతీలు, చైర్ పర్సన్స్ రిజర్వేషన్ విడుదల

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మున్సిపల్ పరిపాలనా శాఖ విడుదల చేసిన మున్సిపాలిటీలు మరియు నగర పంచాయతీల చైర్‌పర్సన్ల రిజర్వేషన్లకు సంబంధించిన పూర్తి వివరాలు (షెడ్యూల్–×× ప్రకారం) క్రింద ఇవ్వబడ్డాయి:

1. ఎస్టీ (ఎస్టి) కేటగిరీ (మొత్తం: 3)

గూడూరు (ఎన్): 2026 – ఎస్టీ (మహిళ)
ఆళ్లూరు: 2026 – ఎస్టీ (జనరల్)
ఆత్మకూరు (ఖ): 2026 – ఎస్టీ (జనరల్)

2. ఎస్సీ ( ఎస్సీ) కేటగిరీ (మొత్తం: 14)

చింతలపూడి: 2026 – ఎస్సీ (మహిళ)
సూళ్లూరుపేట: 2026 – ఎస్సీ (మహిళ)
కొండపల్లి: 2026 – ఎస్సీ (మహిళ)
నిడదవోలు: 2026 – ఎస్సీ (మహిళ)
ఏలేశ్వరం: 2026 – ఎస్సీ (మహిళ)
గుత్తి : 2026 – ఎస్సీ (మహిళ)
చీరాల: 2026 – ఎస్సీ (మహిళ)
ఉయ్యూరు: 2026 – ఎస్సీ (జనరల్)
సామర్లకోట: 2026 – ఎస్సీ (జనరల్)
పిఠాపురం: 2026 – ఎస్సీ (జనరల్)
నూజివీడు: 2026 – ఎస్సీ (జనరల్)
కుప్పం: 2026 – ఎస్సీ (జనరల్)
పామూరు / పొదిలి : 2026 – ఎస్సీ (జనరల్)
బాపట్ల: 2026 – ఎస్సీ (జనరల్)

3. బీసీ (బీసీ) కేటగిరీ (మొత్తం: 36)

ఆళ్లగడ్డ: 2026 – బీసీ (మహిళ)
సాలూరు: 2026 – బీసీ (మహిళ)
ఇచ్ఛాపురం: 2026 – బీసీ (మహిళ)
నర్సీపట్నం: 2026 – బీసీ (మహిళ)
ఎర్రగుంట్ల: 2026 – బీసీ (మహిళ)
జంగారెడ్డిగూడెం: 2026 – బీసీ (మహిళ)
పాలకొండ: 2026 – బీసీ (మహిళ)
తుని: 2026 – బీసీ (మహిళ)
పాలకొల్లు: 2026 – బీసీ (మహిళ)
కదిరి: 2026 – బీసీ (మహిళ)
పుంగనూరు: 2026 – బీసీ (మహిళ)
రాజంపేట: 2026 – బీసీ (మహిళ)
గుడివాడ: 2026 – బీసీ (మహిళ)
రాజాం: 2026 – బీసీ (మహిళ)
గుంతకల్లు: 2026 – బీసీ (మహిళ)
గూడూరు (కె): 2026 – బీసీ (మహిళ)
నందికొట్కూరు: 2026 – బీసీ (మహిళ)
ముమ్మిడివరం: 2026 – బీసీ (మహిళ)
పిడుగురాళ్ల: 2026 – బీసీ (జనరల్)
పుత్తూరు: 2026 – బీసీ (జనరల్)
బెళతంచర్ల / బేతంచర్ల: 2026 – బీసీ (జనరల్)
రామచంద్రపురం: 2026 – బీసీ (జనరల్)
సత్తెనపల్లి: 2026 – బీసీ (జనరల్)
శ్రీకాళహస్తి: 2026 – బీసీ (జనరల్)
మదనపల్లె: 2026 – బీసీ (జనరల్)
తాడిపత్రి: 2026 – బీసీ (జనరల్)
తిరువూరు: 2026 – బీసీ (జనరల్)
నంద్యాల: 2026 – బీసీ (జనరల్)
హిందూపూర్: 2026 – బీసీ (జనరల్)
మడకశిర: 2026 – బీసీ (జనరల్)
నెల్లిమర్ల: 2026 – బీసీ (జనరల్)
పుట్టపర్తి: 2026 – బీసీ (జనరల్)
పెనుకొండ: 2026 – బీసీ (జనరల్)
రాయచోటి: 2026 – బీసీ (జనరల్)
తాడిగడప: 2026 – బీసీ (జనరల్)
బి.కొత్తకోట: 2026 – బీసీ (జనరల్)

4. మహిళలు – జనరల్ (మొత్తం: 27)

కనిగిరి: 2026 – మహిళ (జనరల్)
కమలాపురం: 2026 – మహిళ (జనరల్)
కొవ్వూరు: 2026 – మహిళ (జనరల్)
వెంకటగిరి: 2026 – మహిళ (జనరల్)
బుచ్చిరెడ్డిపాలెం: 2026 – మహిళ (జనరల్)
యలమంచిలి: 2026 – మహిళ (జనరల్)
కల్యాణదుర్గం: 2026 – మహిళ (జనరల్)
ఆత్మకూరు (ఎన్): 2026 – మహిళ (జనరల్)
నరసాపురం: 2026 – మహిళ (జనరల్)
పాలస కాశీబుగ్గ: 2026 – మహిళ (జనరల్)
పెడన: 2026 – మహిళ (జనరల్)
పలమనేరు: 2026 – మహిళ (జనరల్)
జమ్మలమడుగు: 2026 – మహిళ (జనరల్)
అకివీడు: 2026 – మహిళ (జనరల్)
పొన్నూరు: 2026 – మహిళ (జనరల్)
భీమవరం: 2026 – మహిళ (జనరల్)
చికలూరిపేట / చిలకలూరిపేట: 2026 – మహిళ (జనరల్)
జగ్గయ్యపేట: 2026 – మహిళ (జనరల్)
ఆమదాలవలస: 2026 – మహిళ (జనరల్)
మాచర్ల: 2026 – మహిళ (జనరల్)
ఆదోని: 2026 – మహిళ (జనరల్)
నాయుడుపేట: 2026 – మహిళ (జనరల్)
డోన్: 2026 – మహిళ (జనరల్)
బొబ్బిలి: 2026 – మహిళ (జనరల్)
రేపల్లె: 2026 – మహిళ (జనరల్)
పార్వతీపురం: 2026 – మహిళ (జనరల్)
పులివెందుల: 2026 – మహిళ (జనరల్)

5. అన్‌రిజర్వ్‌డ్ / జనరల్ (మొత్తం: 26)

తాడేపల్లిగూడెం / తణుకు: తణుకు, తేనాలి, గురజాల, తాడేపల్లిగూడెం, అమలాపురం, ఎమ్మిగనూరు, కావలి, ప్రొద్దుటూరు, నందిగామ, కందుకూరు, మండపేట, దాచేపల్లి, నగరి, చిమటకూర్తి / చీమకుర్తి, రాయదుర్గం, గిద్దలూరు, వినుకొండ, గొల్లప్రోలు, అద్దంకి, పెద్దాపురం, ధర్మవరం, బద్వేల్, దర్శి, మార్కాపురం, మైదుకూరు, నరసరావుపేట మొదలైనవి (అన్‌రిజర్వ్‌డ్ ) జాబితాలో ఉన్నాయి.

## జనసేన పార్టీ ఎన్నికల సమన్వయకర్తగా దాసరి రవిశంకర్ - అన్ని స్థానాల్లో విజయం సాధిస్తామని ధీమా

ప్రజాభూమి, వేంపల్లె



జనసేన పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల కమిటీలను పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రకటించారు. రాష్ట్రంలోని 26 పార్లమెంటు, 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి కమిటీలను ప్రకటించగా, పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయకర్తగా దాసరి రవిశంకర్‌ను నియమించారు. తనకు ఈ బాధ్యతలు అప్పగించిన జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు దాసరి రవిశంకర్ కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తానని తెలిపారు. పులివెందుల నియోజకవర్గంలో జనసేన పార్టీ పోటీ చేసే అన్ని స్థానాల్లో విజయం సాధించి, ఆ గెలుపును పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కు బహుమతిగా అందిస్తామని దాసరి రవిశంకర్ ధీమా వ్యక్తం చేశారు.

## తెదేపా మంగళగిరి కేంద్ర ప్రాంతీయ కార్యాలయంలో శిక్షణ తరగతుల్లో యూనిట్ ఇన్చార్జిలు

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్





శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో మంగళగిరిలోని తెలుగు దేశం పార్టీ కేంద్ర ప్రాంతీయ కార్యాలయంలో సోమవారం శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న యూనిట్ ఇంచార్జ్‌లు మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో సోమవారం మంగళవారం రెండు రోజులు నిర్వహించు యూనిట్ స్థాయి శిక్షణ తరగతులకు శ్రీకాళహస్తి కి చెందిన యూనిట్ ఇన్చార్జులు నెమళ్లూరు బుజ్జి, రామకృష్ణ యాదవ్, ముని రాజా యాదవ్, ఆర్ముగం, మందల రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జిల యొక్క విధులు,, బాధ్యతల గురించి చక్కగా వివరించారు అలాగే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడానికి ప్రజలతో మమేకమవడానికి ఎలాంటి లక్షణాలు కలిగి ఉండాలో వాటి గురించి చక్కగా వివరించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అలాగే జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దిశ నిర్దేశంలో 2029 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి అవలంబించాల్సిన కార్యాచరణలను అలాగే రాబోయే స్థానిక సంస్థల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి ఔనమ్మించాల్సిన చర్యలను ఈ శిక్షణా తరగతుల్లో వివరించడం జరిగింది. శిక్షణా తరగతులు తమ రాజకీయ జీవితానికి ఎంతో ఉపయోగపడ్డాయని ఇదే స్ఫూర్తితో నాయకత్వ లక్షణాలతో ప్రజలకు మరింత సేవ చేయడానికి అవకాశం ఉంటుందని శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న యూనిట్ ఇన్చార్జులు అభిప్రాయపడ్డారు.

# వైభవంగా వరుణ యాగం

**జీవకోటి ప్రాణాధారం కోసం మూడు రోజుల పాటు నిరంతర యజ్ఞ, యాగాలు**
**–ప్రాణాయోగఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీ కైలాస గురూజీ ఆధ్వర్యంలో నిర్వహణ**
**–వర్షాలు సమృద్ధిగా కురవాలని ప్రత్యేక పూజలు**

ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం





రామచంద్రాపురం మండలంలోని ప్రసిద్ధ ప్రాణ యోగ ఆశ్రమంలో 'వరుణ యాగం' ఆదివారం అత్యంత వైభవంగా, వేదమంత్రోచ్చారణల నడుమ కన్నులపండుగగా ప్రారంభమైంది. జీవకోటి ప్రాణాధారం , ప్రజా క్షేమాన్ని కాంక్షిస్తూ ప్రాణ యోగ ఆశ్రమ వ్యవస్థాపకులు, పీఠాధిపతులు శ్రీ కైలాసీ మహరాజ్ దివ్య సమక్షంలో ఈ దివ్య క్రతువును శ్రద్ధాభక్తులతో నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణలతో సమృద్ధిగా వర్షాలు కురిసి, జలాశయాలు జలకళతో తొలకరించాలని, పచ్చని పంటలతో రైతన్నల ఇళ్ళు సిరిసంపదలతో తులతూగాలనే సంకల్పంతో మూడు రోజుల పాటు ఈ యజ్ఞ యాగ క్రతువులను నిరంతరాయంగా నిర్వహించినట్లు పీఠాధిపతులు కైలాస గురూజీ తెలిపారు. యజ్ఞశాలలో ఏర్పాటు చేసిన హోమ గుండాల్లో వేద పండితులు శాస్త్రోక్తంగా సుగంధ ద్రవ్యాలు, మూలికలు, నెయ్యితో హవిస్సులు అర్పిస్తూ వరుణ దేవుడిని ప్రసన్నం చేసుకునేలా విశేష హోమాలు జరిపించారు. ప్రత్యేక నవగ్రహ పూజలు, రుద్రాభిషేకాలు, శ్రీ వరుణ దేవునికి సహస్ర నామార్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ప్రతినిధులు, వేద పండితులు, పరిసర ప్రాంతాలలో ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అత్యంత నిరుపేదలను గుర్తించండి

## -ఏపియం మునెయ్య

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ




తిరుపతి జిల్లా బుచ్చి నాయుడు కండ్రిగ వెలుగు కార్యాలయం నందు విఓ లీడర్లు కు మరియు విఓఏ లకు జీరో పావర్టీ మిషన్ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపియం మునెయ్య మాట్లాడుతూ ప్రణాళిక సంఘం ద్వారా స్వర్ణ గ్రామం వారీగా జాబితా లు ఇవ్వడం జరుగుతుంది. ఈ సమాచారము వచ్చిన తరువాత 25లోపు స్వర్ణ గ్రామం వారీగా గ్రామ సమాఖ్య ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి ప్రణాళిక సంఘం వారు ఇచ్చిన మార్గదర్శకాలు ప్రకారం అర్హులు ను గుర్తించి వారి వివరాలు 25వ తేది నుండి నవంబర్ 5 వరకు పంచాయతీ లో ప్రదర్శించి దీని పై అభ్యంతరాలు స్వీకరించి తదనంతరం వాటిని పరిశీలించి తుది జాబితా తయారు చేసి నవంబర్ 6వ తేది నుండి 15వ తేది లోపు గ్రామ సమాఖ్య ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి తీర్మానము చేసి ఆ జాబితా ప్రకారం అర్హులు వివరాలు అనర్హులు వివరాలు నవంబర్ 16వ తేది నుండి 25వ తేది లోపు విఓఏ లకు ఇచ్చిన జీరో పావర్టీ మిషన్ యాప్ వివరాలు 100శాతం నమోదు చేయాలని తెలియ చేశారు. కార్యక్రమంలో సిసి లు పయని, జీవ, వెంకటరత్నం, అకౌంటెంట్ హిమగిరిజ, యం.యస్.లీడర్లు శ్వేత, భారతి, లావణ్య, సంఘమిత్ర లు, గ్రామ సమాఖ్య లీడర్లు పాల్గొన్నారు

# పూడి గిరిజనులకు న్యాయం చేయండి

ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు




తమ హక్కుగా ఉన్న భూముల కోసం పెత్తందారులకు ఎదురొడ్డి పోరాడుతున్న గిరిజనులకు న్యాయం చేయాలని ఏపీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి హరినాథ్ విజ్ఞప్తి చేశారు. పూడి గిరిజనులతో కలిసి ఏకలవ్య ఎరుకుల సంక్షేమ సంఘం, ఏపీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం తొట్టంబేడు తహశీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ముఖ్య అతిధిగా హరినాథ్ హాజరయ్యారు. కేవీపీఎస్ నాయకులు అంగేరి పుల్లయ్య, గంధం మణి, పెనగడం గురవయ్య మద్దతు పలికారు. ఈ సందర్భంగా హరినాథ్ మాట్లాడుతూ పూడి రెవెన్యూలోని సర్వే నెం.143 నుంచి 150 వరకు 2.79 ఎకరాల భూమిని తాత ముత్తాతల కాలం నుంచి అక్కడి గిరిజనులు వారసత్వంగా సాగుచేసుకుంటున్నారని గుర్తు చేశారు. అయితే పూడి గ్రామానికి చెందిన అగ్ర కుల పెత్తందారులు ఆ భూముల్లోకి గిరిజనులు పోనీకుండా అడ్డుకుంటున్నారని వాపోయారు. ఎదురుతిరిగితే దౌర్జన్యాలు, దాడులకు తెగబడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయం ఎదుట రిలే దీక్షలు చేపట్టగా ఆర్డీవో స్పందించి గిరిజనులకు భూములు స్వాధీనం చేయాలని తొట్టంబేడు తహశీల్దార్ ను ఆదేశించినట్లు గుర్తు చేశారు. అయితే తొట్టంబేడు రెవెన్యూ అధికారులు భూములు స్వాధీనపరచకుండా కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకుంటే ఆమరణ నిరాహార దీక్షకు పూనుకుంటామని హెచ్చరించారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 10
మంగళవారం 13 అక్టోబరు 2026

# నాయుడుపేట మున్సిపల్ పీఠంపై పొలిటికల్ ఫైట్!....

- 32 వార్డుల పంపకాలే కీలకం.. కూటమి, వైకాపాలో రాజకీయ వేడి!
- చైర్‌పర్సన్ అభ్యర్థి ఎవరు? వార్డుల సర్దుబాటు ఎలా....?
- ఆశావహుల లెక్కలు.. పార్టీల వ్యూహాలపై పట్టణంలో ఆసక్తికర చర్చ....!




ప్రజాభూమి ప్రతినిధి తడుకు చందు నాయుడుపేట.

నాయుడుపేట మున్సిపాలిటీ రాజకీయాలు కీలక దశకు చేరుకుంటున్నాయి. మొత్తం 32 వార్డులతో ఉన్న మున్సిపాలిటీలో చైర్‌పర్సన్ పీఠాన్ని దక్కించుకోవడంతో పాటు, వార్డుల వారీగా బలమైన అభ్యర్థులను రంగంలోకి దించడంపై ప్రధాన రాజకీయ పార్టీలు దృష్టి సారించాల్సిన పరిస్థితి నెలకొంది.

**32 వార్డుల పంపకంపై ఉత్కంఠ!**

తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమిలో వార్డుల పంపకం ఎలా ఉండనుంది? ఏ పార్టీ ఎన్ని వార్డుల్లో పోటీ చేయనుంది? స్థానికంగా బలమున్న నాయకులకు ఏయే వార్డుల్లో అవకాశం కల్పిస్తారు? అనే అంశాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. మరోవైపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సైతం 32 వార్డుల్లో అభ్యర్థుల ఎంపిక, స్థానిక నాయకుల సమన్వయంపై దృష్టి సారించాల్సి ఉంది. మధ్యవార్డుల పంపకానికి సంబం ధించి అధికారిక వివరాలునిర్ధారణ కావాల్సి ఉంది.

**చైర్‌పర్సన్ అభ్యర్థి ఎంపికే కీలకం!**

మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి మహిళా రిజర్వేషన్ నేపథ్యంలో ప్రధాన పార్టీల నుంచి ఎవరికి అవకాశం దక్కుతుందన్నది చర్చనీయాంశంగా మారింది. అభ్యర్థి ఎంపికతో పాటు వార్డు స్థాయిలో పార్టీ నాయకుల మధ్య సమన్వయం, ఆశావహులకు అవకాశాల కల్పన కూడా కీలకంగా మారనున్నాయి.

**కూటమిలో సర్దుబాట్లు.. వైకాపాలో అభ్యర్థుల వేట!**

కూటమి పార్టీల మధ్య వార్డుల పంపకం, ఆశావహుల సంఖ్య, స్థానిక నాయకుల అభిప్రాయాలు అభ్యర్థుల ఎంపికలో ప్రాధాన్యం సంతరించుకోనున్నాయి. వైకాపా కూడా వార్డుల వారీగా అభ్యర్థులను ఖరారు చేసే విషయంలో ఎలాంటి వ్యూహాన్ని అనుసరిస్తుందన్నది ఆసక్తిని రేకెత్తిస్తోంది. అధికారిక ప్రకటనలు వెలువడే వరకు పార్టీల అంచనాలు, ఆశావహుల ప్రయత్నాలు రాజకీయ చర్చలకు కేంద్రంగా నిలవనున్నాయి.

**32 వార్డులు.. ఒక మున్సిపల్ పీఠం..**

**పార్టీలకు కీలక పరీక్ష!**

నాయుడుపేట మున్సిపల్ ఎన్నికల్లో వార్డుల పంపకం, అభ్యర్థుల ఎంపిక, చైర్‌పర్సన్ అభ్యర్థి నిర్ణయం పరస్పరం ముడిపడిన అంశాలుగా మారనున్నాయి. ఈ మూడు అంశాలపై పార్టీల నాయకత్వాలు తీసుకునే నిర్ణయాలు ఎన్నికల సన్నాహాల్లో కీలకంగా ఉండనున్నాయి. అధికారిక వార్డుల పంపకం, అభ్యర్థుల జాబితాలు వెల్లడైన తర్వాతే రాజకీయ సమీకరణాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## పెద్ద శేష వాహనము పై లక్ష్మీ అలంకరణలో ఊరేగిన శ్రీ మూలస్థాన ఎల్లమ్మ..!



ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:

చంద్రగిరి గ్రామదేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవి నవరాత్రి మహోత్సవాలు భాగంగా సోమవారం ఉదయం అమ్మవారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి, పట్టు వస్త్రములు కట్టి బంగారు ఆభరణాలు సువాసనకలు పుష్పాలతో అలంకరించి ధూప దీప నైవేద్య కర్పూర హారతులు ఇచ్చి భక్తులకు దర్శన ఏర్పాట్లు నిర్వహించిరి. అనంతరం ఉత్సవ మూర్తిని వాహన మండపమునకు తీసుకువచ్చి లక్ష్మీ అలంకరణ గావించి, పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తిని పెద్ద శేష వాహనంపై అధిష్ఠింపజేసి పూజలు నిర్వహించారు. అనంతరం ఉదయదారులుగా వ్యవహరించిన జె డబ్ల్యు విజయ్ కుమార్, చిన్నంగారి లావణ్య సత్యనారాయణ, ఆలాతి, హరిష్, లేఖశ్రీ, తోపాటు మల్లయ్య పల్లి గ్రామస్తులకు తీర్థ ప్రసాదం వచ్చి సత్కరించిరి. అనంతరం మంగళవాయిద్యాలు, బ్యాండ్ మేళాలు, మధ్య అమ్మవారిని చంద్రగిరి పురవీధులలో ఊరేగించారు. భక్తులు అడుగడుగున టెంకాయలు కొట్టి, కర్పూర హారతులు ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ కార్యనిర్వాహణాధికారి కె. మమత, పాలకమండలి సభ్యులు మొగిలిగోపాల్ రెడ్డి, ఎం.గోపీనాథ్,ఎం.యోగానందం, ఆర్.వెంకట ముని, యు.భారతి,డి. ముని రత్నమ్మ, కె. దుర్గా, పి. పాపమ్మ, జి. దేవి, బి.వి. స్వప్న, ఎక్స్ అఫిషియో నెంబర్ పి. పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి సమగ్ర అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన..!



ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి:

తిరుపతి నగర సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (తుడా) పరిధిలో రూ.3,222.12 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతి నుంచి వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు, టీటీడీ బోర్డు సభ్యులు డాక్టర్ పనబాక లక్ష్మి పాల్గొన్నారు.తిరుపతి నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించడం, రహదారి అనుసంధానాన్ని మెరుగుపరచడం, భక్తులకు మరియు స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించడం, నగర మౌలిక వసతులను అభివృద్ధి చేయడం ఈ ప్రాజెక్టుల ప్రధాన లక్ష్యాలు. ఈ అభివృద్ధి పనులు తిరుపతి నగర ప్రగతికి, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల బలోపేతానికి దోహదపడనున్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు , జాయింట్ కలెక్టర్ ఉ తుడా వైస్ చైర్మన్ ఆర్. గోవిందరావు , తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, తుడా చైర్మన్ దాలర్స్ దివాకర్ రెడ్డి , టీటీడీ బోర్డు సభ్యులు, టీటీడీ ఉన్నతాధికారులు, ఆర్డీవో, తుడా మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం 2005 ఆవిర్భావ దినోత్సవం ర్యాలీ

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం నగరంలోని సమాచార హక్కు చట్టం 2005 ఆవిర్భావ దినోత్సవం ర్యాలీ టవర్ క్లాక్ నుండి సప్తగిరి సర్కిల్ మీదుగా తిరిగి క్లాక్ టవర్ వరకు జరిగింది. ఫైట్ ఫర్ రైట్స్ కె. పి. రాజు, సమాచార హక్కు పరిరక్షణ సంఘం హొన్నూరప్ప, సమాచార హక్కు ఐక్యవేదిక లాల్యానాయక్, సమాచార హక్కు చైతన్య వేదిక రాయల్ కొండయ్య, ఆల్ ఇమామ్ ముస్లిం వెల్ఫేర్ సంఘం ఐక్య సంఘాల ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఫైట్ ఫర్ రైట్స్ సంస్థ వ్యవస్థాపకులు కే పి రాజు, సమాచార హక్కు పరిరక్షణ సంఘం వ్యవస్థాపకులు హొన్నూరప్ప, సమాచార హక్కు ఐక్యవేదిక వ్యవస్థాపకులు లాల్యా నాయక్, సమాచార హక్కు చైతన్య వేదిక అధ్యక్షులు రాయలకొండయ్య, మాట్లాడుతూ నేటి కలెక్టర్ కు 4(1) బి అంటే తెలియకపోవడం చట్టం మీద కలెక్టర్ కి ఎంత అవగాహన ఉందో అర్థమవుతుంది ఇలాంటి పరిస్థితులలో చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని చట్టంపై అవగాహన పెంచాలని సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంచుతున్నటువంటి ఆర్టిఐ యాక్టివిస్టులను గుర్తించి, ప్రోత్సహించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఎం.సి బాలన్న, ఎ.ప్రసాద్, భీమప్ప శ్రీదేవి, తిరుపాల్, అబ్దు భాయ్, సామ్రాట్ మధు యస్.హెచ్. ఐ. వి రాష్ట్ర నాయకులు, ఎస్సీ ఎస్టీ ప్రజా సమాఖ్య మద్దుల చెరువు మల్లి, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక టీవీ రెడ్డి, ఫైట్ ఫర్ రైట్స్ సభ్యులు శంకర్ రెడ్డి, సుధాకర్, సత్యనారాయణ, హేమంత్, పవన్, బోయ దొర, జుటూరు రామంజి, సురేష్, గట్టు రామంజి, రామకృష్ణ, కొడవండ్ల నరేష్, చలపతి, పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విద్యానికేతన్ పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ..12 మందికి జాబ్స్..!

ప్రజా భూమిప్రతినిధి, చంద్రగిరి:

శ్రీ విద్యానికేతన్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఉద్యోగ అవకాశాల్లో మరో ఘన విజయాన్ని సాధించారు. తిరుపతిలోని శ్రీ విద్యానికేతన్ ఇంజనీరింగ్ కాలేజ్ పాలిటెక్నిక్‌కు చెందిన 12 మంది డిప్లొమా ఈ సి ఈ విద్యార్థులు ప్రముఖ 'వాలెయో ఫ్రిక్షన్ మెటీరియల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్' సంస్థకు ఎంపికయ్యారు. తిరుపతి ఎస్.వి. గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన ఆఫ్-క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో ప్రతిభ కనబరిచిన ఈ మూడో సంవత్సరం విద్యార్థులు, వార్షిక రూ. 3.27 లక్షల వేతనంతో ఉద్యోగ అవకాశాలు సాధించారని కళాశాల



ప్రిన్సిపల్ డాక్టర్ వై. దిలీప్ కుమార్ పేర్కొన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన విద్యను అందిస్తూ, విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించడంలో సంస్థ చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధకు ఈ విజయం నిదర్శనంగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కెరీర్ డెవలప్‌మెంట్ సెల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కె. ఢిల్లీ బాబు, సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సిహెచ్. ఉమామహేశ్వరరావు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ చాణిక్య, యాజమాన్య ప్రతినిధులు అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులోనూ ఇదే రకమైన ప్రతిభను కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

## వైభవంగా శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాలు..!

-ధ్వజారోహణంతో ముక్కోటి దేవతలకు ఆహ్వానం.. -పెద్దశేష వాహనంపై పరమపదనాథుడిగా స్వామి దర్శనం







ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్

భక్తి పారవశ్యం.. వేదమంత్రాల ప్రతిధ్వని.. గోవింద నామస్మరణల మధ్య తుమ్మలగుంట శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. సోమవారం సాయంత్రం వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ తిరుచ్చి ఉత్సవం వేడుకగా సాగింది.

**పెద్దశేష వాహనంపై పరమపదనాథుడు**

నవరాత్రి బ్రహ్మోత్సవాల తొలిరోజు రాత్రి పెద్దశేష వాహన సేవ కనులపండువగా సాగింది. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారు ఏడుతలల పెద్దశేష వాహనంపై పరమపదనాథుడి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 7.30 నుంచి 9.30 గంటల వరకు సాగిన వాహన సేవలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. గోవింద నామస్మరణలతో తుమ్మలగుంట ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.అంతకు ముందు నవరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలనే సంకల్పంతో ఆలయ వ్యవస్థాపకులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మీ దంపతులు కంకణధారణ చేసి దీక్ష చేపట్టారు. కంకణదారుడైన చెవిరెడ్డి

శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ఎలాంటి ఆటంకాలు లేకుండా సాగాలని స్వామి వారిని వేడుకుంటూ ఆలయ వ్యవస్థాపకులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కంకణధారణ చేపట్టారు.

**తుమ్మలగుంట పంచాయతీ నుంచి సారె..**

పెద్దశేష వాహన సేవ సందర్భంగా తుమ్మలగుంట గ్రామ పంచాయతీ పరిధిలోని యాదవ కాలనీ, తుమ్మల గుంట గ్రామంకు చెందిన భక్తులు భక్తులు సంప్రదాయ బద్ధంగా సారె తెచ్చి స్వామి వారికి సమర్పించారు. సారె సమర్పించేందుకు వచ్చిన భక్తులకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఎదురేగి స్వాగతం పలికారు. ఆలయం వద్ద చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి భక్తులను కలిసి స్వామి దర్శనం చేయించారు.

## సురభి గోసంరక్షణశాలలో వైభవంగా దసరా ఉత్సవాల

శ్రీ బాలాత్రిపురసుందరి దేవి అలంకారంలో అమ్మవారి ఆరాధన



ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం

తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలం నురవరిపల్లిలోని శ్రీ సురభి గోసంరక్షణశాలలో పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ వారి పర్యవేక్షణలో లోకకల్యాణమే ప్రధాన సంకల్పంగా నిర్వహిస్తున్న దసరా మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజైన సోమవారం, ఆశ్వయుజ శుద్ధ విదియ సందర్భంగా శ్రీ బాలాత్రిపురసుందరి దేవి రూపంలో అమ్మవారిని భక్తిపూర్వకంగా ఆరాధించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. బాలాత్రిపురసుందరి దేవి పరాశక్తి యొక్క బాలారూపంగా భక్తులచే ఆరాధించబడుతూ, జ్ఞానం,



పవిత్రత, కరుణ, శుభప్రదమైన శక్తికి ప్రతీకగా నిలుస్తుంది. అమ్మవారి అను గ్రహంతో సమస్త ప్రజలకు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని, ప్రకృతి సమతుల్యతతో పాటు సకల జీవరాశుల సంక్షేమం సిద్ధించాలని ఈ పూజా కార్యక్రమం ద్వారా ప్రార్థిస్తున్నారు. పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ వారి మార్గదర్శకత్వంలో నిర్వహిస్తున్న ఈ దసరా మహోత్సవాల ముఖ్య ఉద్దేశం కేవలం ఆధ్యాత్మిక ఆరాధనకే పరిమితం కాకుండా, సమస్త లోకానికి శాంతి చేకూరాలని, గోమాతల సంరక్షణకు ప్రాధాన్యత పెరగాలని, ధర్మం, ప్రకృతి పరిరక్షణ, మానవతా విలువలు సమాజంలో మరింతగా విస్తరించాలని సంకల్పించడం. గోమాతల సేవను భగవంతుని సేవగా భావిస్తూ సురభి గోసంరక్షణశాల ద్వారా నిర్వహిస్తున్న గోసేవ కార్యక్రమాలు ఈ ఉత్సవాలకు ప్రత్యేక ఆధ్యాత్మిక ప్రాధాన్యతను అందిస్తున్నాయి. దైవభక్తి, గోసేవ, లోకకల్యాణం అనే మూడు ప్రధాన ఆశయాలతో దసరా ఉత్సవాలు కొనసాగుతున్నాయి.

## తిరుపతి తిరుమల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా జి. హేమంత్ కుమార్ ఘన విజయం



ప్రజా భూమి ప్రతినిధితిరుపతి,

తిరుపతి తిరుమల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ (రిజి.నెం: 719/1992) కు సోమవారం జరిగిన ఎన్నికలలో అధ్యక్ష అభ్యర్థిగా పోటీ చేసిన జి. హేమంత్ కుమార్ అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రశాంతంగా జరిగిన ఈ ఎన్నికలలో వ్యవస్థాపక అధ్యక్షుడు. బి రఘురాం. వ్యవస్థాపక కార్యదర్శి కన్నన్. మాజీ కార్యదర్శి కంచి రాజేంద్రన్ తిరుపతి కలర్ ల్యాబ్స్. సంఘ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఓట్ల లెక్కింపు అనంతరం ఎన్నికల అధికారి మంగాపురం సుబ్రహ్మణ్యం ఫలితాలను ప్రకటించారు. అధ్యక్ష పదవికి పోటీ చేసిన హేమంత్ కుమార్ తన సమీప ప్రత్యర్థిపై భారీ మెజారిటీతో గెలుపొందినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు జి. హేమంత్ కుమార్ మాట్లాడుతూ, తనను అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రతి సభ్యునికి కృతజ్ఞతలు తెలిపారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమం, సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తానని, అందరినీ కలుపుకుని ముందుకు వెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, సీనియర్ ఫోటోగ్రాఫర్లు పాల్గొని నూతన అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపారు.

## శింగనమల నియోజకవర్గం యాదవ సంఘం

అధ్యక్షుడిగా భూమా రాము యాదవ్



ప్రజా భూమి శింగనమల

శింగనమల నియోజకవర్గం యాదవ సంఘం నూతన అధ్యక్షుడిగా భూమా రాము యాదవ్ ( రామాంజనేయులు) ను జిల్లా యాదవ సంఘం నాయకులు నియమించడం జరిగింది.శింగనమల మండల కేంద్రంలోని శ్రీ వాసవి కళ్యాణ మండపంలో నిర్వహించిన యాదవ సంఘం సమావేశంలో శింగనమల మండల కమిటీతో పాటు శింగనమల నియోజకవర్గం నూతన అధ్యక్షుడిగా భూమా రాము యాదవును నియమించి నియమించడం జరిగింది.నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షుడిగా నియమించబడిన రాము యాదవును పలువురు యాదవ సంఘం నాయకులు,పలువురు యాదవ సోదరులు ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షుడు రాము యాదవ్ మాట్లాడుతూ శింగనమల నియోజకవర్గం లోని ఆరు మండలాలలో ఉన్న యాదవుల సమస్యలపై నిరంతరం,పోరాడతానని ,వారికి అందవలసిన హక్కులపై నిత్యం పోరాటం చేస్తానని తెలియజేశారు. యాదవులకు ప్రభుత్వం నుంచి అందవలసిన సంక్షేమ పథకాల గురించి యాదవులకు అండగా ఉంటామని తెలియజేశారు.

## కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఎంపీ నిధులతో రూ.50 లక్షలు కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం వడ్డెర కాలనీలో అనంత పురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ నిధులు రూ. 50 లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ భవనానికి స్థానిక శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవితో కలిసి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. వడ్డెర సామాజిక వర్గ ప్రజల విజ్ఞప్తి మేరకు మంజూరు చేసిన ఈ నిధులతో నిర్మించనున్న కమ్యూనిటీ భవనం వివాహాలు, శుభకార్యాలు, సామాజిక సమావేశాలు, ఇతర కార్యక్రమాల నిర్వహణకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, వారి అభ్యర్థనలకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లడమే మా లక్ష్యం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తోంది. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ, ప్రతి సామాజిక వర్గం అభ్యున్నతికి తోడ్పడేలా కృషి చేస్తున్నాం. ఈ కమ్యూనిటీ భవనాన్ని వడ్డెర సోదరులు సద్వినియోగం చేసుకుంటూ, తమ సామాజిక కార్యక్రమాలను సౌకర్యవంతంగా నిర్వహించుకోవాలని కోరుకుంటున్నాను. అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నా వంతు కృషి నిరంతరం కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో టీడీపీ పరిశీలకులు రామకృష్ణ, వందల్లా మాజీ చైర్మన్ దేవర్ల మురళి, మండల కన్వీనర్ గోళ్ల, వెంకటేష్ సీనియర్ నాయకులు మల్లికార్జున, మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి, రమేష్, వడ్డే సంఘం నాయకులు శ్రీనివాసులు, నాగరాజు, శ్రీరాములు గారు, గోవింద్, వడ్డె కుల సంఘం నాయకులు, సోదరులు కూటమి స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ కు దరఖాస్తులు 79 రెవెన్యూ క్లినిక్ 15దరఖాస్తులు

## - రంపచోడవరం సబ్ కలెక్టర్ డి. పృథ్వీరాజ్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి రంపచోడవరం

జిల్లాలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యల దరఖాస్తులు వ్యక్తిగతమునకు సంబంధించిన సమస్యల దరఖాస్తులను స్వీకరించి సంబంధించిన పరిష్కార మార్గాలు అన్వేషించి సమస్యలు పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు పంపడం జరుగుతుందని దవరం సబ్ కలెక్టర్ డి.పృథ్వి రాజ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటిడిఏ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక(గ్రీవెన్స్) &( రెవెన్యూ క్లినిక్) రంపచోడవరం సబ్ కలెక్టర్ పృథ్వి రాజ్ కుమార్,ఏ పి ఓ జనరల్ డి ఎన్ వి రమణ నిర్వహించారు.ఈ సందర్భంగా రంపచోడవరం సబ్ కలెక్టర్ డి. పృథ్వి రాజ్ కుమార్ మాట్లాడుతూ ఈ వారం గ్రీవెన్స్ కు దరఖాస్తులు 79 రెవెన్యూ క్లినిక్ 15దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. గంగవరం మండలం పిడత మామి డి పంచాయితీలోని గ్రామాల ప్రజలకు సెల్ టవర్ లేక, నెట్వర్క్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని వెంటనే పిడత మామిడి గ్రామంలో సెల్ టవర్ ఏర్పాటు చేయాలని నిడమర్తి శ్రీను, జె. కాటమస్వామి, బి.సురేష్ కుమార్ దరఖాస్తు సమర్పించారు.వై. రామవ రం మండలం గొడుగురాయి గ్రామం దేవిగుడి వీధి లో 22 కుటుంబాలు నివసిస్తున్నాము మాకు తాగడానికి త్రాగు నీరు వాటర్ ట్యాంక్ లేదని వాటర్ ట్యాంక్ ఏర్పాటు చెయ్యామని చోడి బుల్లిదొర, కురుసం సుబ్బన్న దొర,బోడి దొర దరఖాస్తు సమర్పించారు. దేవిపట్టణ మండలం పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురైన నేలకోట ఆర్ అండ్ ఆర్ కాలనీ నుండి పాత నేలకోట గ్రామం వరకు ఐదు కిలోమీటర్లకు రహదారి ఏర్పాటు చేయా లని అదేవిధంగా 50 ఎకరాలకు సాగు నీరు అందించాలని అదేవిధంగా 18 సంవత్సరాల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అర్హులైన వారికి మంజూరు చేయాలని చెదల నాగిరెడ్డి, కడబాల శ్రీనివాస రావు రెడ్డి,చెదల వెంకట్రెడ్డి దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం మండలంలోని సూర్ల వాడ గ్రామంలో కమ్యూనిటీ భవనం పనులు మధ్యలో ఆపేయడం జరిగిందని వెంటనే కమ్యూనిటీ భవన పనులు ప్రారంభించి కమ్యూనిటీ భవన పనులు పూర్తి చేయాలని సాదల జగన్మోహన్ రెడ్డి, కుర్ల.ఆదిరెడ్డి, సాదల ఎర్రరెడ్డి దరఖాస్తు సమర్పించారు. వై రామవరం మండలం పూతి గుంట గ్రామంలో పురాతన



మైన శివాలయాన్ని అభివృద్ధి చేయాలని అదేవిధంగా పూతి గుంట గ్రామం నుండి తోటకూర పాలెం గ్రామం వరకు మూడు కిలోమీటర్లకు బిటి రోడ్డు ఏర్పాటు చేయాలని బచ్చుల వెంకటరెడ్డి, కలిమెలా నాగేశ్వరరావు, కలిమెల బాబురావు దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ షేక్ అహ్మద్ శరీఫ్,డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్.దాసరి రత్నాకరరావు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్,జిల్లా ఉద్యాన శాఖ అధికారి దేవదానం,డి ఏం అండ్ హెచ్ఓ పి. సరిత,డిసిహెచ్ ఎస్ సాంబశివరావు,పీహెచ్ఓ నరేంద్ర కుమార్,జిల్లా మత్స్యశాఖ అధికారి దిల్షాద్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఐ.శ్రీనివాసరావు, రవికుమార్,జిల్లా ట్రెజరీ అధికారి కుమార్,పిఏఓ ఎల్.రాంబాబు, సీపిఓ వెంకటర్రావు,డిప్యూటీ తహసిల్దార్లు శ్రీధర్, రవీంద్రబాబు,శివ, శ్రీరామ చంద్రమూర్తి,డిఈలు పి. వెంకటరమణ,చైతన్య, శివ, సుబ్బారావు, రమేష్,ఆర్టీవో రాజేష్ కుమార్,సబ్ రిజిస్టర్ ఉపేంద్ర,ఐటీడీఏ ఏవో ఎర్రంశెట్టి రాజు,ఏపీ ఈపీడీసీఎల్ ఇంజనీర్ సాలెం రాజ్,డిపిఎం జి. నాగభూషణరావు,జిసిసి డిఎం జయ శ్రీ, తాసిల్దారులు సిహెచ్ బాలాజీ, అమ్మాజీ, సరిత,సిహెచ్ శ్రీనివాసరావు,శివ,కరక సత్యనారాయణ, తేజస్విని,శ్రీరాముల దొర, ఎంపీడీవోలు ప్రసాద్, బాపన్నదొర, సాల్మన్ రాజ్, లక్ష్మణరావు, కుమార్, యాదగిరి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ స్వాగతం

## అడవి తల్లి బాట పల్లె బాట కార్యక్రమానికి విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు మర్యాద పూర్వకంగా ఆత్మీయ స్వాగతం పలికిన పాము అర్జున్ (సూరిబాబు)



ప్రజా భూమి ప్రతినిధి గంగవరం:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కు రాకోట హెలిప్యాడ్ వద్ద సొసైటీ అధ్యక్షులు మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాము అర్జున్(బూరిబాబు)ఆత్మీయ స్వాగతం పలికారు అడవి తల్లి బాట పల్లె బాట కార్యక్రమంలో పాల్గొనేందుకు రాకోటకు విచ్చేసిన పవన్ కళ్యాణ్‌ను పాము అర్జున్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు ఈ సందర్భంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధి ప్రజల సంక్షేమం గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలపై పాము అర్జున్ తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు గిరిజన ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఆకాంక్షించారు ముఖ్యంగా గిరిజన గ్రామాల్లో రహదారులు విద్య వైద్యం తాగునీరు వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు అడవి తల్లి బాట పల్లె బాట కార్యక్రమం ద్వారా గిరిజన ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు అవకాశం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో భాగంగా రాకోట హెలిప్యాడ్ వద్ద జరిగిన ఈ మర్యాదపూర్వక కలయిక స్థానికంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

# మీ రాకతో మా గ్రామానికి పండుగ వచ్చింది

## మీరు ఆరోగ్యంగా ఉంటే రాష్ట్రం క్షేమంగా ఉంటుంది బాట బాగాలేనప్పుడు మా ఊరికి ఆటోలు, అంబులెన్సులు లేవు మీ రాక మా గ్రామాల అభివృద్ధికి అతిపెద్ద ముందడుగు మాటా మంతి కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రితో గిరిజన గ్రామాల ప్రజలు సమస్యలు వివరించిన వెంటనే పరిష్కరించేందుకు పవన్ కళ్యాణ్ భరోసా

ప్రజాభూమి ప్రతినిధి రంపచోడవరం

'మీరు రాక ముందు అడవి మధ్యన ఉండే మా బతుకుల్లో వెలుగులు లేవు.. మీరు రాక ముందు మా గ్రామాలకు రోడ్లు లేవు.. అంబులెన్సులు, ఆటోలు లేవు.. మీ రాకతో మా గ్రామాలకు పండుగ వచ్చింది. మీరు ఆరోగ్యంగా ఉంటే రాష్ట్రం క్షేమంగా ఉంటుంది. ముఖ్యంగా మా గిరిజన గ్రామాలు మరింత క్షేమంగా ఉంటాయం'టూ రాకోట గ్రామంలో జరిగిన మన ఊరు మాటా మంతి కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు. ఆయనకు తమ సమస్యలు చెప్పుకొన్నారు. ఉప ముఖ్యమంత్రి రాక తమ గ్రామాల అభివృద్ధికి అతిపెద్ద ముందడుగని అభిప్రాయపడ్డారు.

**మా రియల్ లైఫ్ హీరో మీరు :** కుర్ల కృష్ణవేణి, రాకోట పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించక ముందు రోడ్లు లేక చాలా ఇబ్బందులు పడ్డాం. మీరు మా సమస్యలు గుర్తించి పరిష్కరించారు. మీరు మా రియల్ లైఫ్ హీరో సర్. మీ రాక మాకు జీవితాంతం గుర్తుం టుంది.

**చీమగండి, కాకవాడ మధ్య రోడ్డుకు మరమ్మతులు చేయించండి :** గంగాభవాని, వేములకొండ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మా గ్రామానికి రావడం మా అదృష్టం. మా గ్రామానికి వెళ్లే మార్గంలో రోడ్డు పాడయ్యింది. చీమగండి, కాకవాడ గ్రామాల మధ్య రోడ్డుకు మరమ్మతులు చేయించాలని వేములకొండ గ్రామానికి చెందిన కృష్ణవేణి అనే మహిళ కోరారు. తక్షణం స్పందించిన పవన్ కళ్యాణ్ రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

**రాకోటకు భారతదేశ చిత్రపటంలో చోటు కల్పించండి :** కుర్ల బాలకృష్ణారెడ్డి, రాకోట350 మంది జనాభా కలిగిన రాకోట గ్రామం వేములకొండ గ్రామ పంచాయతీ పరిధిలో ఉంది. మా గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా గుర్తించి, భారతదేశ చిత్రపటంలో మాకంటూ ఓ చోటు కల్పించండి. ఈ అంశంపై సాధ్యాసాధ్యాలు



పరిశీ లించి చర్యలు తీసుకోవాలని పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. అడవితల్లి బాట కార్యక్రమం ప్రారంభోత్సవానికి వచ్చిన సందర్భంలో ఉప ముఖ్యమంత్రి చిన్న కుమారుడు అగ్నిప్రమాదానికి గురైనా, ప్రజల సమస్యకే ప్రాధాన్యతనిచ్చి కార్యక్రమాలు పూర్తి చేసి వెళ్లిన పవన్ కళ్యాణ్ పాలనా దక్షతకు గిరిపుత్రులు ధన్యవాదాలు తెలిపారు. రాకోట గ్రామ పెద్ద సోమిరెడ్డి తమ గ్రామ సమస్యలను పవన్ కళ్యాణ్ కి వివరించారు. పాము కాటు విషం అందుబాటులో ఉంచాలని కోరగా, యాం టీ స్నేక్ వెనం డోసులు అప్పటికే అందుబాటులో ఉంచినట్టు ఉప ముఖ్యమంత్రి

**గ్రామం మొత్తం కలియదిరుగుతూ.. రోడ్లు పరిశీలించి...**మాటా మంతి కార్యక్రమానికి వచ్చే ముందు రాకోట గ్రామం మొత్తం పవన్ కళ్యాణ్ కలియదిరిగారు. గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్లు పరిశీలించి, షోల్డర్స్ తక్కువ ఎత్తులో ఉండటాన్ని గమనించి సరిచేయాలని అధికారులకు ఆదేశించారు. చెదలవాడ విజయలక్ష్మి అనే మహిళను పలకరించి గ్రామస్తుల వృత్తి, వివరాలపై ఆరా తీశారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు వేయలేదని చెప్పగా, వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా ఉండే విత్తనాలు అందించే ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. మాటా మంతి కార్యక్రమం అనంతరం గ్రామంలోని 40 మంది యువకులకు వాలీబాల్, క్రికెట్ కిట్లు అందజేశారు.

# ఎల్లవరంలో నేడు వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశం

ప్రజా భూమి,ప్రతినిధి ,అడ్డతీగల



అడ్డతీగల మండలం ఎల్లవరం గ్రామంలో మంగళవారం (అక్టోబర్ 13) మధ్యాహ్నం 2 గంటలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం, విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రంపచోడవరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి నాగులపల్లి ధనలక్ష్మి, నియోజకవర్గ పరిశీలకుడు కర్రీ పాపారాయుడు హాజరుకానున్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించడంతో పాటు పార్టీ ఐడెంటిటీ కార్డులను పంపిణీ చేయనున్నారు.ఈ సమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, అభిమానులు హాజరుకావాలని పార్టీ వర్గాలు కోరాయి.

# అడవి తల్లి బాట 2.0 కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఉప ముఖ్యమంత్రి





ప్రజా భూమి ప్రతినిధి రంపచోడవరం

డోలీ రహిత గిరిజన గ్రామాలే లక్ష్యంగా అడవి తల్లి బాట 1.0 విజయం ఇచ్చిన స్ఫూర్తితో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ 'అడవి తల్లి బాట 2.0' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆదివారం రంపచోడవరం మండల పరిధిలోని కాకవాడ, రాకోట, సువర్లవాడ, వేములకొండ గ్రామాలను అనుసంధానిస్తూ నిర్మించనున్న 3.4 కిలోమీటర్ల బీటీ రహదారికి సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి, కార్యక్రమానికి లాంఛనంగా శ్రీకారం చుట్టారు. నాలుగు గిరిజన ఆవాసాలను అనుసంధానించనున్న ఈ రహదారి నిర్మాణం పూర్తయితే సుమారు 1,400 మందికి మెరుగైన రవాణా సౌకర్యం ఏర్పడుతుంది. రూ. 2.29 కోట్ల అంచ నా వ్యయంతో ఈ మార్గంలో బీటీ రోడ్డు నిర్మించనున్నారు. కార్యక్రమంలో కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, శాసన సభ్యులు శిరీష, పంతం నానాజీ, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, జిల్లా కలెక్టర్ కొత్తమాసు దినేష్, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణ తేజ, ఇ. ఎన్. సి. బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు



# డప్పుల దరువులతో దద్దరిల్లిన గౌరగుమ్మి

## కోలాటాల హోరు,నృత్యాల జోరు,దుర్గమ్మ ఊరేగింపుతో గ్రామంలో దసరా సంబరాలు అంబరాన్ని తాకాయి

ప్రజాభూమి ప్రతినిధి గంగవరం:



పోలవరం జిల్లా గంగవరం మండలం గౌరగుమ్మి గ్రామంలో ఆదివారం దసరా సంబరాలు అంగరంగ వైభ వంగా జరిగాయి భక్తి పారవశ్యం సంప్రదాయ కళల ప్రదర్శన డప్పుల దరువులు కోలాటాల నృత్యాలతో గ్రామ మంతా పండుగ శోభను సంతరిం చుకుంది దుర్గమ్మ ఆలయం నుంచి అమ్మవారిని గ్రామ వీధుల గుండా ఘనంగా ఊరేగించడంతో గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది డప్పుల మోతలు కోలాటాల ఆటలు భక్తుల జయజయధ్వానాలు దుర్గమ్మ తల్లి ఊరేగింపు సందర్భంగా డప్పుల దరువులకు అనుగుణంగా సాగిన నృత్యాలు కోలాటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి అమ్మవారిని దర్శించుకుంటూ భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు గ్రామ వీధులన్నీ డప్పుల మోతలతో మారుమోగగా సంప్రదాయ నృత్యాలు పండుగకు మరింత వన్నె తెచ్చాయి చిన్నా పెద్దా ఒక్కటై భక్తితో అమ్మవారికి గ్రామంలోని చిన్నారుల నుంచి పెద్దల వరకు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఊరే గింపును విజయవంతం చేశారు సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ ఐకమత్యాన్ని చాటుతూ గ్రామస్తులు దసరా వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు భక్తిశ్రద్ధలతో సాగిన ఈ వేడుకలు గ్రామంలో పండుగ వాతావరణాన్ని నింపాయి భక్తి సంప్రదాయం ఐకమత్యం కలగలిసిన గౌరగుమ్మి దసరా వేడుకలు గ్రామస్తుల్లో నూతన ఉత్సాహాన్ని నింపాయి డప్పుల దరువులు కోలాటాల సందడి మధ్య దుర్గమ్మ తల్లి ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా .

# మారేడుమిల్లిలో టూరిస్టలను తీసుకోని వెళ్ళటానికి బోలోరో వాహనాల మొదటి ప్రయారీటి ఆదివాసీ యువతకే ఇవ్వాలి

సీపీఎం ప్రాంతీయ కమిటీ డిమాండ్ ప్రజా భూమి ప్రతినిధి రంపచోడవరం మారేడుమిల్లి టూరిజం బోలెరో వాహనాల నిర్వహణలో స్థానిక ఆదివాసీ యువతకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలనీ కోరుతూ సీపీఎం ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు ITDA లో జరిగే పబ్లిక్ గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వటం జరిగింది.ఈ సందర్భంగా ప్రాంతీయ కమిటీ కన్వీనర్ మట్ల.వాణిశ్రీ కమిటీ సభ్యులు ఈతపల్లి.సిరిమల్లి రెడ్డి, సాధల.విద్యాసాగర్, కంభం. శాంతిరాజులు మాట్లాడుతూ మారేడుమిల్లి మండలలో టూరిజం అభివృద్ధి చెందుతున్న క్రమంలో అడుగడుగునా గిరిజనులకు అన్యాయం జరుగుతుందని వారు తెలిపారు. మారేడుమిల్లిలో టూరిస్టులను తీసుకోని వెళ్ళటానికి రవాణా పరంగా గిరిజన యువత బోలోరో లకు అనేక అడ్డంకులు, బెదిరింపులు ఎదురవుతున్నాయని తెలుపుతూ బాధితులు సీపీఎం పార్టీని అశ్రాయించారని అందులో భాగంగానే ఈ రోజు జిల్లా కలెక్టర్ వారికి పిర్యాదు చేయటం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బోలోరో అసోసియేషన్ యూనియన్ నాయకులు దూడ.సందీప్ కుమార్, కంభం.విజయ్ కుమార్,రమణ, సూరిబాబు, ప్రతాప్ రెడ్డి ఇతరులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు

## అడ్డతీగలలో పర్యవేక్షణ కరువు.. ప్రజాధనం వృథా!

ప్రజాభూమి ప్రతినిధి అడ్డతీగల




అడ్డతీగల మండలంలోని కొన్ని గ్రామ పంచాయతీల్లో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు నిరుపయోగంగా మారుతున్నాయని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల నుంచి సేకరిస్తున్న తడి, పొడి చెత్తను ఆయా కేంద్రాలకు తరలించడం లేదని, దీంతో పారిశుద్ధ్య నిర్వహణ లక్ష్యం నీరుగారుతోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.పరిశుభ్రతను పెంపొందించడంతో పాటు వ్యర్థాల ద్వారా ఆదాయం సమకూర్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఇందుకోసం లక్షలాది రూపాయల ప్రజాధనంతో షెడ్ల నిర్మాణాలు చేపట్టినప్పటికీ, కొన్ని చోట్ల అవి వినియోగంలోకి రాకపోవడం విమర్శలకు తావిస్తోంది.సాధారణంగా ఇళ్ల నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి కేంద్రాలకు తరలించాలి.

తడి చెత్తతో కంపోస్టు ఎరువును తయారు చేయడంతో పాటు, పొడి చెత్తలోని ప్లాస్టిక్, కాగితం, లోహ వ్యర్థాలను రీసైక్లింగ్ సంస్థలకు విక్రయించడం ద్వారా పంచాయతీకి ఆదాయం సమకూర్చే అవకాశం ఉంది. అయితే, క్షేత్రస్థాయిలో ఈ ప్రక్రియ సక్ర మంగా అమలవుతోందా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది.గ్రామ పంచాయతీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ల పర్యవేక్షణ లోపమే ఈ పరిస్థితికి కారణమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చెత్త సేకరణ నుంచి తరలింపు వరకు నిరంతర పర్యవేక్షణ ఉండాలని వారు కోరుతున్నారు.

**ఉన్నతాధికారులు స్పందించాలి...**అడ్డతీగల మండల కేంద్రంతో పాటు నిరుపయోగంగా ఉన్న ఇతర గ్రామాల్లోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను పరిశీలించి, వాటిని తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు.

తడి, పొడి చెత్తను సక్రమంగా వేరు చేయడం, కేంద్రాలకు తరలించడం, ఎరువుల తయారీ, వ్యర్థాల విక్రయాలపై సంబంధిత అధికారులు పర్యవేక్షణ పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజాధనంతో నిర్మించిన కేంద్రాలు నిరుపయోగంగా ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రజాభూమి

జనరల్

మంగళవారం, అక్టోబర్ 13, 2026




# మచిలీపట్నం ఓడరేవుకు అనుబంధంగా సరకు రవాణా కేంద్రం

**కంటైనర్ సంస్థ అధ్యక్షుడితో ఎంపీ బాలశౌరి భేటీ**

**త్వరలో ఓడరేవును సందర్శించి ప్రాజెక్టు ప్రారంభానికి చర్యలు**

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం నూతన ఓడరేవుకు అనుబంధంగా సరకు రవాణా, నిల్వ, తయారీ పరిశ్రమల కేంద్రం ఏర్పాటుకు ఎంపీ వల్లభనేని బాలశౌరి కృషి చేస్తున్నారు. లోక్‌సభ అనుబంధ శాసనాల కమిటీ అధ్యయన పర్యటనలో భాగంగా జమ్మూ కశ్మీర్‌లో ఉన్న ఆయన, భారత కంటైనర్ సంస్థ అధ్యక్షుడు, నిర్వహణ సంచాలకుడు అజిత్ కుమార్ పాండాతో ప్రత్యేకంగా సమావేశ మయ్యా రు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, భారత కంటైనర్ సంస్థ మధ్య గతం లో కుదిరిన అవగాహన ఒప్పందం ప్రకారం మచిలీపట్నంలో సమీకృత సరకు రవాణా, తయారీ పరిశ్రమల కేంద్రం ఏర్పాటు చేయాలని ఎంపీ కోరారు. ఓడరేవు నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నందున, సంస్థ కార్యకలాపాలను ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై సానుకూలంగా స్పందించిన సంస్థ అధ్యక్షుడు త్వరలో మచిలీపట్నం ఓడరేవును సందర్శించి, ప్రాజెక్టు ప్రారంభానికి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు.ఈ కేంద్రం ఏర్పాటుతో సరకు రవాణా, గిడ్డంగులు, పరిశ్రమల అభివృద్ధికి ఊతం లభించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. మచిలీపట్నం ఓడరేవును వాణిజ్య, పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయాలనే



లక్ష్యంతో ఎంపీ బాలశౌరి చేస్తున్న ప్రయత్నాల్లో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం నిర్వహిస్తాం..జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి

కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక- కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు.

అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చన్నారు. మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చున్నారు. అలాగే అర్జీదారులు meekosam.ap.gov.in వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. అలాగే అర్జీదారులు క్యూఆర్ కోడ్ ద్వా రా కూడా స్పందన తెలియజేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆర్టీవోకార్యాలయంలో రెవెన్యూ క్లినిక్ లు కూడా యధా విధంగా జరుగుతాయికావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కలెక్టర్ కోరారు.

# సమస్యలను గడువులోగా పరిష్కరించాలి: జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్.

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి

ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించి, అర్హులైన అర్జీదారులకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఈ దిశగా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అర్జీదారులు తెలియజేసిన సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు ఆయన డిఆర్ఓ కే శ్రీధర్ రెడ్డి, కె ఆర్ ఆర్ సి ఎస్డిసి పి నీలకంఠేశ్వరరెడ్డి, మచిలీపట్నం డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావుతో కలిసి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యకు సంబంధించిన వాస్తవాలను నిర్ధారించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిబంధనల ప్రకారం పరిష్కరించగల సమస్యలపై ఆలస్యం చేయకుండా నిర్ణయాలు తీసుకోవాలని, పరిష్కారానికి సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఉంటే వాటిని గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీపై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పరిష్కార ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత గడువులోగా చర్యలు పూర్తి చేయాలని తెలిపారు. అర్జీదారులకు సమస్య పరిష్కారంపై స్పష్టమైన సమాచారం అందించాలని, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పదేపదే కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.ఈ



కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అయాన్ ఆసుపత్రి వార్షికోత్సవ సంబరాలు.. 12 సం"గా డాక్టర్ బషీర్ సేవలు..




ప్రజా భూమి ప్రతినిధి

విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పంజా సెంటర్ ప్రాంతంలో అయాన్ కంటి ఆసుపత్రి స్థాపించి డాక్టర్ బషీర్ 12 వసంతాలు పూర్తి చేసుకున్నారు. డాక్టర్ బషీర్ గత 12 సంవత్సరాలుగా వేలాదిమంది ప్రజలకు మందగించిన చూపుల నుండి వెలుగులు నింపారు. అంతేకాకుండా నయనం ప్రధానం అంటారు, మనిషి జీవితంలో కళ్ళు అతి ముఖ్యమైనవి,దేవుడు తర్వాత అంత గొప్ప వ్యక్తులు డాక్టర్లే. డాక్టర్ బషీర్,అప్పటినుండి ఇప్పటివరకు తిరుగులేని వైద్యుడిగా పేరు సంపాదించుకున్నారు. అంతేకాకుండా ఎందరో జీవితాల్లో వెలుగు నింపి కంటి చూపుకు శస్త్ర చికిత్సలను అందించారు. సోమవారం12/10/2026వ తేదీ నాటికి కంటి ఆసుపత్రి 12సంవత్సరాలు నిండిన సందర్భంలో, అయాన్ కంటి ఆసుపత్రిలో వార్షికోత్సవ సంబరాలు జరిగాయి. అంతేకాకుండా ఈ 12 సంవత్సరాలలో సుమారుగా 50వేల సర్జరీలు చేశారని తెలిపారు,డబ్బే ప్రధానము అనుకోకుండా ప్రజలకు సేవ చేయడమే ముఖ్యమనుకొని వైద్య రంగంలోకి అడుగుపెట్టిన దగ్గర నుండి తిరుగులేని వైద్యుడిగా మంచి పేరు తెచ్చుకున్న అయాన్ కంటి ఆసుపత్రి నిర్వహణకులు డాక్టర్ బషీర్. విజయవాడ మరియు చుట్టుపక్కల ప్రాంతాల వారికి అతి తక్కువ ధరలో అత్యాధునిక టెక్నాలజీతో ప్రజలకు కంటి వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ బషీర్ అహమ్మద్.

# విభిన్న ప్రతిభావంతులకు 33 మందికి నియామక పత్రాలు



మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి :

కృష్ణా జిల్లాలో విభిన్న ప్రతిభావంతులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ 33 మందికి నియామక పత్రాలను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సోమవారం అందజేశారు.ఉమ్మడి కృష్ణా జిల్లాలో విభిన్న ప్రతిభా వంతుల కోసం గుర్తించిన ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టుల్లో భాగంగా నాలుగో తరగతి ఉద్యోగాలు 21, నాలుగో గ్రూపు ఉద్యోగాలు 12 కలిపి మొత్తం 33 పోస్టులను భర్తీ చేశారు. ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేయడంతో పాటు, వివిధ ప్రభుత్వ శాఖలకు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ కార్యక్రమానికి విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్‌జెండర్లు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వి. కామరాజు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

# శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

**శ్రీ ఆదిలక్ష్మి, శ్రీ గాయత్రీ దేవి అలంకారాల్లో అమ్మవార్ల దర్శనం**



మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మచిలీపట్నం ఆజాద్ రోడ్డులోని కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో సోమవారం రెండవ రోజు ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కన్యకా పరమేశ్వరి అమ్మవారు శ్రీ ఆదిలక్ష్మి దేవి అలంకారంలో, శ్రీ పార్వతి అమ్మవారు శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు.ఉదయం 5 గంటల నుంచి అమ్మవార్లకు సుప్రభాత సేవ, మంగళ వాయిద్య సేవ, విశిష్ట సహస్రనామ కుంకుమార్చన, నాగేశ్వర స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకాలు, సూర్య నమస్కారాలు, పంచాక్షరి జపాలు, నవగ్రహ పూజలు, బాలా త్రిపుర సుందరి పంచదశ జపాలు, ముత్తైదువుల పూజలు, ఉభయదాతల పూజలు నిర్వహించారు. అనంతరం పంచవాద్యాల నడుమ హారతి, మంత్రపుష్పం, జపాలు, ఆశీర్వచనం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఉదయం లింగాష్టమి కార్యక్రమం, సాయంత్రం వాసుదేవ కోలాట భజన మండలి వారిచే కోలాట ప్రదర్శన నిర్వహించారు. కళాకారుల కోలాట ప్రదర్శనతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు మామిడి మురళీకృష్ణ, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, సామా వెంకట లక్ష్మీకాంతారావు, ఉడత్తు శ్రీనివాసరావు, బైసాని హయగ్రీవ రావు, భక్తులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా జిల్లాలో పోర్టు ఆధారిత పరిశ్రమలు, ఆక్వా ప్రాసెసింగ్‌కు విస్తృత అవకాశాలు

**రైతుల ఆదాయం పెంపు, కొత్త పెట్టుబడుల ఆకర్షణకు కార్యాచరణ రూపొందించాలి కలెక్టర్ డీకే బాలాజి**

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిది

అమరావతి ఆర్థిక ప్రాంత అభివృద్ధి ప్రణాళికలో కృష్ణా జిల్లాకు ఉన్న ప్రత్యేకతలు, ఆర్థిక అవకాశాలను సమర్థంగా వినియోగించుకుని, కొత్త పెట్టుబ డులు, ఉపాధి అవకాశాలు పెరిగేలా ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి సూచించారు.

వ్యవసాయం, ఆక్వా కల్చర్‌తో పాటు మచిలీ పట్నం పోర్టు ఆధారంగా పరిశ్రమల అభివృద్ధికి ఉన్న అవకాశాలను గుర్తించి, జిల్లాను ఆర్థికంగా మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు.సోమవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్లో అమరావతి ఆర్థిక ప్రాంత అభివృద్ధి ప్రణాళిక (ఏఈఆర్పి) రూపకల్పనపై సంబంధిత అధికారులు, జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీ సిఆర్డిఏ) నియమించిన వ్యూహాత్మక సహాయక సంస్థ ఎల్ఈఏ అసోసియేట్స్ సౌత్ ఆసియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రిన్సిపల్ కన్సల్టెంట్ స్మిత జె. కుట్టికాట్ ప్రణాళిక లక్ష్యాలు, అధ్యయన విధానాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్‌తో పాటు సంబం ధిత శాఖల అధికారులు సమావేశంలో పాల్గొ న్నారు.అమరావతి ఆర్థిక ప్రాంతంలో భాగంగా గుర్తించిన తొమ్మిది జిల్లాల ఆర్థిక బలాలు, పెట్టుబడులకు అనువైన రంగాలు, అభివృద్ధికి ఎదురవుతున్న సమస్యలను అధ్యయనం చేసి సమగ్ర ప్రణాళిక రూపొందించనున్నట్లు కన్సల్టెంట్ వివరించారు. ఇందులో భాగంగా కృష్ణా జిల్లాలో ఇప్పటికే బలంగా ఉన్న రంగాలతో పాటు కొత్తగా అభివృద్ధి చేయగల రంగాలను గుర్తించి, వాటికి అవసరమైన మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ సహకారం, పెట్టుబడుల సమీకరణ మార్గాలను ప్రతిపాదించనున్నట్లు తెలిపారు.జిల్లాలో వ్యవసాయం, ఆక్వాకల్చర్ ప్రధాన ఆర్థిక వనరులుగా ఉన్నప్పటికీ, రైతుల ఆదాయాలు ఆశించిన స్థాయిలో పెరగడం లేదనే అంశం సమావేశంలో చర్చకు వచ్చింది.

సాగు ఖర్చులు పెరగడం, కౌలు రైతులు



ఎదుర్కొం టున్న ఇబ్బందులు, వరదలు, తుపానులు, కరవు వంటి ప్రకృతి వైపరీత్యాలు వ్యవసాయంపై ప్రభావం చూపుతున్నాయని అధికారులు చర్చించారు.

వరి, మినుము పంటలతో పాటు ఆయిల్‌పామ్, ఇతర పప్పుధాన్యాలు, ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహిం చడం, ప్రకృతి వ్యవసాయం, అంతర పంటల ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచే అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు.

ఆక్వాకల్చర్ రంగానికి సంబంధించి అంతర్జాతీయ మార్కెట్లపై అధికంగా ఆధారపడటాన్ని తగ్గించి, ఇతర దేశాలకు ఎగుమతులను విస్తరించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. ఆక్వా రైతులకు రుణాలు, బీమా సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడం, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం, ఉత్పత్తులకు విలువ జోడించడం వంటి అంశాలు చర్చకు వచ్చాయి.మచిలీపట్నం పోర్టును కేంద్రంగా చేసుకుని పోర్టు ఆధారిత పరిశ్రమలు, ఆహార శుద్ధి యూనిట్లు, శీతల గిడ్డంగులు, ఎగుమతి ఆధారిత పరిశ్రమలను అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలించాలన్నారు. రహదారులు, రైల్వేలు, జలరవాణా వ్యవస్థలను సమన్వయం చేయడం ద్వారా సరుకు రవాణా సులభతరం చేసి, పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు అవసరమైన చర్యలను ప్రణాళికలో పొందుపరచాలని సూచించారు. పర్యాటకం, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్ర మల అభివృద్ధి, స్థానిక యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ కల్పించడం వంటి అంశాలపైనా దృష్టి సాధించాలని ఆయన తెలిపారు.జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూముల లభ్యత, ప్రైవేటు పారిశ్రామిక పార్కుల ఏర్పాటు, పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణం కల్పించడం, వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం వంటి అంశాలను కూడా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా నిధుల సమీకరణతో పాటు ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య పద్ధతిలో చేపట్టగల ప్రాజెక్టులను గుర్తించాలని సూచించారు.అమరావతి ఆర్థిక ప్రాంత అభివృద్ధి ప్రణాళికలో భాగంగా తక్షణం చేపట్టగల ప్రాజెక్టులను 12 నెలల్లోగా, స్వల్పకాలిక ప్రాజెక్టులను ఒకటి నుంచి మూడేళ్లలో, మధ్యకాలిక ప్రాజెక్టులను మూడు నుంచి ఏడేళ్లలో, దీర్ఘకాలిక ప్రాజెక్టులను ఏడు నుంచి 22 ఏళ్లలో అమలు చేసేలా కార్యాచరణ రూపొందించనున్నారు. జిల్లాల నుంచి సేకరించిన వివరాలు, క్షేత్రస్థాయి పరిస్థితులు, సంబంధిత శాఖల సూచనల ఆధారంగా ప్రాధాన్యతా ప్రాజెక్టులను గుర్తించి, వాటి అమలుకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేయనున్నట్లు ప్రిన్సిపల్ కన్సల్టెంట్ వివరించారు . కృష్ణా జిల్లాలో అందుబాటులో ఉన్న వనరులకు అదనపు విలువను జోడించడం, రైతుల ఆదాయాలను పెంచడం, పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించడం, స్థానికంగా ఉపాధి అవకాశాలను విస్తరించడం ఈ ప్రణాళికలో కీలక అంశాలుగా ఉండనున్నాయని ఆమె వివరించారు. సమావేశంలో వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు జ్యోతి రమణి, జె జ్యోతి, జిల్లా గణాంక శాఖ ఏడి కే పద్మజ, డిప్యూటీ అర్థగణాంక అధికారి ఆనంద్, ఆర్ అండ్ బి ఈఈ లోకేశ్వరావు, జిల్లా పర్యాటక శాఖ అధికారి జి రామలక్ష్మణరావు, మత్స్య, ప్రకృతి వ్యవసాయం, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677

# డీఎస్పీ నంటూ నమ్మించి నిరుద్యోగులను మోసం చేస్తున్న నకిలీ పోలీసు అరెస్ట్



ప్రజాభూమి బ్యూరో-ఏలూరు జిల్లా
గోల్డ్ బిజినెస్ చేస్తూ, తాను గుంటూరు జిల్లాలో డీఎస్పీ గా పనిచేస్తున్నానని నమ్మిస్తూ అమాయక నిరుద్యోగులు, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మహిళలను మోసం చేస్తున్న బత్తుల శ్రీనివాస్ మట్టపల్లి గ్రామం సూర్యాపేట జిల్లా తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఒక అంతర్రాష్ట్ర నకిలీ పోలీసును ఏలూరు రెండవ పట్టణ పోలీసులు చకచక్యంగా అరెస్ట్ చేశారు.

**నేరస్థాపన విధానం**

పదవ తరగతి వరకు చదువుకున్న నిందితుడు బత్తుల శ్రీనివాస్.. తాను గోల్డ్ బిజినెస్ చేస్తున్నానని, గుంటూరు జిల్లాలో డి.ఎస్.పీ.గా విధులు నిర్వహిస్తున్నానని నమ్మిస్తుంటాడు. నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ ముందుగా వారిని లగ్జరీ హోటళ్లలో తిప్పుతూ నమ్మిస్తాడు. ఆ తర్వాత పోలీస్ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ వారి వద్ద నుండి భారీగా నగదు వసూలు చేసి మోసాలకు పాల్పడుతుంటాడు. ఏలూరుకు చెందిన బాధితులను పరిచయం చేసుకున్న ఈ నిందితుడు, ఎస్.ఐ. ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ పాలిక రంగ వీర బాబు వద్ద రూ. 18 లక్షలు, దండిపాటి గణేష్ వద్ద రూ. 8 లక్షల వరకు వసూలు చేసి మోసం చేసినట్లు పోలీసులు వివరించారు. నిందితుడిపై గతంలో రాజమండ్రి టౌన్, మట్టంపల్లి, సూర్యాపేట, నరసరావుపేట రూరల్, త్రిపురాంతకం, చిలకలూరిపేట పోలీస్ స్టేషన్లలోనూ ఇలాంటి మోసపూరిత కేసులు నమోదై అయ్యాయని తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, డి.ఎస్.పీ. డి. శ్రావణ్ కుమార్ పర్యవేక్షణలో.. II టౌన్ సి.ఐ. కె. అశోక్ కుమార్ ఎస్.ఐ. బి. మధు వెంకట రాజు, హెడ్ కానిస్టేబుల్ కె. రవిచంద్ లతో కూడిన ప్రత్యేక బృందం గాలింపు చర్యలు చేపట్టగా ఆదివారం ఏలూరులోని జె.కె. ప్యాలెస్ లాడ్జిలో గది తీసుకుని ఉన్న నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు.

# కొత్తపేట అభివృద్ధిని చూసి ఓర్వలేకే విమర్శలా?

- మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి వ్యాఖ్యలపై టీడీపీ నేతల ఘాటు స్పందన.
- వ్యక్తిగత ఆరోపణలు మాని అభివృద్ధిపై చర్చకు రావాలని హితవు.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట
కొత్తపేట నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి రాజకీయ విమర్శలకు దిగుతున్నారని నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు మండిపడ్డారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై మాట్లాడకుండా ఎమ్మెల్యే బండారు సత్యానందరావుపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని వారు విమర్శించారు. ప్రజాక్షేత్రంలో ఎవరి పనితీరు ఏమిటో అభివృద్ధి పనులే స్పష్టం చేస్తున్నాయని పేర్కొన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలోని టీడీపీ క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కొత్తపేట నియోజకవర్గానికి చెందిన టీడీపీ ముఖ్య నాయకులు మాట్లాడారు. ఇటీవల మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఎమ్మెల్యే బండారు సత్యానందరావుపై చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు.

**అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?**

ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడం సులభమేనని, కానీ నియోజకవర్గానికి గతంలో ఏం చేశారు? ప్రస్తుతం ఏం జరుగుతోంది? అనే అంశాలపై బహిరంగంగా చర్చించడానికి సిద్ధమా? అని టీడీపీ నేతలు మాజీ ఎమ్మెల్యేను ప్రశ్నించారు. ప్రజలకు అవసరమైన రహదారులు, మౌలిక వసతులు, గ్రామీణాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించకుండా వ్యక్తిగత విమర్శలు చేయడం ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించలేరని అన్నారు.

**పనులే సమాధానం.. విమర్శలు కాదు**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్తపేట నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు వేగం పెరిగిందని టీడీపీ నాయకులు తెలిపారు. కోట్లాది రూపాయలతో వివిధ ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీలు, మౌలిక సదుపాయాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పనితీరు ఏమిటో స్పష్టమవుతుందని అన్నారు. "విమర్శలకు మైక్ ముందు సమాధానం చెప్పడం కంటే.. ప్రజల మధ్య జరుగుతున్న అభివృద్ధి పనులతో సమాధానం చెబుతాం" అని టీడీపీ నేతలు స్పష్టం చేశారు.

**ఆధారాలుంటే బయటపెట్టండి**

ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వాటికి ఆధారాలు ఉంటే ప్రజల ముందుంచాలని టీడీపీ నేతలు సవాల్ చేశారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం, వ్యక్తిగత విమర్శలకు దిగడం వల్ల రాజకీయంగా ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు. అభివృద్ధి పనుల్లో ఎక్కడైనా లోపాలు ఉంటే వాటిని ఆధారాలతో చూపించి పరిష్కారానికి సహకరించాల్సింది పోయి, రాజకీయ ప్రయోజనాల కోసం విమర్శలు చేయడం సరికాదని హితవు పలికారు.



**ప్రజలు అన్నీ గమనిస్తున్నారు**

నాయకుల మాటల కంటే వారి పనితీరును ప్రజలు గమనిస్తున్నారని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, అధికారంలో ఉన్నప్పుడు చేపట్టిన కార్యక్రమాలు, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలు బేరీజు వేసుకుంటున్నారని అన్నారు. కేవలం ఆరోపణలు, విమర్శలతో ప్రజల మద్దతు పొందడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. కొత్తపేట నియోజకవర్గంలో అభివృద్ధి వేగం పెరుగుతుండటాన్ని జీర్ణించుకోలేకే ప్రతిపక్ష నేతలు అసత్య ఆరోపణలు, వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని వారు ఆరోపించారు. అభివృద్ధి పనులకు అడ్డంకులు సృష్టించకుండా, నిర్మాణాత్మక సూచనలు చేసి ప్రజలకు మేలు చేసేలా వ్యవహరించాలని సూచించారు.

**రాజకీయ విమర్శలకు ప్రజలే తీర్పు**

ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆపేది లేదని టీడీపీ నాయకులు స్పష్టం చేశారు. కొత్తపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే ఎమ్మెల్యే బండారు సత్యానందరావు లక్ష్యమని తెలిపారు.

ప్రజలకు అందుతున్న సదుపాయాలు, పూర్తవుతున్న పనులు, ప్రారంభమవుతున్న కొత్త అభివృద్ధి కార్యక్రమాలే తమకు రాజకీయ సమాధానమని అన్నారు. మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఇకనైనా వ్యక్తిగత విమర్శలకు స్వస్తి పలికి నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడాలని, ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని టీడీపీ నేతలు హితవు పలికారు. ఈ సమావేశంలో తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు చిలువూరి సతీష్‌రాజు, సెంట్రల్ డెల్టా ప్రాజెక్టు వైస్‌చైర్మన్ కరుటూరి నరసింహారావు, వాడపల్లి దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆత్మ కమిటీ ఛైర్మన్ జక్కంపూడి బాలాజీ, కొత్తపేట సబ్ డివిజన్ విజిలన్స్ ఒ మోనిటరింగ్ మెంబెర్ పాలింగి రవిచంద్ర, రావులపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి ప్రసాద్ తో పాటు నాలుగు మండలాలకు చెందిన టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరాహ పుష్కరిణి సమీపంలో ఆక్రమణలు తొలగించాలి

**నవరాత్రి వేళ ఆలయ పరిసరాల్లో పందుల సంచారం.. పవిత్రతకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని భక్తుల విజ్ఞప్తి**



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి
ఆగిరిపల్లిలోని వరాహ పుష్కరిణి సమీప స్వయంభూ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్న వేళ, ఆలయ పరిసరాల్లో ఆక్రమణలు, పందుల సంచారం భక్తులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. భక్తులు లేని సమయాల్లో రాత్రివేళ అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. పందుల సంచారంతో ఆలయ పరిసరాల పరిశుభ్రతకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని భక్తులు పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఆక్రమణలను తొలగించడంతో పాటు పందుల సంచారాన్ని అరికట్టి, ఆలయ పవిత్రతను, పరిసరాల పరిశుభ్రతను కాపాడాలని కోరుతున్నారు.



# తేలిన రిజర్వేషన్ - పీఠం తేలాల్సింది ఏ పార్టీకో

**జనరల్ అభ్యర్థుల్లో నిరాశ-బీసీ అభ్యర్థుల్లో ఉత్కంఠ.**

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.
రామచంద్రపురం మున్సిపాలిటీకి ఎట్టకేలకు రిజర్వేషన్ అధికంగా తేలిపోవడంతో కూటమి పొత్తు ధర్మంలో బాగంగా రామచంద్రపురం మున్సిపాలిటీకి టికెట్ ఎవరికీ ఇస్తారో అని కూటమి పార్టీకి చెందిన తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలో ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. దీంతో రామచంద్రపురం మున్సిపాలిటీకి రిజర్వేషన్ బీసీ జనరల్ కేటగిరికి కేటాయించినట్లు మున్సిపల్ కమిషనర్ రాజు తెలియజేశారు. ప్రధానంగా ఇక్కడ మున్సిపాలిటీ జనరల్ కేటగిరికి కేటాయిస్తారని ఇప్పటికే జనసేన పార్టీ శ్రేణులు చాలావరకు వార్డుల్లో తమ ప్రచారాన్ని కొనసాగించుకుంటూ వచ్చారు. అయితే నేటి వరకు ప్రచారం విషయంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు మాత్రం మౌనవ్రతాన్ని పాటించిందనే చెప్పాలి. ఇదిఇలా ఉండగా ఇప్పటికే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆయన తనయుడు నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సూర్య ప్రకాష్ ఆ పార్టీ శ్రేణులతో కలిసి తాజాగా ప్రకటించిన 32 వార్డుల్లో క్రమ ప్రచారాన్ని కొనసాగించుకుని రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో తమ వైకాపా అభ్యర్థిని గెలిపించాలని ఆయా వార్డుల్లో ప్రజలను కోరడంతో పాటు ప్రజా సమస్యలను తెలుసుకుని తమ అభ్యర్థిని రానున్న మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించాలని కోరుతూ ఆయా వార్డుల ప్రజలకు దగ్గరవుతూ ప్రచారం కొనసాగించారు. దీనికి తగ్గట్టుగానే పార్టీ శ్రేణులు సైతం ఉత్సాహంతో భారీగా తరలి వచ్చేవారు. అయితే సోమవారం ప్రకటించిన రిజర్వేషన్తో జనరల్ కేటగిరీలో గల ఆశావాహుల్లో నిరాశనే మిగుల్చింది.




కాజులూరులో ఘనంగా

# "రవితేజ అక్వా ట్రేడర్స్" నూతన వ్యాపార ప్రారంభోత్సవం

**పరిసర ప్రాంతాల ఆక్వా రైతులకు నాణ్యమైన సేవలు.**

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు.
మండల కేంద్రమైన కాజులూరులో కాజులూరు పరిసర ప్రాంత అక్వా సాగుదారులకు నాణ్యమైన సేవలు అందించే లక్ష్యంతో "రవి తేజ అక్వా ట్రేడర్స్" నూతన వ్యాపార సంస్థ ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రొప్రైటర్ గుంటముక్కల శ్రీనాథ్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గొల్లపాలెం విజయలక్ష్మి ఎంటర్ప్రైజెస్ అధినేత శ్రీ తాడి మాచారెడ్డి (రామా రెడ్డి) మరియు శ్రవంతి ట్రేడర్స్ అధినేత దూళిపూడి చంద్రశేఖర్ హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి నూతన వ్యాపారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఆక్వా రంగంలో రైతులకు నాణ్యమైన



ఉత్పత్తులు, నమ్మకమైన సేవలు సకాలంలో అందుబాటులో ఉంచడం ఎంతో అవసరమని, ప్రొప్రైటర్ గుంటముక్కల శ్రీనాథ్ నేతృత్వంలో రవితేజ అక్వా ట్రేడర్స్ స్థానిక రైతులకు ఎంతో మేలు చేకూరుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న అవంతి ఫీడ్స్ లిమిటెడ్ రీజనల్ మేనేజర్ డి.ఎస్.ఎన్. మూర్తి , మరియు సిబ్బంది నూతన సంస్థ నిర్వాహకులకు ఈసందర్భంగా అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవంలో స్థానిక అక్వా రైతులు, వ్యాపారవేత్తలు, శ్రేయోభిలాషులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. ప్రొపరేటర్‌గుంటముక్కల శ్రీనాథ్ కార్యక్రమానికి విచ్చేసి అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# పేకాట శిబిరంపై పోలీసుల దాడి

**8 మంది అరెస్ట్.. రూ.15,100 నగదు స్వాధీనం.**

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట
నార్కిడిమిల్లి గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.15,100 నగదును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అరెస్టు చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసి, ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఏఎస్సై బి. శ్రీనివాసరావు తెలిపారు. గ్రామ శివార్లలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



## గాయిత్రి దేవి అలంకరణలోపార్వతి అమ్మవారు



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు
పాలకొల్లు పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు సోమవారం సాయంత్రం దేవి శరన్నవరాత్రుల సందర్భముగా ఈరోజు శ్రీ అమ్మవారి అలంకరణ గాయిత్రి దేవి అలంకరణలో దర్శనం ఇచ్చుచున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మీసాల రామచంద్ర రావు గారు దంపతులు ఆలయకార్యనిర్వహణాధికారి రాపాక శ్రీనివాస రావు దంపతులు,ఆలయ ధర్మకర్త నాలం సురేఖ వందరపు కుమారి సూపరింటెండెంట్ వాసు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 15,16తేదీల్లో చించినాడ బ్రిడ్జిపైరాకపోకలు నిలిపివేత



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు
చించినాడ బ్రిడ్జిపై రోడ్డు బేరింగ్ మరమ్మతు పనుల నేపథ్యంలో అక్టోబర్ 15వ తేదీ ఉదయం 6 గంటల నుంచి అక్టోబర్ 16వ తేదీ ఉదయం 6 గంటల వరకు 24 గంటల పాటు అన్ని రకాల వాహనాల రాకపోకలను పూర్తిస్థాయిలో నిలిపివేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చించినాడ బ్రిడ్జిపై వాహనాల రాకపోకలు సురక్షితంగా కొనసాగేందుకు అవసరమైన రోడ్డు బేరింగ్ మరమ్మతు పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ పనులను సజావుగా, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించేందుకు ఒకరోజు పాటు వంతెనపై ట్రాఫిక్‌ను పూర్తిగా నిలిపివేయాల్సి వస్తోందని వివరించారు. మరమ్మతు పనులు జరుగుతున్న సమయంలో భారీ వాహనాలు, కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు సహా ఎలాంటి వాహనాలను వంతెనపైకి అనుమతించబోమని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో చించినాడ బ్రిడ్జి మీదుగా ప్రయాణించే ప్రజలు, వాహనదారులు ముందుగానే తమ ప్రయాణాలను ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ ఆంక్షలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా రాకపోకలు సాగించాలని కోరారు. ప్రజల భద్రత, వంతెనపై సురక్షిత రవాణా సౌకర్యాల మెరుగుదల కోసమే ఈ మరమ్మతు పనులు చేపడుతున్నామని, ప్రజలు అసౌకర్యాన్ని అర్థం చేసుకుని జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## వైభవంగా లక్ష్మీనరసింహస్వామి శాంతి కల్యాణం.. స్వామివారికి రూ.7 లక్షల వెండి నాగాభరణం సమర్పణ





ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి
ఆగిరిపల్లి గ్రామంలోని శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహస్వామి దివ్యక్షేత్రంలో సోమవారం విశేష పూజలు, శాంతి కల్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆగిరిపల్లికి చెందిన ప్రముఖ బంగారు వ్యాపారవేత్త యండూరు ప్రణీత్, అలేఖ్య దంపతులు సుమారు రూ.7 లక్షల విలువైన వెండి నాగాభరణాన్ని స్వామివారికి భక్తిపూర్వకంగా సమర్పించారు. తొలుత విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం నిర్వహించి, నూతనంగా సమర్పించిన వెండి నాగాభరణానికి వాస్తు హోమం జరిపించారు. అనంతరం స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి, శాస్త్రోక్తంగా శాంతి కల్యాణ మహోత్సవాన్ని జరిపించారు. వేదమంత్రాల నడుమ సాగిన పూజా కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. స్వామివారి అనుగ్రహం సమస్త ప్రజలపై ఉండాలని భక్తులు ప్రార్థించారు. కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు వేదాంతం శేషబాబు, అనంతకృష్ణ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అన్నప్రసాద వితరణ కూడా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి సీహెచ్ సాయి పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలు జరిగాయి.

## జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు వై. శ్రీనివాసరావు ఎంపిక

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట
గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో మాస్టర్ అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండి యా ఆధ్వర్యంలో ఈ నెల 10, 11 తేదీల్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం ఆవిడి గ్రామం చప్పిడివారి పాలెం హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు (పీడీ) వై. శ్రీనివాసరావు (వైఎస్ఆర్) ప్రతిభ కనబరి చారు. మాస్టర్ అథ్లెటిక్స్‌లో భాగంగా నిర్వహించిన షాట్‌పుట్ విభాగంలో ప్రథమ స్థానం, డిస్కస్ త్రోలో ద్వితీయ స్థానం, ట్రిపుల్ జంప్‌లో ద్వితీయ స్థానం సాధించి సత్తా చాటారు. ఈ ప్రతిభ తో వచ్చే జనవరి 2027లో ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో నిర్వహించనున్న జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు వై. శ్రీనివాసరావు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల చప్పిడివారిపాలెం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. వై. శ్రీనివాసరావును అభినందించి, జాతీయ స్థాయి పోటీల్లోనూ విజయాలు సాధించి జిల్లాకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



# ప్రజాభూమి



## తాళ్లపూడిలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

రానున్న ప్రాంతీయ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల్లో భద్రతా భావం పెంపొందించేందుకు తాళ్లపూడిలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్, సీఐ విజయబాబు పర్యవేక్షణ లో ఎస్సై టి. రామకృష్ణ ఆధ్వర్యంలో సుమారు 30 మంది పోలీసులు ప్రధాన రహదారిపై కవాతు చేపట్టారు. ఎన్నికల్లో ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. పాత నేరస్తులను బైండోవర్ చేస్తామని తెలిపారు.

## పూర్వాంశి స్కందకి రెండు రజత పథకాలు

ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు



ఒర్కిడ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో రెండవ తరగతి చదువుతున్న పూర్వాంశి స్కంద, ఏలూరులోని సాప్ స్కేటింగ్ రింక్‌లో నిర్వహించిన ఏలూరు జిల్లా స్థాయి ఇన్‌లైన్ స్కేటింగ్ పోటీలలో రెండు రజత పతకాలు సాధించి పాఠశాలకు కీర్తి ప్రతిష్ఠలు తీసుకొచ్చింది. 6-8 సంవత్సరాల వయస్సు విభాగంలో పోటీ పడిన ఆమె, రింక్-4 మరియు రింక్-5 విభాగాల్లో రజత పతకాలను గెలుచుకుంది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీలలో ఏలూరు జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహించేందుకు ఆమె ఎంపికైంది.ఈ విద్యార్థిని పాఠశాల చైర్మన్ మేడా మోహన రావు, డైరెక్టర్లు డా. గొల్లపూడి రవిబాబు, మేడా శ్రీ హర్ష, దీప్తి, ప్రిన్సిపల్ అనూప్ శ్రీశైలం అభినందించారు.

## స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యం

-ధర్మరాజు, అప్పలనాయుడు

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు



త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏలూరు పార్లమెంట్ పరిధిలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలని జనసేన నాయకులకు పార్లమెంట్ సమన్వయకర్తలు పట్సమట్ల ధర్మరాజు,రెడ్డి అప్పలనాయుడు పిలుపునిచ్చారు. ఏలూరు జనసేన పార్టీ కార్యాలయంలో రెడ్డి అప్పలనాయుడు అధ్యక్షతన సోమవారం పార్లమెంట్ సేవాదళ్ కమిటీ, సపోర్ట్ టీమ్ నాయకులు,కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ,మాజీ జెడ్పీటీసీ పొల్నాటి బాబ్జీ, జనసేన నాయకురాలు కస్తూరి సాయి తేజస్విని హాజరయ్యారు.ఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల వ్యూహాలు,క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణుల సమన్వయంపై దిశానిర్దేశం చేశారు.కూటమి పార్టీల మధ్య సమన్వయంతో పనిచేస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.స్థానిక ఎన్నికల్లో కూటమి విజయం సాధిస్తే ఏలూరు ప్రాంత సమగ్రాభివృద్ధికి మరింత అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఇళ్ల శ్రీనివాస్, చింతలపూడి మార్కెట్ యార్డు చైర్మన్ చీదరాల మధుబాబు,జనసేన నాయకులు,సేవాదళ్, సపోర్ట్ టీమ్ సభ్యులు,వీర మహిళలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముసునూరులో గ్యాస్ ప్రమాదం: తాటాకు ఇల్లు దగ్ధం!

ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు



ఏలూరు జిల్లా ముసునూరు గ్రామంలో గ్యాస్ ప్రమాదం కారణంగా తాటాకు ఇల్లు దగ్ధమైంది. ఈ ఘటనలో ఇంట్లోని నగదు, బంగారం, ఇతర విలువైన వస్తువులకు నష్టం వాటిల్లినట్లు సమాచారం. సుమారు రూ.2 లక్షల ఆస్తి నష్టం జరిగి ఉండవచ్చని స్థానిక వీఆర్వో ప్రజ్ఞ అంచనా వేసినట్లు తెలిసింది. ప్రమాద సమయంలో ఇంట్లో ఉన్న దంపతులు వెంటనే బయటకు రావడంతో ప్రాణాపాయం తప్పింది.టీ కాస్తుండగా గ్యాస్ ప్రమాదం బాధిత కుటుంబానికి చెందిన ఇంట్లో వంట గదిలో టీ కాస్తున్న సమయంలో గ్యాస్ లీకై మంటలు చెలరేగినట్లు గంగాదేవి తెలిపారు. మంటలు వేగంగా వ్యాపించడంతో తాటాకు ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ప్రమాద సమయంలో ఇంట్లో ఉన్న గంగాదేవి దంపతులు భయాందోళనకు గురై వెంటనే బయటకు రావడంతో ప్రాణాలతో బయటపడ్డారు.ఈ ప్రమాదంలో ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో పాటు ఇంట్లోని వస్తువులకు నష్టం వాటిల్లింది. ఆస్తి నష్టానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.బాధిత కుటుంబాన్ని పరామర్శించిన టీడీపీ గ్రామ అధ్యక్షుడు ప్రమాదం గురించి తెలుసుకున్న ముసునూరు టీడీపీ గ్రామ అధ్యక్షుడు గార్లపాటి నరసింహారావు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పి, ఈ కష్ట సమయంలో కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఉన్న ఇల్లు అగ్నిప్రమాదంలో దగ్ధం కావడంతో బాధిత కుటుంబం ఇబ్బందుల్లో పడింది. సంబంధిత అధికారులు నష్టాన్ని పరిశీలించి, బాధిత కుటుంబానికి తగిన సహాయం అందించాలని స్థానికులు కోరారు.

## గ్రామీణ అభివృద్ధికి ప్రాధాన్యం.. రూ.కోటితో పనులకు శ్రీకారం

### కృష్ణవరంలో రూ.80 లక్షలు, ఆగిరిపల్లిలో రూ.20 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థ సారథి తెలిపారు. సోమవారం కృష్ణవరం గ్రామంలో రూ.80 లక్షలతో చేపట్టనున్న సామాజిక భవనం, రహదారి, కల్వర్టు నిర్మాణ పనులకు, ఆగిరిపల్లిలో రూ.20 లక్షలతో నిర్మించనున్న ముదిరాజుల సామాజిక భవనానికి భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో మిగిలిన అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేస్తామని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు. వర్షాకాలంలో నీటి నిల్వలు, మురుగునీటి పారుదల సమస్యల పరిష్కారానికి నిర్మాణ పనులు దోహదపడతాయని పేర్కొన్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు.

కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గంగిరెద్దుల సంఘ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అసంక్రమిత వ్యాధులపై అవగాహన కల్పించిన వైద్యులు



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం ఆగిరిపల్లి మండలం సురవరం గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు డాక్టర్ జి. సంధ్య ప్రియ సంక్రమికేతర వ్యాధులపై అవగాహన కల్పించారు. మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడంతో పాటు ప్రతిరోజూ వ్యాయామం చేయాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సురవరం మాజీ సర్పంచ్ కోసూరి సుబ్బరాజు, కృష్ణవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు కొండిశెట్టి శ్రీనివాసరావు, ప్రజారోగ్య నర్సు శాంతకుమారి, ఆరోగ్య పర్యవేక్షకుడు జె. జోషి, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సీఐఐ ప్రాంతీయ సదస్సులో పాల్గొన్న పోలవరం జిల్లా కలెక్టర్ కే దినేష్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి-రంపచోడవరం

కాకినాడ జేఎన్టీయూ ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ప్రాంతీయ సదస్సుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సదస్సులో పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, పారిశ్రామిక అభివృద్ధి, యువతకు ఉపాధి కల్పన, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై ప్రసంగించారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం అవసరమైన అనుమతులు, ప్రోత్సాహకాలను వేగంగా అందిస్తుందని, పారిశ్రామికవేత్తలు రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ ఈ సదస్సులో పాల్గొనడం ద్వారా జిల్లాలో పెట్టుబడులు, పారిశ్రామిక అవకాశాలు, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన అంశాలకు ప్రాధాన్యం లభించనుందన్నారు.




పరిశ్రమల ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతోపాటు, గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, ఆర్థిక అభివృద్ధికి మరింత ఊతం లభించే అవకాశం ఉందనీ, ఇటువంటి సదస్సుల్లో పాల్గొనడం ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్దన్ రెడ్డి, కందుల దుర్గేష్, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎంపీలు హరీష్ మాధుర్, సానా సతీష్ బాబు, సీఐఐ ఆంధ్రప్రదేశ్ వైస్ చైర్మన్ సాంబశివ రావు, కాకినాడ , డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్లు, పారిశ్రామిక రంగ ప్రతినిధులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు

## మూడు మండలాల్లో ఎమ్మెల్యే శిరీషాదేవి పర్యటన. అభివృద్ధి పనులకు శ్రీకారం

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

రాష్ట్ర శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి మంగళవారం (అక్టోబర్ 13) రంపచోడవరం, కూనవరం, వి.ఆర్.పురం మండలాల్లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పలు అధికారిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు.



ఉదయం 11 గంటలకు రంపచోడవరం ఐటీడీఏ ప్రాంగణంలో నిర్వహించే అంతర్జాతీయ బధిరుల వారోత్సవం, అంతర్జాతీయ సంకేత భాషా దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారు.

మధ్యాహ్నం 12.30 గంటలకు కూనవరం మండల కేంద్రంలో నిర్వహించే ఎచ్చువారి ఓని అలంకరణ వేడుకల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు వి.ఆర్.పురం మండలం శ్రీరామగిరిలోని శ్రీ సుందర సీతా రామచంద్ర స్వామివారి దేవస్థాన అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించనున్నారు.



అనంతరం మధ్యాహ్నం 3.30 గంటలకు రేఖపల్లి పంచాయతీ పరిధిలోని అన్నవరం వాగుపై రూ.1.10 కోట్ల వ్యయంతో నిర్మించిన వంతెనను ఎమ్మెల్యే ప్రారంభించనున్నారు.

### కార్యక్రమాలను విజయవంతం చేయాలి

ఎమ్మెల్యే పర్యటనలో భాగంగా నిర్వహించే అన్ని కార్యక్రమాలకు ఎన్డీఏ కూటమి భాగస్వామ్య పార్టీలైన తెలుగుదేశం, జనసేన, బీజేపీ మండల అధ్యక్షులు, నామినేటెడ్ పదవుల్లో ఉన్న సభ్యులు, అనుబంధ కమిటీల సభ్యులు, ప్రజాప్రతినిధులు, యూనిట్, క్లస్టర్ ఇన్‌చార్జీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్ పిలుపునిచ్చారు.

- పొత్తు ధర్మానికి కట్టుబడి.. ఐకమత్యంతో ముందుకు సాగాలి
- బీసీల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి సుభాష్ పిలుపు.

# ఎన్టీఆర్ స్ఫూర్తితో బీసీలకు రాజకీయ ప్రాధాన్యత

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.

బీసీల అభ్యున్నతి, రాజకీయ సాధికారత, సామాజిక అభివృద్ధే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్నెముకగా నిలుస్తున్నారని, బీసీల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. బీసీలకు రిజర్వేషన్లు, రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంలో ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.రామచంద్రపురం పట్టణంలోని లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి బీసీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి వాసంశెట్టి సుభాష్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుత్తుల సాయి, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, బీసీ కులాల ఐక్యవేదిక నాయకుడు పెంద్ర రమేష్ తదితరులు హాజరయ్యారు. నియోజకవర్గంలోని వివిధ బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన ఘనత ఎన్టీఆర్‌దే..

ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటే బీసీలు.. బీసీలు అంటే తెలుగుదేశం పార్టీ అనే అనుబంధం దశాబ్దాలుగా కొనసాగుతోందన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన ఎన్టీఆర్ బీసీలకు రాజకీయంగా గుర్తింపు కల్పించేందుకు స్థానిక సంస్థల్లో 20 శాతం రిజర్వేషన్లు ప్రవేశపెట్టారని ఈసందర్భంగా గుర్తు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచారని తెలిపారు. గత వైఎస్సార్‌సీపీ గొడ్డలి పార్టీ ప్రభుత్వ హయాంలో బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించారని మంత్రి విమర్శించారు. బీసీల హక్కుల గురించి మాట్లాడే ముందు గతంలో వారి రాజకీయ ప్రాతినిధ్యానికి జరిగిన నష్టంపై వైఎస్సార్‌సీపీ సమాధానం చెప్పాలని అన్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేందుకు ఎన్డీఏ కూటమి ప్రయత్నించగా, వైఎస్సార్‌సీపీ అడ్డంకులు సృష్టించిందని ఆరోపించారు. చట్టబద్ధంగా రిజర్వేషన్లు కల్పించే విషయంలో ఎదురైన న్యాయపరమైన అడ్డంకుల నేపథ్యంలోనూ, బీసీలకు ఇచ్చిన మాటకు కట్టుబడి పార్టీపరంగా 34 నుంచి పైబడి ప్రాతినిధ్యం కల్పించేందుకు కూటమి కృషి చేస్తుందని మంత్రి తెలిపారు.

కొంతమంది వైఎస్సార్‌సీపీ నాయకులు రాజకీయ ప్రయోజనాల కోసం బీసీ కులాల పేరును ఉపయోగించుకుంటున్నారని మంత్రి సుభాష్ విమర్శించారు. అవినీతి ఆరోపణలు ఎదురైనప్పుడు లేదా చట్టపరమైన ఇబ్బందులు వచ్చినప్పుడు మాత్రమే బీసీ కులాన్ని ప్రస్తావిస్తూ రాజకీయాలు చేయడం సరికాదన్నారు. బీసీల సంక్షేమం కోసం నిజాయితీగా పనిచేయడమే నాయకుల బాధ్యత కావాలని పేర్కొన్నారు.తనపై కొంతమంది రాజకీయంగా బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని, తాను లేదా తన కార్యక్రమాల్లో అవినీతి జరిగినట్లు ఎవరైనా నిరూపిస్తే సమాధానం చెప్పేందుకు సిద్ధంగా



ఉన్నానని సవాల్ విసిరారు.

### కూటమి నిర్ణయాలకు కట్టుబడి పనిచేయాలి

ఎన్డీఏ కూటమి తీసుకునే నిర్ణయాలకు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు కట్టుబడి ఉండాలని మంత్రి పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి తరపున ఎవరికి అవకాశం కల్పించినా, వారిని గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా పనిచేయాలని కోరారు. ఈ మేరకు నాయకులు, కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. కులమతాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ముందుకు సాగుతోందని, బీసీలంతా ఐకమత్యంతో ఉండి ప్రజాసేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు.

### బీసీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం - గుత్తుల సాయి

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుత్తుల సాయి మాట్లాడుతూ.. బీసీలకు పార్టీపరంగా 34 శాతం రిజర్వేషన్లు కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బీసీలకు ఇచ్చిన మాట కు కట్టుబడి కూటమి ప్రభుత్వం రిజర్వేషన్ల అమలుకు చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.

### బీసీలంతా ఐకమత్యంగా ఉండాలి.: సత్యం

సమ్మేళనానికి అధ్యక్షత వహించిన కూటమి పార్టీ సీనియర్ నాయకుడు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ.. బీసీలంతా ఐకమత్యంగా ఉండి ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు అండగా నిలవాలని కోరారు. కులమతాలకు అతీతంగా అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి పనిచేస్తోందని తెలిపారు.

బీసీ సంఘాల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేసుకోవడంతో పాటు, ప్రజల సమస్యల పరిష్కారానికి నాయకులంతా సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

### కూటమి ఐక్యతతో స్థానిక సంస్థల్లో ముందుకు సాగుదాం

ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్ మాట్లాడుతూ బీసీల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. కూటమి అధిష్టానం నిర్ణయాలకు అనుగుణంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ కూటమి పార్టీల మధ్య ఐక్యతే ప్రజాసేవకు బలమని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో కూటమి నిర్ణయాలకు కట్టుబడి, సమష్టి కృషితో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్యవేదిక నాయకుడు పెంద్ర రమేష్‌తో పాటు దంగేటి గౌరీశంకర్, మేడిశెట్టి సూర్యనారాయణ, సనపల ధనరాజు, వనుం వీరబ్రహ్మం,టేకుమూడి, సత్యనారాయణ, వెదుర్లయ్య, కుడు పూడి పణితేజ, బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. బీసీల ఐక్యత, రాజకీయ ప్రాతినిధ్యం, సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.

# రిజర్వేషన్లతో రాజకీయం రసవత్తరం...!

## -ఆశావహుల లెక్కలు తలకిందులు.. - గెలుపు గుర్రాల వేటలో పార్టీలు




ప్రజాభూమి, హిందూపురం టౌన్

మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్లు రాజకీయ పార్టీల్లో కొత్త చర్చకు తెరలేపాయి. ఎన్నికల కమిషన్ రిజర్వేషన్లను ప్రకటించడంతో ఆయా పట్టణాల్లో రాజకీయ సమీకరణాలు మారనున్నాయి. ఇప్పటి వరకు తమకు అనుకూలంగా పరిస్థితులున్నాయని భావించిన కొందరు ఆశావహులు తాజా రిజర్వేషన్లతో ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాల్సిన పరిస్థితి ఏర్పడగా, మరికొందరిలో పోటీ చేయాలనే ఆశలు చిగురిస్తున్నాయి. ముఖ్యంగా హిందూపురం, కదిరి, గుంతకల్లు వంటి రాజకీయంగా ప్రాధాన్యం ఉన్న పట్టణాల్లో రిజర్వేషన్లు పార్టీల అభ్యర్థుల ఎంపికపై ఎలాంటి ప్రభావం చూపుతాయన్నది ఆసక్తికరంగా మారింది. రిజర్వేషన్ల ప్రకటనతో ఎన్నికల సమరం ప్రారంభానికి ముందే రాజకీయ వేడి పెరుగుతోంది.

**ఆశావహుల ఆశలకు పరీక్ష**

అనంతపురం కార్పొరేషన్ బీసీ జనరల్‌కు కేటాయించగా, ధర్మవరం, పెనుకొండ, తాడిపత్రి, పుట్టపర్తి, రాయదుర్గం అన్‌రిజర్వుడ్ కేటగిరీలో ఉన్నాయి. కళ్యాణదుర్గం జనరల్ మహిళకు, గుంతకల్లు, మడకశిర బీసీ మహిళకు, కదిరి, హిందూపురం బీసీ జనరల్‌కు, గుత్తి ఎస్సీ మహిళకు కేటాయించినట్లు ప్రకటించారు. ఈ కేటాయింపులు ఆయా పట్టణాల్లో అభ్యర్థుల ఎంపికకు కీలకంగా మారనున్నాయి. ముఖ్యంగా హిందూపురం మున్సిపాలిటీ బీసీ జనరల్‌కు కేటాయించడంతో బీసీ వర్గాలకు చెందిన ఆశావహుల్లో పోటీపై ఆసక్తి పెరిగే అవకాశం ఉంది. అయితే రిజర్వేషన్ అనుకూలంగా ఉందనే కారణంతోనే టికెట్ ఖాయమవుతుందని భావించలేని పరిస్థితి. పార్టీ కోసం చేసిన పని, ప్రజల్లో ఉన్న పరిచయాలు, స్థానికంగా ఉన్న బలం, ఎన్నికల్లో ఖర్చు భరించే సామర్థ్యం, ప్రత్యర్థి పార్టీల వ్యూహాలను ఎదుర్కొనే సత్తా వంటి అంశాలు అభ్యర్థుల ఎంపికలో కీలకం కానున్నాయి. ఇప్పటికే రాజకీయంగా చురుగ్గా ఉన్న నాయకులు తమ అనుచరులు, మద్దతుదారులతో చర్చలు సాగించే అవకాశం ఉంది.

**పార్టీలకు అసలు పరీక్ష ఇప్పుడే...!**

రిజర్వేషన్ల ప్రకటనతో రాజకీయ పార్టీలకు అసలు పరీక్ష ప్రారంభం కానుంది. అధికార కూటమి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు ఇతర పార్టీలు తమ బలాబలాలను అంచనా వేసుకుని అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేయాల్సి ఉంటుంది. ఒకే స్థానంపై పలువురు నాయకులు ఆశలు పెట్టుకున్న చోట టికెట్ కేటాయింపు పార్టీలకు సవాలుగా మారవచ్చు. ఎవరికీ టికెట్ ఇవ్వాలి, ఎవరిని బుజ్జగించాలి, ఎవరిని బరిలోకి దింపితే ప్రత్యర్థికి గట్టి పోటీ ఇవ్వగలరనే అంశాల చుట్టూ అంతర్గత చర్చలు సాగనున్నాయి. అభ్యర్థుల ఎంపికలో సామాజిక సమీకరణాలు కూడా కీలక పాత్ర పోషించనున్నాయి. రిజర్వేషన్‌కు అర్హత కలిగిన అభ్యర్థి కావడంతో పాటు, ఆయా ప్రాంతాల్లో ప్రజలతో సంబంధాలు కలిగి ఉండటం, పార్టీ శ్రేణులను సమన్వయం చేయగలగడం, ప్రత్యర్థుల వ్యూహాలను తిప్పికొట్టగలగడం వంటి అంశాలకు ప్రాధాన్యం పెరగనుంది. స్థానిక నాయకత్వం సూచనలు, పార్టీ అధిష్ఠానం నిర్ణయాలు, క్షేత్రస్థాయిలో గెలుపు అవకాశాలపై సర్వేలు అభ్యర్థుల ఎంపికను ప్రభావితం చేసే అవకాశం ఉంది.

**అసంతృప్తులే ప్రత్యర్థులవుతారా..?**

ఇప్పటికే హిందూపురంతో పాటు ఉమ్మడి అనంతపురం జిల్లాలో అనంతపురం కార్పొరేషన్, కదిరి, రాయదుర్గం, ధర్మవరం పురపాలక సంఘాల్లో టికెట్ ఆశించి భంగపడే నాయకులు పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటారా... లేక తిరుగుబాటు అభ్యర్థులుగా బరిలోకి దిగుతారా అన్నది కూడా ఆసక్తికరంగా మారనుంది. ఒకే సామాజిక వర్గంలో పలువురు ఆశావహులు ఉండటం, స్థానికంగా నాయకుల మధ్య పోటీ నెలకొనడం వంటి పరిస్థితులు పార్టీల విజయావకాశాలపై ప్రభావం చూపవచ్చు. అసంతృప్తులను బుజ్జగించి పార్టీ శ్రేణులను ఏకతాటిపైకి తీసుకురావడం నాయకత్వానికి ముఖ్యమైన బాధ్యతగా మారనుంది. రిజర్వేషన్లు అభ్యర్థులకు పోటీ చేసే అవకాశాన్ని కల్పించినప్పటికీ, చివరకు ప్రజల విశ్వాసాన్ని పొందిన వారికే విజయావకాశాలు ఉంటాయి. స్థానిక సమస్యలపై అవగాహన, ప్రజలకు అందుబాటులో ఉండటం, పట్టణ అభివృద్ధిపై స్పష్టమైన కార్యాచరణ, పార్టీకి ఉన్న ప్రజాబలం ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయనున్నాయి.

**గెలుపు గుర్రాల కోసం అన్వేషణ**

రిజర్వేషన్ల ప్రకటనతో రాజకీయ పార్టీలకు అభ్యర్థుల ఎంపికపై స్పష్టత వచ్చినప్పటికీ, గెలుపు గుర్రాలను గుర్తించడం మాత్రం అంత సులభం కాదు. సామాజిక సమీకరణాలు, వ్యక్తిగత ప్రజాబలం, పార్టీ పట్ల విధేయత, స్థానిక పరిస్థితులను బేరీజు వేసుకున్న తర్వాతే తుది నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. అభ్యర్థుల ఎంపికలో చిన్న పొరపాటు కూడా ప్రత్యర్థులకు అవకాశంగా మారవచ్చు. మున్సిపల్ ఎన్నికల్లో ఎవరు బరిలోకి దిగుతారు, ఎవరికి పార్టీలు అవకాశం కల్పిస్తాయి, టికెట్ దక్కని వారు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు, రిజర్వేషన్లను తమకు అనుకూలంగా మలుచుకునే పార్టీ ఏది, అనే ప్రశ్నలకు రానున్న రోజుల్లో సమాధానాలు లభించనున్నాయి. మొత్తానికి రిజర్వేషన్ల ప్రకటన ఎన్నికల రాజకీయాలకు తొలి మలుపు కాగా, అభ్యర్థుల ఎంపిక, అసంతృప్తుల నిర్వహణ, ప్రజల్లోకి వెళ్లే వ్యూహాలే పార్టీలకు అసలైన అగ్నిపరీక్షగా నిలవనున్నాయి.

# సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన శాఖ ప్రారంభం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణ నడిబొడ్డున అంబేద్కర్ సర్కిల్ సమీపంలోని సాగర్ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ భవనంలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 47వ శాఖను సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హిందూపురం మున్సిపల్ కమిషనర్ వి.మల్లికార్జున, బ్యాంకు ప్రాంతీయ మేనేజర్ జి.వి.రమణారావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి నూతన శాఖను ప్రారంభించారు. అంతకుముందు వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ మేనేజర్ జి.వి.రమణారావు మాట్లాడుతూ, తిరుపతి కేంద్రంగా తమ బ్యాంకు ప్రాంతీయ కార్యాలయం సేవలందిస్తోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 45 శాఖలు ఉండగా, సోమవారం గిద్దలూరులో 46వ శాఖను, హిందూపురంలో 47వ శాఖను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం నుంచే దేశ ప్రజలకు సేవలందిస్తున్న సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 117 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర ఉందని పేర్కొన్నారు. పట్టణ ప్రజలకు, ఖాతాదారులకు బ్యాంకింగ్ సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో హిందూపురంలో నూతన శాఖను ఏర్పాటు చేసినట్లు వివరించారు. బ్యాంకు ద్వారా అందించే వివిధ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శాఖ మేనేజర్ మీనాక్షి, అసిస్టెంట్ మేనేజర్ కేశవ కోరారు. జన్‌ధన్ పథకం కింద జీరో బ్యాలెన్స్ ఖాతాలు, రైతులకు పంట రుణాలు, బంగారు ఆభరణాలపై రుణాలు, విద్యార్థులకు విద్యా రుణాలు తదితర సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సరస్వతి వెంకటేశులు, న్యాయవాదులు శ్రీనివాసరెడ్డి, కరణం శ్రీనివాసులు, బ్యాంకు ఇంజినీర్ చంద్రశేఖర్, ఖాతాదారులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

# అక్రమ సస్పెన్షన్లు వెంటనే రద్దు చేయాలి

## -ఆర్టీసీ ఉద్యోగులు నిరసన



ప్రజాభూమి, హిందూపురం టౌన్

అక్రమ సస్పెన్షన్లు, చార్జిషీట్లు వేయడాన్ని నిరసిస్తూ ఆర్టీసీ ఉద్యోగులు సోమవారం ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. 1/19 సర్క్యులర్‌కు విరుద్ధంగా సస్పెన్షన్లు, ఛార్జ్‌షీట్ల జారీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డీపీటీఓ మొండి వైఖరికి నిరసనగా విధులకు హాజరైన ఉద్యోగులు శ్రీ సత్యసాయి జిల్లాలోని ఆరు ఆర్టీసీ డిపోల్లో 1/19 సర్క్యులర్‌కు విరుద్ధంగా అక్రమ సస్పెన్షన్లు, ఛార్జ్‌షీట్లు జారీ చేస్తున్నారంటూ ఉద్యోగ సంఘాలు నిరసన బాట చేపట్టారు. ఈ చర్యలను వ్యతిరేకిస్తూ జిల్లా డీపీటీఓ మొండి వైఖరిని నిరసిస్తూ ఎంఎంయూఏ రీజినల్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు రెండు రోజుల ఆందోళనకు దిగారు. ఈ నిరసనలో భాగంగా హిందూపురం ఆర్టీసీ డిపో చైర్మన్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో తొలిరోజు ఉద్యోగులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. విధులు నిర్వహిస్తూనే తమ నిరసనను వ్యక్తం చేస్తూ, ఉద్యోగులపై నిబంధనలకు విరుద్ధంగా చర్యలు తీసుకోవడాన్ని వ్యతిరేకించారు.

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి, నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షుడు రంగనాథ్, డిపో కార్యదర్శి వెంకటేష్‌తో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

# పీఎంఎంఎస్‌వైతో మత్స్యకారులకు ఆర్థిక భరోసా

## చిక్కవడియార్ చెరువులో 1,46,770 చేప పిల్లల విడుదల.. కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ





ప్రజా భూమి శింగనమల

బుక్కరాయసముద్రం, మండలం కేంద్రంలోని చిక్కవడియార్ చెరువులో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్‌వై) పథకం మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాల పెంపునకు దోహదపడుతుందని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. బుక్కరాయసముద్రం మండలంలోని చిక్కవడియార్ చెరువులో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి ఆమె చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా చెరువులో 1,46,770 ఐఎంసీ చేప పిల్లలను విడుదల చేశారు. పథకం నిబంధనల ప్రకారం 40 శాతం సబ్సిడీ వర్తిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యరంగ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. చెరువుల్లో చేపల పెంపకాన్ని ప్రోత్సహించడం ద్వారా ఉత్పత్తి పెరగడంతో పాటు మత్స్యకార కుటుంబాలకు మెరుగైన ఆదాయం లభిస్తుందని అన్నారు. విడుదల చేసిన చేప పిల్లలను సంరక్షించడం, నీటి నాణ్యతను కాపాడటం, శాస్త్రీయ పద్ధతుల్లో చేపల పెంపకం చేపట్టడంపై మత్స్యశాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. శింగనమల, నియోజకవర్గంలోని చెరువులు, జలవనరులను సమర్థవంతంగా వినియోగించుకుని మత్స్యకారులకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

**పిల్లల భద్రతపై అప్రమత్తంగా ఉండాలి**

దసరా సెలవుల నేపథ్యంలో తల్లిదండ్రులు పిల్లల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే కోరారు. పిల్లలను చెరువులు, బావులు, కుంటల వద్దకు ఒంటరిగా వెళ్లనివ్వకుండా, నీటి ప్రాంతాల్లో ఆడుకోకుండా పర్యవేక్షించాలని సూచించారు. ప్రమాదాలు జరగకుండా ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుహాస్ కుమార్, డీడీ ఫిషరీస్ హీరా నాయక్, డిప్యూటీ డైరెక్టర్ విజయకృష్ణ, మత్స్యశాఖ అధికారులు, మత్స్యకార సంఘం అధ్యక్షుడు నగేష్, ఇరిగేషన్ అధికారులు, తహసీల్దార్, ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, మత్స్యకార కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

# వేసవి నీటి ఎద్దడి నివారణకు చెరువులకు నీరివ్వండి!

## జిల్లా కలెక్టర్‌కు మాజీ సర్పంచ్ సాకే రామాంజనేయులు వినతి



ప్రజా భూమి నార్పల

నార్పల మండలం దుర్గం, దండు వారిపల్లి చెరువులకు నీటిని విడుదల చేసి నింపాలని దుర్గం గ్రామ మాజీ సర్పంచ్ సాకే రామాంజనేయులు కోరారు. సోమవారం అనంతపురం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో గ్రామాల్లో తాగునీటి బోర్లలో నీటి లభ్యత తగ్గిపోయిందని, రైతులు సైతం సాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రానున్న వేసవిలో నీటి ఎద్దడి తీవ్రం కాకుండా ఇప్పటి నుంచే ముందస్తు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రెండు చెరువులను నీటితో నింపితే భూగర్భ జలమట్టాలు పెరిగి పరిసర గ్రామాల్లో తాగునీటి సమస్య తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సాకే రామాంజనేయులు తెలిపారు.

# కళ్యాణదుర్గం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవితో కలిసి పాల్గొన్నాను. ఈ కార్యక్రమంలో 43 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.35 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చుల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి, పేదల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్కరూ వైద్య చికిత్సకు దూరం కాకూడదనే లక్ష్యంతో అర్హులైన బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోంది. ప్రజల కష్టాల్లో తోడుగా నిలుస్తూ, అవసరమైన సమయంలో ఆదుకుంటూ, ప్రతి కుటుంబానికి భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా నిరంతరం కృషి చేస్తాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులకు ధన్యవాదాలు తెలిపారు.





# శ్రీ బ్రహ్మచారిణి దేవి అలంకారంలో శ్రీ దుర్గమ్మ

## - ఆలయ వ్యవస్థాపకుడు ఎం.రవికుమార్ రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని సాయినగర్ లో వెలసిన శ్రీ దుర్గాదేవి ఆలయంలో శ్రీ బ్రహ్మచారిణి దేవి అలంకారంలో శ్రీ దుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చినట్లు ఆలయ వ్యవస్థాపకుడు ఎం.రవికుమార్ రెడ్డి వెల్లడించారు. దసరా ఉత్సవాల్లో భాగంగా సోమవారం రెండో రోజు ఆలయ అర్చకులు శాకల్య విష్ణుశర్మ నేతృత్వంలో దుర్గమ్మకు పంచామృత అభిషేకం, నివేదన, మంత్రపుష్పం, మహా మంగళ హారతి తదితర విశేష పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ దుర్గమ్మ బ్రహ్మచారిణి దేవిగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. పలువురు భక్తులు తాత్కాలిక ఉభయదారులుగా వ్యవహరించారు. వీరిని దుశ్శాలువతో సత్కరించి అమ్మవారి చీరను అందజేసి వేద మంత్రోచ్చారణతో ఆశీర్వదించారు. అలాగే భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. 10 రోజుల పాటు శ్రీచక్రార్చన, సహస్రనామార్చన, కలశపూజ, జపహోమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకుడు వివరించారు. ఈనెల 20న మధ్యాహ్నం శమీ దర్శనం అనంతరం సాయంత్రం 4 గంటలకు అంగరంగ వైభవంగా మంగళ వాయిద్యాల నడుమ బాణసంచాలతో శ్రీ దుర్గమ్మ తల్లి గ్రామోత్సవాన్ని ఏర్పాటు చేశామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దుర్గమ్మను దర్శించుకుని ఆశీస్సులు పొందాలని కోరారు.

# రోడ్డు గుంతకు మరమ్మతులు చేపట్టిన ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్

## వాహనదారుల ప్రాణ భద్రతకు ప్రాధాన్యం



ప్రజాభూమి,పులివెందుల

వాహనదారుల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఏర్పడిన గుంతకు ట్రాఫిక్ సీఐ ప్రసాదరావు మరమ్మతులు చేపట్టారు. డీఎస్పీ మురళి ఆదేశాల మేరకు పార్నపల్లి రింగ్ రోడ్డు నుంచి ముద్దనూరు రింగ్ రోడ్డుకు వెళ్లే బైపాస్ మార్గంలో రాజారెడ్డి కాలనీకి వెళ్లే రోడ్డు వద్ద గుంతను జేసీబీ సహాయంతో మట్టితో పూడ్చించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ ప్రసాదరావు మాట్లాడుతూ పట్టణ పరిధిలో జాతీయ రహదారి మరమ్మతులు జరుగుతున్నందున వాహనదారులు అప్రమత్తంగా ప్రయాణించాలని సూచించారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్సుతో పాటు వాహనానికి సంబంధించిన ధ్రువపత్రాలను కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# 14 లక్షల మంది క్యాడర్ తో స్థానిక ఎన్నికలకు సిద్ధం

## -ఆలూరు సాంబశివారెడ్డి



ప్రజా భూమి శింగనమల

పార్టీ అనుబంధ విభాగాలను గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు బలోపేతం చేసి, ఎన్నికల్లో సమర్థంగా వినియోగించుకోవాలని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అనుబంధ విభాగాల ఇన్‌చార్జ్ ఆలూరు సాంబశివారెడ్డి సూచించారు. ప్రచారం, సోషల్ మీడియా, బూత్ మేనేజ్‌మెంట్, పోలింగ్, కౌంటింగ్ వరకు ప్రతి దశలో అనుబంధ విభాగాల నాయకులు చురుకుగా పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి విభాగం తనకు సంబంధించిన సమస్యలపై వన్ మినిట్ వీడియోలు, స్థానిక సమస్యలపై డిజిటల్ కంటెంట్ రూపొందించి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలిపారు. పార్టీ ఆర్గనైజేషనల్ వ్యవస్థలో ఉన్న సుమారు 14 లక్షల మంది సభ్యుల బలాన్ని సమన్వయం చేసుకుంటూ, అనుబంధ విభాగాల నెట్‌వర్క్‌ను గ్రామస్థాయి వరకు క్రియాశీలం చేయాలని పిలుపునిచ్చారు.

# గ్రీవెన్స్ అర్జీలు త్వరగా పరిష్కరిస్తాం

## -తహసీల్దారు - సింధు



ప్రజా భూమి. యల్లనూరు

మండల వ్యాప్తంగా పిజి ఆర్ఎస్, లో వచ్చిన అర్జీలు 4 కాగా వీటిలో యల్లనూరుకు చెందిన ఎన్. రంగనాయకులు తండ్రి చిన్న పకీరప్ప సర్వే నెం.518/ూ సంబంధించి 42 సెంట్లు ఉండగా ఆపైన3.0 సెంట్లు వస్తుందని సర్వే చేయించి ఇంటి పట్టా మంజూరు చేయాలని కోరారు, కోడు మూర్తి విజయభాస్కర్ రెడ్డి 256,264 116 సర్వే నెంబర్ల కు సంబంధించి రస్తా ఇప్పించాలని కోరగా ఇదే గ్రామానికి చెందిన నాగరాజు తండ్రి పెద్ద సుబ్బరాయుడు పట్టా నెంబర్ 61 62, 65 63 పొలానికి పోవుటకు దారి ఇప్పించాలని కోరగా మరియు పెద్ద మల్లేపల్లి దంపెట్ల శ్రీనివాసులు సర్వే,నెం. 127- 2 బౌండరీస్ సరిహద్దులు చూపించాలని కోరారు వీటన్నింటి పైన తాసిల్దార్ సింధును వివరణ కోరగా పొలాల హద్దులు అలాగే బౌండరీస్ సమస్యలపై త్వరగా సర్వే చేయించి పూర్తి చేస్తాం మిగతా వాటిని వారంలో పూర్తి చేస్తామని ఆమె తెలిపారు.